భక్తి యోగం

సేతు రామేశ్వర మహత్యము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు.

శ్రీగణాధిపాయనమః.

అనేక పుణ్య కథాంతర్భూతంబును

శ్రీ స్కాంద పురాణాంతర్భూతంబును

నగు

శ్రీ సేతురామేశ్వర మహాత్మ్యము.

ఇందు తీర్థముల మాహాత్మ్యము,

పుణ్యకాల వివరము, మహా సంకల్పము, మాఘస్నాన,

సముద్రస్నాన, క్షేత్రపిండ, సవక్రాయచిత్తములు, దశ

దానవిధులుచేర్చి యాత్రాపరులకు సులభోపాయంబుగా

దెలియవటుల వచనరూపంబుగ

వ్రాయబడి,

పండితులచే బరిమార్కింపబడి,

రామేశ్వరం, బుక్కపట్టు

మ. నాగలింగంపిళ్లైగారి

కొమారుడగు

మ. చెల్లయాపిళ్లైగారిచే

చెన్నపురి,

హిందూరత్నాకర ముద్రాక్షరశాలయందు

ముద్రించి ప్రచురింపబడియెను.

1923 వ సం॥

రిజిస్టర్డుకాపీరైట్.

(వీని వెల) (12 అణాలు.



శ్రీరస్తు.

శ్రీమహాగణాధిపతయేనమః.

శ్రీ సేతు రా మే శ్వ ర మ హా త్మ్య ము.

వచనకావ్యము.

శా॥ నిగమములెన్నజాలవట నిశ్చయబుద్ధినిజూడజాలక।
య్యగణితసుప్రభావమహిమాబ్ధిగురించివరించునెన్నడీ।
జగములబ్రోవలీలగుణసంగతిసాంగతలక్ష్మగూమన।
య్యగుణుభజింతుమాధవుని యంబుజనాభునిరక్షణార్థమూ॥

వ॥ అవధరింపుము శౌనకాదిమునులొకనాడు వ్యాసపుత్రుండును నిఖిలపురాణకథకుండునునగు సూతుండువేంచేయఁబూజించి సుముఖుఁ జేసి సేతుమహాత్మ్యంబడిగిన సూతుండిట్లనియె.

పూర్వకాలంబున శ్రీరామచంద్రులచే సేతువు బంధించబడిన దక్కుడ స్నానంబుజేసి శ్రీరామనాథస్వామిని దర్శించినవారికి జన్మరాహిత్యంబని చెప్పిన సూతా యీకథాక్రమంబుపక్రమించి సక్రమంబుగా జెప్పవలయునని ప్రార్థించిన.

మునీంద్రులారా సేతుయాత్రా ప్రకారంబు లనేకవిధంబులు తాముయాత్రసలిపి సేతుదర్శనంబుజేసి స్నానదాన తర్పణాదులుజరిగించెనేని పాపంబులచేబాయు జన్మరాహిత్యంబు గలుగును. యాత్రాపరునకు సహాయంబుజేసి తనశక్తికొలది ధనంబిచ్చి పంపించినవారికి పాపక్షయం

బునకు నందేహములేదు. యాత్రబోవలెనని ప్రయత్నంబుజేసి మనో వాక్కాయ కర్మంబుల సేతు స్నానాశక్తిగలిగెనేని వాడు పవిత్రుండగు సేతువులో శ్రాద్ధంబుజేసి పిండప్రదానంబుజేసిన నతనిపితృదేవతలుబ్రహ్మ లోకంబుజేరుటకు నిస్సందేహంబు సేతుస్నానం బొనరించినవాడు వైతరణి, శ్వభక్ష, కాలసూత్ర, తప్తశూల, పురీష, క్రూర, శిలావృష్టి, మూత్రపాన, కేతికపాన, తప్తపాషాణభోజనాది, మహానరకంబులలో బాధనొందడు.

మరియు సేతుదర్శనంబు జేసినవారలు మార్జాచ్ఛేది, గృహదాహి, పార్థవృథక్పాకి, బ్రాహ్మణదూషక, వేదవిక్రేతా, భోజనప్రతిబంధి, జలపానప్రతిబంధి, స్వర్ణస్తేయీ, సురాపాయీ, బ్రహ్మద్రోహి, మిత్ర ద్రోహీ త్యాది మహాపాతకులైన పావనులగుదురు, మునులారా యీసేతు మాహాత్మ్యంబు స్కాందపురాణంబులో విస్తారంబుగా జెప్పబడియున్నది మీరు సకలయాత్రాచరిత్రలు విన నిశ్చయించినవారు గనుక సకలకథా విస్తారంబులు సూక్ష్మంబులుగా ముఖ్యంబుగ వినుపింతును తథాచ స్కాందపురాణే.

శ్లో॥ సేతుస్నానేన ధర్మస్య త్సేతుస్నానాదఋషయః ।
సేతుస్నానంద్విజశ్రేష్ఠా స్సర్వకామ ఫలప్రదం ।
సేతుస్నానేనసర్వేషాం నశ్యంతేపాపనాశయః ।
వర్ధతేధర్మరాశిశ్చ శుక్లపక్షేయథాశశీతి ॥

సూక్ష్మముగా సూచించితి సేతుస్నాన మాహాత్మ్యం బమ్మ తంబు బుద్ధిమంతులు సేతు స్నానంబుజేసి తరింతురని తలచెదనని న సూతా సేతుబంధనం బెందుకయ్యె తిత్పకారంబు వినగోరెదమని యడిగిన సూతుం డిట్లనియె.

సేతుబంధన చరిత్రము.

కృతయుగంబున దశరథమహారాజు బహుకాలము రాజ్యంబు జేసి పుత్రసంతానంబు లేమిం జేసి పుత్రికామేష్టిచేసి యాగపాయసంబును భార్యాత్రయంబగు కౌసల్యా సుమిత్ర కైకలకొసంగిన రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులను నలుగురు పుత్రులుగయించిరి. వారు బాల్యావస్థ యందు లీలావిలాసులుగానుండునప్పుడు విశ్వామిత్ర మహర్షి జేయు సత్రియాగంబును రాక్షసులుబాధించి జెరుచుచుండ యోగ దృష్టివలన నామహర్షి శ్రీమహావిష్ణు ముందు దశరథునకు శ్రీరాములనుపేర నవతరించి రాక్షసులను నశింపజేయుదుననని వరమొసంగియుండె. ఇప్పుడాయన యవతరించి దశరథునింటనుండె. నేనిప్పుడా దశరథునికోరి శ్రీరాములను తీసుకొని రావలయునని వచ్చి దశరథుని జూడ సమ్మతించి శ్రీరాములను విశ్వామిత్రునితో నంపిన వచ్చి విశ్వామిత్రుని యాగమును పాంగో పాంగమగువరకు రాక్షసబాధలేకుండ కాపాడిరి. అప్పుడు విశ్వామిత్రుడు సంతసించి శ్రీరాములకు అనేకములయిన దివ్యాస్త్ర ప్రయోగంబు లుపదేశించె.

అంత జనకమహారాజు తనపుత్రియగు సీతాదేవికి వైవాహిక ప్రయత్నంబొచరించి స్వయంవరంబు చాటించిన నాస్వయంవరంబునకు శ్రీరాములు పోయి జనకమహారాజునకు శివుడొసంగిన విల్లును వచ్చిన రాజులు నెక్కుపెట్టకయేయుండ రాఘవుండనలీలగా నావిల్లునెక్కుపెట్టి మత్స్యయంత్రంబును డెగవేసి సీతనుబెండ్లియాడి అయోధ్యను సుఖస్థితి నుండునప్పుడు దశరథుడు తనకు వృద్ధాప్యంబు వచ్చినదని కుమారునకు బట్టంబు గట్టుటకుల మంత్రి సామంతులతో ఆలోచించి ముహూర్త నిశ్చయంబొనర్చి బట్టాలంకారంబు జేయ నియమించె.

అట్టి ప్రయత్నాదుల పదంపడి కైకదాసియగు మందర విని కైక దగ్గిరకుపోయి యోయమ్మా, దశరథుండు నీపై విశేషప్రీతిగలవాడనియు రెండువరంబులు నీకునొసంగెదనియు జెప్పుచుంటినే యిప్పుడు రాములకు పట్టాభిషేకం బొనరింప బ్రయత్నంబగుచున్నది. ఇక నీ కుమారుండును నీవును నాయన యాజ్ఞాబద్ధులయిన వారుగ నుండవలె యట్టి బ్రతుకు బ్రతుకే.

ఈసమయంబున దశరథుని నిర్బంధించి నీకొసంగిన రెండువరంబులకు నొకటికి రాముని వనవ్యంబునకు బంపుటయు రెండవదానికి నీ కుమారుండగు భరతునకీ పట్టాభిషేకము సేయుటయు నేర్పాటు జేసుకొనుమని ప్రోత్సాహపరుచు నామె భర్తను నాప్రకారముకోరగా దశరథుండు విషలనసోరథుండై జీవన్మృతుండువోలెయుండె.

అంత పట్టాభిషేకంబున కాయత్తంబగుచు. దశరథుండు రామునిం జూచి ఋష్యాశ్రమములు రాఘవుం బోయి నీజనకునిం దోడ్కొనిరమ్మని యనగ రాముండు తండ్రిసమీపంబునకు వచ్చి నడచిన సంగతి విని పితృవాక్య పరిపాలనకై తానరణ్యాగమనోద్యోగుండై ససీతాలక్ష్మణులు వెంటనంటిరి. అంత గొంతకాలంబునకు దశరథుండు పరలోకగతుండైన భరతుండు రాము పాదుకలు నందిగ్రామంబున బూజించుచు రాజ్యం బేలుచుండె.

అట్లు శ్రీరాముండు సోదరభార్య సమేతుండై పంచవటీ తీరంబున పర్ణశాలయందు నశించుసమయుడు రావణుండా సీతను దోడుకొనిపోయెను. అనంతరము భార్యాన్వేషణకు బయలువెడలి బంపాతీరంబుజేరవచ్చుటకు సుగ్రీవుని బంటగు నాంజనేయుండునచ్చిన రాముండు సంతోషిత స్వాంతుండై నీవెవ్వండ వేమిటికొచ్చితివనియడిగిన యాంజనేయుండు

సుగ్రీవుని వృత్తాంతంబంతయుంజెప్పి యే సతనిభృత్యుండ భగవత్సం
భ్యంబుగోరి నన్నంపిన నిచ్చినాడనినియె.

రాఘవుండు లక్ష్మణసహితుండై యావానరశ్రేష్ఠుని మెంటం
బోంబ్రమాణికంబుగా నాలింగనభ్రతిష్ఠుండయ్యెన్. సుగ్రీవుండుసీతాన్వేషణ
పరుండయ్యెన్. అంతి సుగ్రీవుండు పలితో బోరాముసమయంబున భేదా
భేదంబులం దెలయజాలక రామునంచూరకుండిన సుగ్రీవుండు పలాయనుండై
రాములనిందించిన మరుసటిదినంబు పూపులమాల ధరించుకొని యుద్ధం
బుజేయ నియమించి రాఘవుబు యేకశరంబున వాలిగూల్చి సుగ్రీవు
వకు బట్టంబుగట్టెన్, తదుపరి సీతాన్వేషణంబుకై వానర శ్రేష్ఠుల నలు
మూలలకు బంప నందు నాంజనేయుం డంగదాది సమేతుండై లంకా
పురాశోకవనంబున వైదేహింగాంచి లంకయంతయుదహించి శ్రీరాము
లానవాలుగా నిచ్చిన యుంగుళీయకము భూమిజ కిచ్చి యామె చూడా
మణిందెచ్చి శ్రీరాములకొసంగె. నంత లక్ష్మణ సుగ్రీవాంగద హను
మదాది వానర సమేతుండై మహేంద్రపర్వత సమీపస్థిత చక్రతీర్థో పాం
తంబున నివశించుచుండు రావణానుజుండగు విభీషణుండు మంత్రిచతుష్ట
యంబుగా రాముల శరణొందిన సుగ్రీవాదులు శంకించుచుండిననను యభ
యంబొసగి రాజ్యంబున కభిషిక్తుంజేసి యిట్లనియె.

ఓవానరశ్రేష్ఠులారా నీసముద్రము మహాభయంకరంబు నొందిం
చుచున్నది. మనలకుక్షోభనీయమగుచున్నది యని సంశయించుచుండ విభీ
షణుం డేతెంచి.

ఓరఘువీరా! ఊరత్నాకరుండు యుష్మద్వంశ సముద్భవ నగరత
నయసమూహోన్నితుం డగుటంజేసి సాగరుండును బ్రసిద్ధినొందె. కావ శర
ణంబువేడ నన్మత్కార్యానుకూలుండగు ననిన నంగీకరించి ఓకపివరులారా
నతిభీషణంబగు నీసముద్రంబు స్తంభాదులు దరింప నశక్యంబు విభీషణోక్త

ప్రకారంబున మార్గసిద్ధింగోరి వరుణాలయంబు నుపాశించెద. ఏనుపాసించినందుర్మదుండగు నేని దహించెదనని సౌమిత్రిసహితుండై. యాచమనంబుచేసి దర్భశయనంబున స్వహస్తంబు దలగడగ నిడికొని దర్భశయనంబున శయనించె.

ఇవ్విధంబున త్రిరాత్రంబులు సకలధర్మవేదియు నియమ సమన్వితుండునగు రామచంద్రుండు యభార్ష్యంబుగా ననేకవిధంబుల వేడినందుర్మదుండగు సాగరుండు దర్శనం బొసంగకపోయె. నంత నృపోత్తముండు లక్ష్మణుంగాంచి, సౌమిత్రీ ఈసముద్రుండు క్రూమాయుక్తుండగున న్న సమర్థుంగాడలంచె నాశీవిషోపమంబులగు బాణంబులనొసంగుము నితని నమోఘాస్త్రంబులచే శోషింపంజేసి నిర్జలుండగునట్లు గావించెద. వానరసమూహంబుల పాదంబులచే గృతగమను లగుచుదరని ధనుర్ధారియై క్రోధపర్యాకులేక్షణుండగుచుం ద్రిపురాంతకుం బోలె ధనురాకర్షణము గావించి సమస్తజగంబులు కంపంబునొంద నుగ్రంబులగు బాణంబులం బ్రయోగించె. నంత రామప్రేరితంబులయిన బాణంబుల తోయంబులం బ్రవేశింప సాగరుండు పాతాళోద్ధతుండును నతిభీతుండును కంపమాన దేహుండు ననన్యశరణుండును కృతాంజలయగుచు కైవల్య పదకారణుండగు రాఘవు శరణంబునొంది యిట్లని స్తుతించె.

ఓరఘునాయకా నీవుతటాకాంతకుండవు కౌశికయాగరక్షకుండవు మహాదేవశ రాసనవిదారివి భక్తాభీష్టఫలప్రధాయకుండవు దేవకార్యార్థివి రఘునంశముద్భవుండవు, మహానుభావుండవు, నిన్నుగొనియాడ నాతరంబగునే నీకనేక వందనంబులొసరించెద శరణార్థియగు నన్ను గావుము, కోపంబునసంహరింపుము, క్షమింపుము భూమ్యాదులు పరమేష్ఠికల్పితంబులగు స్వగుణంబుల నెల్లువిడువ దట్లయేను నగాధంబగు మత్స్యభావంబుమానసేర మన్నింపుము. యుష్మత్సేనావతరణంబునకుం దగిన సహాయ్యంబు చేసెదనని విన్నవించిన సంతసించి రామచంద్రుండు ఓ రత్నా

కలా మహైన్యా సమూహంబులకుంబోవలయుంగాన శోభణంబు నొం దుమనిన సముద్రుండట్లనియె. ఓనృపోత్తమా నీవు సైన్యసమేతంబుగా లంకకుంబోవ నుపాయంబుపచించెద నాకర్ణింపుము. యుష్మదాజ్ఞా గౌరవంబున శోభణంబునొంది నన్నుంగాంచి జనంబులు ధనుర్బలంబునకు భీతినొందినవాడనై తినని వచింపుదురుగాన మరియొక్క యుపాయంబు జెప్పద నాకర్ణింపుము.

విశ్వకర్మపుత్రుండగు నలుండు కాష్టంబైన తృణంబైన శిలయైన నాయందుంచిన నవియన్నియునుధరించెద. అదిసేతుబంధనంబడునాసేతు వుచే రావణపాలితంబగు లంకాపురంబునకుం బొమ్మనివచించి సముద్రుం డంతర్ధానుండయ్యె నదివిని రామచంద్రుండు నలునిచే సేతుబంధనంబు గావించి వానరసమూహంబుతో దాటె నదియెదర్భశయనం బనంబడు. తదుక్తం సేతుమహాత్మ్యే.

శ్లో॥ నలశ్చక్రేమహాసేతుం మధ్యేసదసదీపతేః దశయోజనవిస్తీర్ణం శతయోజనమాయతం ॥ సర్వపాతక కినోమర్త్యా । ముచ్యంతే సర్వకిల్బిషైః । ప్రతదాన తపోహోమైరత్ర తథాతుష్యతే శివః ॥ సేతుమజ్జన మాత్రేణయథాప్రీణాతిశంకరః ॥ఇతి॥

వింటిరామునులారా సేతుమాహాత్మ్యం బవర్ణ్యంబు సేతుస్నానంబున మహాపాపంబులు నశించును హరిహర సంతోషకారణం బౌసేతువు నా వరించుకొని యనేకకోట్ల తీర్థంబులుగలవుగాని యందులో మహా ముఖ్య తీర్థంబులుజెప్పెద.

సేతువులో నుండు ముఖ్యతీర్థంబులు.

వినుండుధర్మపుత్ర్యరిణీయనుచక్రతీర్థంబు, బేతాళవరదంబు, పాప వినాశిని, సీతాసరస్సు, మంగళతీర్థంబు. అమృతవాపియు బ్రహ్మకుండంబు నానుమతుండంబు, అగస్త్యతీర్థంబు, రామతీర్థంబు, లక్ష్మణతీర్థంబు,

జటాతీర్థంబు, లక్ష్మీతీర్థంబు, అగ్నితీర్థంబు, చక్రతీర్థంబు, శంఖతీర్థంబు, శ్రీ ఖతీర్థంబు, యామునతీర్థంబు, గంగాతీర్థంబు, గయాతీర్థంబును, కోటితీర్థంబును, సాధ్యనామామృతంబును, మానసతీర్థంబును, ధనుష్కోటియు నన నివి నిరువదినాలుగు తీర్థంబును మహాత్మ్యంబులు మునీంద్రాదులారా యీ అధ్యాయంబు పఠించినవారికి జన్మరాహిత్యంబని చెప్పి యుండగా నీతీర్థంబులలో యథాశాస్త్రంబుగా నవగాహనాది క్రియలు జరిగించు వారికి నుత్తమలోకంబులు దొరకుటకేమి యాశ్చర్యంబని చెప్పినవిని సూతా యిరువదినాలుగుతీర్థంబులలో నుత్తమతీర్థంబులెవ్వియో వినుపించమని యడిగినమునులారా సమస్తతీర్థంబులుత్తమంబులే నందులో ప్రధానతీర్థంబనేకుల పవిత్రంబు జేసెననియు హరి హరులందరును పాత్రంబైనది గొప్ప విరివిగలది సేతువుకన్న మొదటిది ధర్మపుష్కరిణి యను చక్రతీర్థంబు దానిప్రభావం బద్భుతంబు వినిపించెద ముందు వినుండు.

ధర్మపుష్కరిణియను చక్రతీర్థ మాహాత్మ్యము.

అనిసూతుండు జెప్పిన మహాసంతోషభరితులై మునీంద్రులు సూతా అట్టిమహాతీర్థంబునకు నామధ్వయంబు గల్గుటకు కారణంబేమి యని యడిగిన సూతుండు మునీంద్రులారా సేతువుకు మూలకారణంబు దర్భశయనంబు నాస్థలంబున మహాపాతకనాశనంబగు చక్రతీర్థంబుగలదు.

పూర్వకాలంబున విష్ణు పరాయణుండును వేదవేదాంత విదుండును మహాబ్రహ్మచర్యవ్రతనిష్టాగరిష్టుండును మహాతపస్వియగు గాలవుండను మహాముని దక్షిణసముద్రతీరంబున హాలాస్యంబను మీనాక్షీ సోమసుందర క్షేత్రంబగు మధురాపురికి నమీపంబున పుల్లగ్రామంబునకు కొంచపుదూరంబులో క్షీరసరోవరంబునకు దాపున ధర్మపుష్కరిణీ తీరంబున మహాయాగ్నతంబగు దీక్షతో జీర్ణవర్ణాశనుండై కొన్నిదినంబులు

జలాహారుండై తదుపరి వాయుభక్షణంబుజేయుచు తదనంతరంబు నిరా హారుండై ప్రణవమంత్రంబు జపించుచు ఏబదివేల సంవత్సరంబులు ఘోరం బగు తపంబొనరించి తదుపరి అష్టాక్షరీ మంత్రంబు నారాయణు నుద్దే శించి చేసిన భగవంతుండగు నారాయణమూర్తి ప్రత్యక్షుడై సంతుష్టి నొంది వరంబిచ్చెద గోరుమని పరమేశ్వరుం డానతిచ్చిన గాలవుండు సంతోషించి.

వేదాంతవేద్యా నాథా వైకుంఠవాసా వాసుదేవా త్రివిక్రమా దీనార్తిహరణా నారాయణా నీపాదంబులకనేక నమస్కారంబు లొనరిం తునని స్తోత్రంబులుచేసిన జనార్దనుండు సంతోషించి చతుర్భుజంబుల గాలవుని గౌగలించి వరంబులుగోరుమని యాజ్ఞయొసంగిన గాలవుండు మహాప్రీతుండై నారాయణపీతాంబరధరి జగన్నాథ గోవింద విష్ణుల బ్రహ్మనులు గాసజాలరు వేదంబులు గనుగొనజాల వట్టి పరాత్ముని పాదపద్మంబుల దర్శనంబు నాకు లభించె యోగీంద్రుల కంజరాని సుంద రానంద కందళితుండవైతి నాకు దురితంబు లెందుకు జేవరవారి చర ణారవిందంబులపై వడలని భక్తికృపసేయుమని గోరిన పరమేశ్వరుండు సంతసించి॥

శ్రీభగవాన్ ॥శ్లో॥ మయిభక్తిర్దృఢాస్తు నిష్కామిన్దాలవా ధునా। ఏతత్పాపిబ్ధదేహంతే మత్స్వరూప మవాప్స్యసి ॥వ॥ అనుచునిన్ని ధంబున భగవంతుం డాజ్ఞయిచ్చి గాలవా యీ యాశ్రమంబునందే నీవు నివాసంబుజేయుము యిది ధర్మపుష్కరిణిమహాపుణ్యతీర్థంబుపూర్వకాలం బున ధర్ముండిచ్చట మహాదేవు నుద్దేశించి బహుకాలంబు తపస్సుచేసి స్నానార్థంబిచ్చట నొకతీర్థ నిర్మాణంబుచేసినందున ధర్మ మహాముని చే నిర్మించబడుటవలన ధర్మపుష్కరిణీ యనునామంబు సార్థకంబయ్యె॥

తదనంతరంబున మహాదేవుండు ప్రత్యక్షంబై న॥తిదు క్తంస్కాందె॥

శ్లో॥ ప్రాదురా సిత్స్వయాచీ ప్స్వాదిశోర్థ విభాసయ్య । తదాశ్రమ మనుప్రా ప్తం మహాదేవంకృణానిధి। పరమసంతుష్టస్తుష్టావ పరమేశ్వరం ధర్మ ప్రమాణామి జగత్కర్తా,

మితీనాంప్రణవాత్మకం।సమ స్తదేవతారూప మాదిమధ్యాంతవర్జి తం ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపం నమామ్యహం।సమ స్తజగదా ధార మనంతమజమవ్యయం । యమామనంతయోగీంద్రా సంవదేవుష్టి వర్ధనం॥నమోలోకాధినాథాయవంచతేపరినంచతే। నమోస్తునీలకంఠాయ పశూనాంపతయేనమః। నమోరుద్రాయదేవాయజగద్రుద్రాయప్రచేతసే॥

వ॥ ఇవ్విధంబున ధర్ముండుస్తోత్రంబుచేసిన మహేశ్వరుం డతిప్రీ తుండై వరంబువేఁడుమనిన ధర్ముండుసంతసించి మహాదేవా దేవరకునేను వాహనంబుగాగలకోరిక గలిగినది గావునేను వృషభ స్వరూపుండనై నినువహించెడి శక్తిగలిగి విలసిల్ల వరంబుకృపనేయుమని కోరిన మహేశ్వ రుండా స్తోత్రంబుచే ప్రీతుండై ధర్మా యీతీర్థంబు నీచే కృతంబగుట దీనికి ధర్మపుష్కరిణి యనునామంబు జగద్విశ్రాంతియగు నీతీర్థంబులో నెవరై న స్నానంబు దానంబు సంధ్యయు జపంబు మొదలగు నత్కర్మములు జరిపినవారికి పుణ్యం బనతంబగుననుచు వరంబొనంగి వృషభస్వరూపం బునొంది ధర్మునిపై నెక్కి కైలానంబునకేగె.

గావున గాలవా మాయజ్ఞచే శరీరాంత పర్యంత బీధర్మపుష్క రిణీ తీరంబులో తపంబుగావించుచుండుము మునిశార్దూలా తదుపరిమా లో నైక్యంబుగాగలవు నీకిక్కడ నేవిధంబులైన యాయాభంబులు సం భవించినగాని మాచక్రంబునచ్చి నుష్టనిగ్రహంబు గావించి నన్ను రక్షిం చగలదని శ్రీవిష్ణుదేవుండాజ్ఞ యొసంగి యంతర్హితుండయ్యె.

వింటిరా మునులారా యివ్విధంబున విష్ణుదేవుండానతిచ్చిన ధర్మ వుష్క-రిణీకథవిని భగవంతుని యాజ్ఞప్రకారంబచ్చటనేతపంబొనరించుచు నిశ్చలభక్తుండై యుండునొకకాలంబున మాఘశుద్ధయేకాదశి దినంబున నుపవాసంబుచేసి రాత్రికాలంబున జాగరణంబుజేసి మరునాడు ద్వాదశీదినంబు నరుణోదయంబున స్నాన నధ్యా ద్యనుష్టానంబులుజేసి తుల సీపుష్పాదులచే కృష్ణునింబూజించి నిశ్చలధ్యానంబుతో విష్ణుస్తోత్రంబు చేసెను.

తదు క్తస్కాందే॥గాలవః॥ శ్లో॥ సహస్రశిరసంవిష్ణుంమత్స్యకూ పధరం హరిం। నమస్యామిహృషీకేశం కూర్మవారాహరూపిణం। నారసిం హ్వంవామనాఖ్యం జామదగ్న్యంచరాఘునం। బలభద్రంచ శ్రీకృష్ణం కల్కింవిష్ణునమామ్యహం। వాసుదేవమనాధారం ప్రణవార్తివినాశకం। ఆధారంసర్వభూతానాం ప్రణమామిజనార్దనమిత్థం॥ ఇవ్విధంబున ననేకవిధం బులశ్రీవిష్ణుస్తోత్రంబుసేయుచు ధర్మవుష్క-రిణీ తీరంబులోనున్న సమయం బున మహాఘోరాకారుండు క్రూరుండు రాక్షసుండొకండుత్థార్తిపీడి తుండైయనేక విధంబుల విష్ణునామస్మరణంబుజేయుచు మొర్రలుబెట్టిన కర్రివేల్పుకామొర్రజెవి సోకినంతమాత్రంబులో విర్రవీగి చర్రున చక్రంబు బంపినది పచ్చటజూచి రాక్షసుండుభీతుండై పలాయనంబునొందిన చక్రం బువెంబడించి తన్నణంబ వానిశిరంబు ఖండించిన రాక్షసుండు మృతుం డైన గాలవుండు సంతోషించి విచారంబుగా సుదర్శనస్తోత్రంబుజేసె.

గాలవః॥ శ్లో॥ విష్ణుచక్రనమస్తేస్తు భక్తరక్షణదీక్షిత। నారాయ ణకరాంభోజ భూషణాయనమోస్తుతే। రక్షమాంభయ సంవిష్ణుం సర్వ స్మాదపికల్పిషాత్ ॥ వ ॥ ఇవ్విధంబున గాలవుండును సుదర్శనస్తోత్రంబు గావించిన సంతోషించి గాలవావెరవకు యీధర్మవుష్క-రిణి దేవీపట్టణ పర్యంతంబుమునుపుధర్మునిచే నిర్మింపబడియుండే నేనంతపర్యంతం బీతీ ర్థంబును రక్షించుచుండుదు నంతవగకీతీర్థంబునకు చక్రతీర్థంబనిపేరు.

ప్రథితంబగు నీతీర్థరాజంబునందు స్నానదానతర్పణాదులు జరిగించిన వారు వారివంశమందు జన్మించినవారు పుత్రపౌత్రాదిగణంబులతో విధూతపాపులై శ్రీధరుని పరమపదంబు చేరుదురని చెప్పి గాలవుండును మరియు మునిగణంబులును మనమందు జూచుచుండ విష్ణుచక్రంబు ధర్మపుష్కరిణిలో ప్రవేశించియుండెను గావున దానికి చక్రతీర్థంబని పేరుగలిగి ప్రకాశించెను.

శ్లో॥ చక్రతీర్థసమం తీర్థం న భూతం న భవిష్యతి॥ వింటిరిగదా యున్నివిధంబుల మహాత్మ్యప్రసిద్ధంబైనదగు నీ చక్రతీర్థంబునకు సాటిలేదని కీర్తి విస్తరించినదని సూతుండు చెప్పె.

సూతా గాలవరుషుని మ్రింగవచ్చిన రక్కసుండెవ్వండు సుదర్శనంబుచే వాడు ముక్తుండగుటకు కారణంబేమియని యడిగిన మునీంద్రులారా పూర్వకాలంబున హాలాస్యంబున సోమసుందరస్వామి మందిరంబులో వసిష్ఠాత్రిప్రముఖులగు మహాఋషులు యిరువదినాలుగు వేలమంది శివపూజాతత్పరులు భూతిరుద్రాక్షధారులు పంచాక్షరీమంత్ర జపప్రవీణులుండి యొకనాడు మధ్యాహ్నకాలంబునందు నదీతీర్థమునకు స్నానార్థంబరిగిరి విశ్వావసుకుమారుండు దుర్దముండను గంధర్వుండు లలనాశతంబులతో వివస్త్రులై జలక్రీడసేయుచు మహోన్మత్తభావంబుతో నుండె నాలలనలు చూచి గర్వించి మునులజూచి స్త్రీలు వస్త్రంబులు ధరించిరి వాఁడు లజ్జంబులేక నగ్నుండై క్రీడించుచున్న వసిష్ఠుండుజూచి మహాక్రోధాకులచిత్తుండై నీవు గర్వితుండవై సంచరించుటచే రాక్షసుండవుగమ్మని శపించెను.

అంతవాడు దుఃఖాక్రాంతుండై స్త్రీలతోగూడ మహామునిపాదంబులపై బడిన వసిష్ఠుండు భామలారా మీయందు దోషంబు లేదుగాన మీరు స్వర్గంబునకేగవలయు వీడు గర్వగ్రస్తుండు గావున వీని శపించితినని పలికిన మహాత్మా మహాశాంతిస్వభావులు మీవంటి మహాత్ములు రక్షించకున్న దిక్కెవ్వరని శోకించిన కృపాన్వితుండై భామలారా మాశాపంబు ప్రతి

హతంబుగావున వ్యర్థంబుగాదు మీరు స్వర్గంబునకు బోవలయు మీరు పది యారుసంవత్సరంబులు రాక్షసుండై క్రూరుండై సంచరించుచు చక్రతీర్థ నన్నిధానంబున గాలవమునిని భక్షింపబోయి గాలవస్తోత్రప్రీతుండగు రమానాథుచే ప్రేరేపించిన చక్రంబుచేభిన్నశిరస్కుండై నిజస్వరూపంబు ధరించి దివంబునకేతెంచి మిమ్ముంబొంది సుఖించుపొండని వచించిన నిరా శులై పతినింగొఁగలించుకొని రోదనంబులుజేయుచు స్వర్గంబునకు పోయిరి.

అంతెట నాగగంధర్వుండు వికృతాకారుండు మహోదుష్టుండుకరా శవదనుండు మహానిర్దయుండై సంచరించుచు చక్రతీర్థసమీపంబున తపం బొనరించు గాలవునిభక్షించబోయి చక్రంబుచే ఖండితమస్తకుండై దివ్య దేహధారియైవిమానారూఢుండై సంజలిబద్ధుండై చక్రంబును స్తోత్రంబు సేయుచు నాకాశమార్గంబున దుర్దరుండు స్వర్గంబునకేగెనని చెప్పిన యాశ్చర్యంబునొంది చక్రతీర్థప్రభావంబు చెప్పశక్యంబుగాదు మహా త్మ్యంబు సూతా దేవీపట్టణపర్యంతంబు విస్తీర్ణంబైన చక్రతీర్థంబే విధంబున విభక్తంబయ్యె జెప్పుమని యడిగిన మునీంద్రులారా పూర్వకా లంబున పర్వతంబులు రెక్కలుగలవై యెగిరిప్రజాక్షోభంబు గావించిన దేవేంద్రుండలిగి పక్షచ్ఛేదనంబులు సేయుటచే నదిరి పర్వతంబులు సము ద్రప్రవేశంబులగుటచే చక్రతీర్థంబు నిండి విభక్తంబయ్యె.

ఇదిగాక నీచక్రతీర్థంబులో విధూముండనువసుప్రబ్రహ్మచేశవుండై మనుష్యయోనియందుజనించి భార్యయుతాను స్నానంబుచేసి పవిత్ర లైరని చెప్పినను సూతా యీవృత్తాంతంబు మాకువినుపించుమనియడి గినమునులారా పూర్వకాలంబుననొకనాడు బ్రహ్మదేవుండు సత్యలోకం బులో సావిత్రీసరస్వతి సహితుండైన సనకసనందన సనత్కుమార నార దాది మునిజనంబులుసేవింప సిద్ధవిద్యాధర గంధర్వాదిగణంబులు నట్టువను వులుకొలువ నూర్వశీప్రముఖనర్తకేశ్యలునాట్యమాడ సింహాసనంబులలో

నుండ నలంబుసాయను నప్సర స్త్రీ బహువిలాసంబులతో సౌఖ్యంబుసేయు చుండ వాయువశంబున వస్త్రంబుదొలిగిన మాకుమూలంబు చేయడ్డై గానవచ్చిన సర్వజనులు ముకుళిత హస్తులై యుండిరి.

అప్పుడాయువతింజూచి విధూముండనువాసుపు హాస్య ఫులకాంకితశరీరుండై కామాతురుండై జూచినబ్రహ్మగనుగొని నీవులోలుండవు గాన మనుష్యయోనియందు జనియించుము ఈయలంబునా మనుష్య స్త్రీవైై నీకుభార్యయగును, మీరిద్దరు బహుకాలంబు సుఖించి ప్రభుత్వంబుజేసి లోకవిశ్రుతుండగు కొమకును గని పుత్రునికి రాజ్యాభిషేకంబుచేసి మీరిరువురు చక్రతీర్థంబులో స్నానంబాచరించి ముస్తలగుమరని బ్రహ్మశాపాంతంబును కృపచేసి.

ఆవిధంబున వారుమనుష్యులై కౌశాంబీ నగరంబులో ప్రభుత్వంబుజేసి చక్రతీర్థస్నానంబున పవిత్రులైరని చెప్పిన సంతోషించి సూతా చక్రతీర్థంబు దేవీపట్టణ పర్యంతంబుగలదని జెప్పితి నాపట్టణంబునకా నామంబెట్లువచ్చెనంప్రశ్నంబయ్యె నాకథావిస్తారంబు వినుపింపుమని యడిగిన మునులారా శ్రీరామచంద్రుండు సేతుప్రారంభకాలంబున నవగ్రహస్వరూపంబులగు నవపాషాణంబుల నెచ్చట ప్రతిష్టజేసెనో నక్కడనే చక్రతీర్థంబునకు చివర.

అక్కడా తీర్థంబులో స్నానంబుజేసి నవపాషాణ దర్శనంబులజేసినవారికి సకలకార్య దిగ్విజయంబును పుణ్యలోకంబులు గలుగుట సందేహంబులేదు.

ఆపట్టణంబునకు దేవీపట్టణంబని నామం బందుకు వచ్చినదనిన.



పూర్వకాలంబునదితిపుత్రుల దేవతలయాలోచనచేవిష్ణుదేవుండు జంపిన దది దుఃఖించి తనచిత్తంతో జెప్పుమని చిత్తా దేవతల దుర్మార్గంబు చే విష్ణునివిద్విధంబునజరిగించెను. ప్రభుత్వంబు దేవతలపాలాయను సీవు తపంబుగావించి ప్రబలుండగు కొమారునింబడసి వానిచే దేవధ్వంసంబు గావింపుమని యనేకవిధంబులనేడిన దితిపుత్రిక మహోమగూపంబుదాల్చి ఘోరంబగు తపంబుగావించిన సుపార్శ్వంగనుముని నంతోషించి నీకోరిక ప్రకారంబున నకలదేవతానాశకుండును మహాబలవంతుండగు పుత్రుండు జన్మించును.

వానికి ముఖంబు మహిషముభంబును శరీరంబంతయు మనుష్యాకారంబునై యుండును వానికి మహిషాసురనామంబుసార్థకంబు పొమ్మని చెప్పిన తదుసరివరప్రసాదంబున మహిషాసురుండుపుట్టిన విఖ్యాతసిద్ధ కుమారుండగు విద్యున్మాలి మొదలగు రాక్షసులీకథనిని మహిషాసుర నీవు వరప్రసాద పరాక్రమ ప్రవీణుండవుగాన దేవతలు సుఖంబుగా స్వర్గరాజ్యంబనుభవించుచున్నారది మనమాక్రమించకనుండిన నీబల తేజస్సాహంబులకు వినియోగంబేమని కోపంబెక్కించిరి.

అంతట వామరాక్షసనమూహంబుతోగలిసి స్వర్గంబుపై దండెత్తినదేవదైత్యులకు నూరువత్సరంబులు ఘోరయుద్ధంబైన దేవతలోడిస్వర్గంబువిడిచి దీనులై బ్రహ్మకడకుజని తమకష్టంబు జెప్పుకున్న బ్రహ్మకు సాధనంబుతోచకను మారిమాపతులున్న యడవికేగి దేవతలబాధలుబోధజేసినహరిహరులిద్దరు మహిక్రోధతామ్రాక్షులై యాకాశముపై జూచిన నత్యంత క్రోధదుర్ధరమగు విష్ణుముఖంబుచే నొకతేజస్సు వెడలె.

వెంటనేశివముఖంబుచే నొకతేజస్సు వెడలె నంతట బ్రహ్మముఖములగు దేవేంద్రాది దేవతలెందరో నందరి ముఖంబులనుండి యొక్కొక తే

జస్సు బయలుదేరి యా తేజస్సమూహంబు మేరుపర్వతముభంగి యాకా శంబుముట్టియుండ నందులోనుంచి వేరు స్త్రీస్వరూపంబు నిర్మించెను.

అట్లైన శివతేజంబున ముఖంబును విష్ణుతేజంబున భుజంబులు బ్రహ్మతేజంబున చరణంబులు ఇంద్రతేజమున నారుమధ్యమునై వన్వతమున కేశంబులు చంద్రతేజంబున కుచంబులు వరుణతేజంబున జంఘోరులు పృథ్వీతేజంబున నితంబంబులు సూర్యతేజంబున పాదాంగుళులు వసుతేజంబుల కరాంగుళులు కుబేరుని తేజంబున నాసిక ప్రజాపతుల తేజంబుల దంతపంక్తు లగ్నితేజంబున నేత్రద్వయంబును వాయుతేజంబున స్కంధ భూశ్రవణ యుగలంబులయ్యె. ఇట్లు దేవతల తేజస్సులచే సమస్తావయవ పరిపూర్ణయై మహాజ్వాలాకల్పమాన తేజోవిరాజితయై యొకదేవి వెడలిన మహిషాసుర మరణకారణంబై యీదుర్గాదేవి యుద్భవించిన దని దేవతలఖండంబగు సంతోషంబునొందిరి.

తదుపరి ఈదేవికి నర్చన ధనవస్త్రభూషణాదులు సమర్పించిన సమస్తభూషణాలంకారభూషితయై మనోహరాకారంబుతో నతిభీషణంబగు నట్టహాసంబుగావించి సకలలోకంబులు కంపంబులొందె పరిచారకలందరు నంజలిబద్ధులై యెదుటనిలిచినప్పుడు రుద్రాదిదేవతలందరు స్వకీయంబు లగు నాయుధంబులలో శూలాది సాధనంబు లొక్కొక్కటి యొసంగిరి.

అంతట నాయుధంబులుధరించి సింహవాహనారూఢయై సుర ముని విద్యాధర గంధర్వాది దేవబృందంబు జయజయపూర్వక స్తోత్రంబులు జేయుచుండ నప్పుడు మహోగ్రరూపయై ఘోషభీకర సింహనాదంబు జేసిన దైత్యులువిని మూర్ఛిల్లి కొంతడవునకు ధైర్యంబులుదెచ్చికొని యాయుధంబులు గైకొని మహిషాసురుని ముందునిడుకొని యుద్ధసన్నద్ధులై నిలిచి భైరవనాదంబు లొనరించుచుండిరి.

అనంతగమా దేవి త్రిలోకవ్యాప్త తేజోనిధియై నాదకంపిత సర్వ మర్త్య పాతాళయై మహాభీషణాకారయై నిల్చిన మహానంకుల సమరం బయ్యె నప్పుడు లక్షకోటి సహస్ర పరిమితులగు రాక్షస నాయకు లొక్కపెట్టున దేవిపై నడరి చుట్టిముట్టి బాణవర్షంబు గురిపించిన నద్దేవి చలించక నాబాణంబుల తనబాణపంజ్రిచే ఖండంబులుజేసె నై త్యుల శరీరంబులు ఖండంబులుగావించె నాప్రచండానండంబులు చండిక బాణ పాతంబులకోర్చక రాక్షసులు పలాయనంబునొందిరి.

పిమ్మట నసురులనిర్మూలసంబుగావించి మహిషాసురుడు క్రోధ నంరక్తలోచనుడై చాపంబుగైకొని దేవేంద్రునిమీద నశీతిసహస్ర బాణంబులును యమునిపై పంచసహస్రంబులుబరపిన దేవకోటిలో నొక్కొక్కనిపై పదేపదేల లెక్కచే నందరిపై బాణంబులు బరగించిన జేవతలంగరు భీతులై మహిషాసుని నెమరునిలువజాలక పలాయనులై మహాదేవిని శరణంబుజొచ్చి రప్పుడు భద్రకాళి మహాసారవంతమగు శరాసనంబుగైకొని యతనిసమానమగు బాణంబులు బరిగించినమహిషా సురుని మంత్రులు, మహానాదుడును, సుచక్షువు, మహాహనుడును మహాచంద్రుడును, మహాభక్షుడును, మహోదరుడును, మదోత్కటుడును, పంచాస్యుడును, పాశచూడుడును, బహునేత్రుడును, ప్రబావుడును, యేకాత్మైక పాద బహుపాదులు మొదలగువాను యుద్ధసన్నద్ధులై జగదంబ కెనుటనిలిచిరి.

అంతట దేవివారిని కాలాగ్ని రుద్రనేత్ర సద్రుశంబులగు నేత్ర ములతోచూచి వజ్రాస్రమానంబులు కాంచన పుంఖితములగు శరములు విగుడించి యామమాత్రములో నందరిని రూపుమాపినచండకోప, బాష్కళ నుదోన్మత్త, ప్రభృతిసేనానాయకులు వచ్చినవందరిని తృణం బులో యమాలయంబునకనిపిన మహిషాసురుండు క్రోధ యత్రమత్తుడై

ప్రళయకాలయమునుబోలె సైన్యంబులదూలదోలి దేవీ వాహనం బగు సింహంబును హరింప నిశ్చయించి సన్నద్ధుడై పైకివచ్చె.

ఆమహాదేవి కోపోద్దీపిత మానసయై ప్రచండమగు ఖడ్గంబు నైకొని బరిపూర్ణ సింహంబునడరించిన మహిషాసురుడును సింహ స్వరూపుండై నెమరొక్కనియెఁ నప్పుడు దేవి వాని పాశబద్ధునిఁగావించిన ఖడ్గహస్తుఁడయి యెదుటనిలిచె నప్పుడు దేవి బాణనర్పంబు గురిపించి వాని చీకాకు పరిచిన బెదరి గదస్వరూపుఁడయి పైకురికిన దేవీ వాహన మగు సింహంబు వానిశరీరంబు ఖండంబులుజేసిన నప్పుడు మనుష్య రూపుండైన దేవి ఖడ్గంబుచే వానిశిరంబు నరికిన వాడు నిజ స్వరూపంబు నైకొని శైలశృంగంబులతో నరియగు తనశృంగంబులు విదళించుచు పైకివచ్చెను.

ఓరాక్షసాధమా నేను మధుపానము జేయుచుండ నీగర్వంబును చూపుచుండుమని యదల్చుచు క్షీరపానంబునరించు కృపాణంబుచే బూనినవాఁడు కార్యవశీకుఁడయి పలాయనుండయిన జగదంబ సింహము నురిశించి నిబిడతరంబగు ముష్టిప్రహరంబు గావించిన వాడు నిర్దళిత హృదయుఁడయి మహాభయపరిభ్రాంతుండయి ధైర్యంబుజాలక దక్షిణ సముద్రతీరంబున మహోగ్రాధిప్రాంతంబునకు పారిపోయెను.

దేవియు మహావేగముతో సింహంబు నుగికించిన నిలువజాలక దశయోజనాయామమగు ధర్మపుష్కరిణిలో దేవీపట్టణ సమీపంబున నంతర్హితుండయిన భద్రకాళీదేవియుఁగూడ నురికిచూచిన మహిషా సురుడు గానరాక యుండిన నాలోచించుచుండ నాకాశవాణి యోజగ న్మాతా భసన్మృష్టి ప్రహారంబుచే వాఁడు వెరచి ప్రాణరక్షణ తత్పరుండై ధర్మపుష్కరిణీజలంబులో దాగియున్న వాడని పల్కువినవచ్చెను.

అందుకామె సంతసించి తన వాహనమగు సింహంబున కాక్షేపించిన నది క్షణంబులో పదియామడనిమిషపుగల జలంబుపానంబు గావించె నలిలంబు నిశ్శేషంబయిన కాక్షసుండు దీనుడయి వచ్చుచున్న మహిషాసురుఁగని దేవీమూలంబుచే బొడిచి భూమిపైదొల్లించి శిరంబు పాదంబుచేక్రొక్కి కృపాణంచే శిరంబు డెగద్రేసిన మృతుండయ్యె నప్పుడు దేవవిద్యాధర కిన్నర కింపురుషాది దేవసంఘంబులు మహానంద భరితులై మహాదేవిని స్తోత్రము లనేకవిధంబులజేసిరి.

అప్పుడా దేవేంద్రాది దేవతలు దేవియాజ్ఞాప్రకారంబున నమృతంబుతో ధర్మపుష్కరణికంపిరాసమీపంబున తననామంబుతో దేవీపట్టణమని యొక్కగొప్పపురము నిర్మాణంబుగావించె నందుచే నది దేవీపట్టణమని ప్రసిద్ధమయ్యె.

తదుపరి శ్రీరామచంద్రుండు సేతుబంధన తత్పరుండయి మంచి ముహూర్తమున విఘ్నేశ్వరపూజ లొనరించి తిలకస్వామి పూజ లొనరించి నమస్కరించి ననపాషాణంబులు స్వహస్తంబుచే స్థాపించె నక్కడ స్నానంబుజేసినవారికి పాపక్షయమగుటకు సందేహంబులేదు సత్యమ్ సత్యమ్ పునస్సత్యమ్.

తదుక్తమ్ స్కాందపురాణే సేతుమహాత్మ్యే॥ దేవీపట్టణమారభ్య సముహూర్తే దినేద్విజాః । విఘ్నేశ్వర ప్రణమ్యామి తిలకస్వామి నమ్తథా । మహాదేవ్యాభ్యమజ్ఞాతో రామచంద్రోతి ధార్మికః స్థాపయిత్వాస్వహస్తేన పాషాణనవకంయథా। సింహాసనం సమారుహ్య రామో నలంకృతంశుభవాసనైః కారయామాససేతుమబ్ధౌజలాదిభిఃదశయోజనవిస్తీర్ణమ్ । శతయోజనమాయుతమ్ । సేతోశ్చసశ్చినాః కోటిర్దర్భ

శయ్యాప్రకీర్తితా । మద్గాపుకీచ ప్రకోటిర్దర్భశయ్యా ప్రకీర్తితా ॥ దుర్గాపుకీచ ప్రకోటి రభయమ్ సేతుమూలకమ్ । దేవిపుసేతథాదర్భశ యాయామసిభూసురాః । చక్రతీర్థేశవేస్నానం పుణ్యం పాపవినాశకమ్। స్మరణాదుభయత్రాపి చక్రతీర్థస్వనైర్ద్విజా । భస్మీభవిష్యతిపాపానీజన్మలక్షా ర్జితాన్యపి। జన్మాపినిలయంయాతి ముక్తిశ్చాపికరేస్థితా । చక్రతీర్థసమం తీర్థం భూతలేనభవిష్యతి । క్షేత్రేపిండంతతఃకుర్యాచ్చక్రతీర్థేతథైవచ ॥

ఇవ్విధంబున దేవిపట్టణమున దర్భశయనమున స్నానదాన పిండ ప్రదానాది పత్కార్యంబులు జనిగించి

శ్లో॥ రఘువీరపదన్యాసపవిత్ర కృతపాంసవె। దశకణ్ఠశిరశ్ఛేదహే తవేనేతవేనమః । సేతవేరామచంద్రస్య మోక్షమార్గైకహేతవె । సీతా యామాననామ్భోజభానవేకామధేనవె ॥

శ్లో॥ సాష్టాంగప్రణిపత్యాదా మంత్రేణానేనపై ద్విజాః । శేతా ళవరదంతీర్థం తతోగచ్ఛేన్మహాజలమ్ ॥

మునీంద్రులారా యీశ్లోకంబులు జదివి సాష్టాంగప్రణామంబా చరించి తదుపరిశేతాళ వరదతీర్థంబునకు బోవలయు నిక్కడికి చక్రతీర్థ మాహాత్మ్యంబు సంపూర్ణము.

శ్లో॥ యోధ్యాయమేనంపఠతే ద్విజంద్రాశ్రుణోతివాభక్తియుతో మనుష్యః । స్వర్గాదయస్తస్యనదుర్లభాస్యుర్నికైవల్యమపనరకరకష్టమేవ ॥

ఇవ్విధంబున చక్రతీర్థంబులోస్నానంబు జేసినవారికి కైవల్యంబు లభించును.

భేతాళవరద తీర్థమహాత్మ్యము.

మరియు చక్రతీర్థకథవిని సంతోషించి సూతా చక్రతీర్థంబునకు దక్షిణంబున భేతాళవరదంబను తీర్థంబు గలదని జెప్పితివా తీర్థం బెచ్చటనాతీర్థోద్భవ కారణంబెట్లు నావృత్తాంతంబు నవిస్తరంబుగా జెప్పమని యడిగిన సంతోషించి మునీంద్రులారా పూర్వకాలంబున పార్వతీదేవికి పరమేశ్వరుండు జెప్పె నాకథ మీకువినుపింతు సావధానచిత్తులరై వినుండు.

పూర్వకాలంబున గాలవుండను మహర్షి పరబ్రహ్మోపాసనజేసే మహాధన్యుండనై తివి కన్యక కాంతిమతియను చిన్నది బహుయోగ్యురాలు పితృసేవ సేయుచు నాశ్రమంబులోనుండి దేవతార్చనకు పుష్పంబులుగోయు చొరవు వనంబులో దిరుగుచు వెదకుచుండ నింతలు సుదర్శన సుకర్ణులను వారిద్దరు గంధర్వ పుత్రు లాకాశమార్గంబున విమానారూఢులై సంచరించుచు నాసమయంబున గాలవపుత్రిని మహాసౌందర్యశాలిని లావణ్యవతినిజూచి మోహించి మనస్సు నిలుపజాలక విమానంబునుంచి దిగి యోకన్యకా నీవెవ్వరి కూతురవు నీ వేరెయ్యదీయరణ్యంబులో నొక్కరైవు సంచరించుటకేమి హేతువ జెప్పుమని యడిగెను.

అయ్యా నేను గాలవమహాముని తన యనుకాంతిమతియని నాపేరు, దేవతార్చనంబుకొరకై పుష్పంబులు గోయుచున్నానని జెప్పినవిని నేను గంధర్వపుత్రుండను సుదర్శనుండను నాపేరు నీయందు నాకు మక్కువ గలిగినది నిన్నువరించవలయునని యడిగిన నాచిన్నది మీరు దేవతలు మీరెరుగని ధర్మంబులు లేవు కన్యక లస్వతంత్రులుగాన తండ్రి యెవ్వరి కిచ్చిచే వారు నాకు పతియగు మాతండ్రిగారి నడుగవలయును పూజాకాలంబు మిగిలినది పోవలెనని చెప్పెను.

తథాచోక్తం స్కాందే॥ శ్లో॥ కిం నాకశ్యపఠిత్వా ధీనాస్యాగ్ని స్వతంత్రతా కదాచన యావదనాభిర్వృభ నాతి వింతాగంతుమాయామాచయః॥ ఇతి॥ నా॥ ఇవ్విధంబున గంధర్వుండు చెప్పు పుష్పంబుల నట్టుకొని పోవునెడల కేశంబులు హస్తంబున నొడిసిపట్టిన నాతఁడు భయభ్రాంతుఁడై యాకాశంబుముట్టి యాక్రోశంబు చేసెను.

ఆధ్వనిని గాలవుండను తపస్వి యచ్చట నతిత్వరితగతి నేతెంచి సుదర్శనుంజూచి యోరీ దురాత్మ! పాపకర్మునివలె గాన మానుష యోనియందు జన్మించి కొన్నిదినంబులలోనే భేతాళశరీరంబు నొందుమని శాపంబిచ్చి ఖమార్గమునఁ బోయెను.

తదుపరి సుదర్శనుండను సుకర్ముండను దుఃఖించి యమునాతటంబున గోవిందస్వామియను నొకబ్రాహ్మణుని తనకు తండ్రిగా నేర్పరచుకొని నాతనిగర్భంబున జన్మించి సుదర్శనుండు విజయదత్తుండనియును సుకర్ముండశోకదత్తుండనియు నామంబులచే ప్రసిద్ధిఁబొందుచు నుండిరి.

అంతట యమునాతటంబున ననావృష్టి దోషంబున దుఃఖితరంబైనను కాశీపట్టణంబునకు భార్యాపుత్రసహితుండై పోవుచు ప్రయాగఁజేరి ముందర కపాలమాలాభరణాది శోభితుఁడగు నొక బ్రహ్మచారిని నమస్కారంబుచేసినయందరి సకలదాశీర్వచనంబులుజేసి గోవిందస్వామితో నీజ్యేష్ఠపుత్రుండగు విజయదత్తునకు మీరాకు కించిత్కాలంబులో వియోగంబు గలుగునని చెప్పిజనియె.

అంతట సాయాహ్నంబగుటయు నొక శూన్యదేవాలయంబులో విడిదిజేసి శయనించియుండ నియమించుకొనియుండ సంధ్యాది కృత్యంబులు నిర్వర్తించుకొని శయనించియుండ విజయదత్తుండు తండ్రిని బిలిచి యోనాయనా శీతజ్వరబాధచే నులికి నోర్వజాలక నగ్నిహోత్రంబు

దెచ్చి జ్వాలగావించుమనుచు దీనుండై మఱఁచిన తండ్రిగ్రామం బంతయుదిరిగి పుత్రా గ్రామంబెల్ల ద్రిమ్మరితి నర్ధరాత్రియెక్కడ నగ్ని హోత్రంబు దొరకలేదని చెప్పిన వినక నాలోశించి చూచి యో తండ్రీ యదిగో నగ్ని హోత్రంబొకాశంబుముట్టి మండుచున్న దందులో నింత జ్వాల దెమ్మనిన పుత్రా యది శివమహానజ్వాల చితాగ్నియు పవిత్రంబు గాన నంటగూడదనిజెప్పెను.

తండ్రీ యగ్ని హోత్రంబున కంటున్నదా లేదని తాను లేచి నడిచిన తండ్రియైన గోవిందస్వామియు వెంటనంటిపోయె. నిద్దరు చితాగ్ని దాపుకుపోయి కూర్చుండి శీతబాధ తీరినపిమ్మట శిరోభాగం బుకై కూర్చుండి నాయనా యిది గుండ్రటిమంట మహాతేజస్సుగలిగి యత్యుగ్రంబై రక్తంబుపగిది నెఱ్ఱనై వెలుగుచున్నదదేమనిన తండ్రి జూచి తనయాయది కపాలంబున తాకిన మాంసరక్తాది మిళితంబై రక్త తమలంబురీతిని మండుచున్నది. దానికి సీవు దూరంబుగానుండుమని తండ్రిజెప్పియు వినక స్ఫుటంబగు కాష్ఠంబుచే బొడిచిన రక్తంబును మెదమును స్రవించుటచే మంటయెక్కువైన నావిజయదత్తుండు రెండు చేతులనెత్తి యీజ్వాలపానముచేసి తండ్రిజూచుండగానే సచట కుటిల కఠినమహాజ్వాల భీషణాకారుండై భూనభోంతరాళంబులు బగుల భయంకరారావంబుజేసి మహోదంష్ట్రలు నవ్వులుచు నాకాశంబుపై కెగిరి భేతాళ స్వరూపంబునొంది భూమిపైకివచ్చి తండ్రిని గబళింప బోయిన మహోర్తినొంది యేడ్చుచున్న వలదువలదని యాకాశవాణి వార్త వినబడ్డ తండ్రినొదిలి మహావాయువేగంబున నతిక్రమించి నట్లా కాశంబు కెగిరి భేతాళబృందంబులో గలిసినవారంద రితని పూర్వో త్తరంబు పరీక్షించి కపాలస్ఫోట భేతాళనామము నిర్ణయించిరి.

అంతపై యీతడు విజృంభించిన దాక్షిణ్యనిధానుండను భేతాళ రాజుతోగలిసి తనప్రాబల్యంబు గనపరచిన సంతోషించిసేనానాయకునిగ

జేసిన యనేకయుద్ధంబులలో నుద్ధండుడై మెప్పునొందుచునుండె. అంగెట చిత్రసేనుండను గంధర్వునితో యుద్ధసన్నద్ధుడై ఘోరయుద్ధములోన నాస్తిభూషణుడను భేకాళరాజు మృతిబొందిన నికపాలస్ఫల పీఠంబు నధిష్టించి తానురాజై నిలిచెనని జెప్పిరి.

సూతా! యతని తల్లిదండ్రులు భార్యయునేమైరనియడిగిన మునులారా! యతడాకాశంబునకు నెగిరిపోయిన పిమ్మట తండ్రి దుఃఖించుచు తయస్థలంబునకువచ్చి భార్యకును రెండవ కుమారుండగు నశోకదత్తున కీతద్వృత్తాంతంబంతయు వినిపించిన వారందరు మహాదుఃఖాక్రాంతులై యుండ కాశీపట్టణ నివాసుడగు సముద్రదత్తుండను నొకవైశ్యరత్నంబు వారినిజూచి దుఃఖోపశమన వాక్యంబులు జెప్పి తన యింటికి దోడ్కొనిపోయి వారిని సంరక్షణచేయుచు కొన్నిదినంబులకు తనధనభాండాగారంబులకు గోవిందస్వామిని ముఖ్యకార్యకర్తగా నొసర్చి సమస్తకార్యంబులతనిచే నడిపించుచుండెను.

అనంతరము తన రెండవకొమరుం డశోకదత్తుండు శస్త్రశాస్త్రప్రవీణుండై మల్లయుద్ధంబులదక్షుండై విఖ్యాతుండైన నంతలో కాశీదేశాధీశ్వరుండగు ప్రతాపముకుట మహారాజున్యొనికడకు ప్రచండుండను నొకమల్లుండువచ్చి ద్వంద్వయుద్ధంబుగోరిన నారాజతని బిలిచి ద్వంద్వయుద్ధంబున గెల్పించిన బహుసంతోషంబుతో సవ్యాపసవ్యంబుల కేశాకేశి ముష్టాముష్టి బాహాబాహి ప్రభృతి మల్లయుద్ధంబులో ప్రవీణుండయి యామల్లుని బడిమార్చిన రాజు మహాశ్చర్యమునొందిన ప్రాణతుల్యునిగాజూచుచు సమస్తకాలంబుల తనసన్నిధానంబులో వదలకుండెను.

మరికొన్ని దినంబులకు గ్రామంబువెలువల సాయంకాలంబున విజయుండై పాదచారియై యశోకుండును దానును సంచరించుచుండ నాలుదినములనుంచి శూలబద్ధుండనై ప్రాణంబుబోక తృష్ణాపీడితుండనై

యున్న నాకు శీతలజలంబిచ్చు పుణ్యాత్ములనెవరిని గానన్నైతినని యాలోశించు దీనధ్వనివినబడెను దానికారాజు కరుణాదరణీయ హృదయుడై చాలనొచ్చుకొని యశోకదత్తా నీవు మహాధైర్యశీలుండవు బ్రాహ్మణుండవు దీని నంగీకృతకర్తవ్యము నీవే యీతనికష్టముదీర్చి రమ్మని వినయముతోజెప్పిన రాజాజ్ఞశిరసావహించి తత్క్షణమేగి జూచిన శ్మశాన వాటికలో భూతప్రేత భేతాళసంకులస్థలంబున శూల పోతునిం గాంచి జలంబిచ్చు నుపాయము జూచుచుండెను.

అసమయములో నాతూలంబుక్రింద నవ యౌవనశాలిని సుంద రాంగిని రతీదేవిని మించిన కాంతిగలుగు నొకస్త్రీనిజూచి యోసుందరీ యీశ్మశానవాటికలో నొంటిగా నంన్యా కాలంబుననుండితి నీ వెవ్వరు నీవేచేమని యడిగిన నోశూరా యీశూలస్థును నావల్లభు డితనిరాజు శూలస్థాపితుని గావించె నితని నొగలజాలక దుఃఖించుచున్నదాన మాటిమాటికి దాహంబునకు నీరడుగుచుండిన నుదకమందివ్వ శక్తిజాలక దుఃఖించుచున్నానితని ప్రాణంబులుబోవు, నేను జలంబులు బోయజాల ననుచు వ్యధపడుచుంటినానెను.

వోతల్లీ నాభుజంబుపై నీవెక్కి జలము లతనికందివ్వుమని జెప్పి నంతలో బహువేగమున స్తంభముపలె నిలిచియున్న నతని స్కంధముపైనెక్కి జలములందించి సమయములో రక్తంబు స్రవించిన యశోకదత్తుండు దానిముఖంబుజూచి రాక్షసిగానెరిగి దీని విడవగూడదని వానిపాదమునన్నున్న నూపురము తనహస్తమున బిగబట్టిన నానుండరి నూపురంబులోనుంచి పాదంబొదల్చుకొనిపోయిన ననేకరత్నచిత్రితమగు నామానూపురంబు గైకొని రాజువద్దికివచ్చి యావగ్వృత్తాంతంబు విన్న విించిన మహాశ్చర్యంబునొంది దేవతలైన నిట్టి సాహసంబులు జేయజాల రని మన్నించి యామానూపురంబు తనవద్ద నుంచుకొనెను.

తదనంతరము మదనరేఖయును తనగూతునకునిచ్చి వివాహంబు జేసి సుఖంబుగానుంచి కొన్నిదినంబులకు నల్లునిబిలిచి యీనూపురమునకు జతబొందన నూపురంబెన్ను లభ్యంబౌనని యిష్టానిష్టంబో నాలోచించిన నశోకదత్తుండు చింతించి యిది శ్మశానవాటికలో నాస్త్రీయొద్ద దొరకినది దీనికి సరిజోడెక్కడ దొరకునని విచారించి శ్మశానవాటికలో మనోహరమగు మాంస మమ్మెదనని మాంసాశిని మనుజాకృతి ముద్దియ నేగుదెంచు నప్పుడా నూపురంబుహరించు సాధనంబు గావించవచ్చునని మహాధైర్యంబుతో భూతప్రేతపిశాచ భేతాళాదుల తృణీకరించి సాహసంబుతో నామె విక్రయంబుచేయుచుండె దిక్కులు పిక్కటిల్లునట్లు మంచి మాంసంబు గొనుచుండని నార్భటంబుజేసెను.

భేతాళంబులన్ని గుమిగూడివచ్చుచుండ నారాక్షసియువచ్చినిలచిన నొకపాదంబున నూపురముండుటచే యనువహాసముపగిలి యోచేడియా మనుజాకారంబు నూపురం బొసంగితివి దయచేసి రెండవయుండదే యివ్వుమనియడిగిన యామాటలువిని భీతిచిత్తయై యాహాహా బొమ్మని యానూపురంబొసగి విమ్మత్పుత్రిభర్తయును తనకూతును నొక్క హేమకమలంబునుయొసగెఁజనిన నావిప్రకుమారుడు కన్యాసహితుండై నూపురంబు గైకొని పట్టణంబునకువచ్చి కథా వృత్తాంతమంతయు మత్తగామలకెరిగించిన రాజు పరమానందభరితుడై యల్లుని పరాక్రమంబున కచ్చెరువందుచు మహాస్తోత్రంబుజేసె.

మఱియు కొన్నిదినములు జరిగినపిమ్మట యశోకదత్తుండు చెలియా యీసువర్ణకమలంబు నీయమ్మకు నెక్కడిదొరకె నీవుద్యానస్థలంబుననున్నది నాకెరిగింపుమనియడిగిన నోనాయకా యీహేమకమలంబు కపాలస్ఫోటన భేతాళనాయకుని జలక్రీడా సరోవరంబులో మాయమ్మ యక్కడికిబోయినప్పుడు దెచ్చినదనిజెప్పిన నోప్రియురాలా నాసరస్సునే జూడ నిశ్చయించితి నన్ను దోడ్కొనిపొమ్మని బహువిధంబులవేడినంబు

జేసిన సంతోషించి తనభర్తయగు యశోకదత్తుని నాకపాలస్ఫోటన భేతాళనాయక జలక్రీడాసరోవర సమీపంబులకు దోడ్కొనిపోయెను.

నతండా పాదపద్మంబులు గ్రహించ నిశ్చయించిన నక్కడి కావలి యున్న భేతాళాదులు వెరపించి బెదరించవచ్చిన నందర నీయశోక దత్తుము దురంతంబులగు తాడనంబులుజేసి విచ్చన్నులంజేసిన విని కపాల స్ఫోటభేతాళనాయకుడు గొబ్బునజనుదెంచి యశోకదత్తుని నిగ్రహింప సమకట్టిన నతండు విజృంభించి నీసైన్యంబునుజంపిన విధంబున నిన్ను జంపుదు జూడుమని సన్నద్ధుండై కపాలస్ఫోటన భేతాళనాథునిబట్టి నిర్బంధించి జంపనిశ్చయించెను.

అంతలో నచ్చటికి విజ్ఞప్తికౌతుకుండను గంధర్వపతి విమానా రూఢుండై వచ్చి యోయశోకదత్తా సాహసంబు జేయకుమని నివారించిన నాకాశస్థుండగు విద్యాధర నాయకునింగాంచి నశింపబోవునంతలో శాప విముక్తుండై మానుషస్వరూపంబువిడచి దివ్యరూపంబునొంది విమానా రూఢుండై సకలభూషణ భూషితశరీరుండై నిలచినజూచి విజ్ఞప్తికౌతు కుడో విద్యాధరకుమార మాదర్శనంబున నీకు శాపాంతంబు గలిగె గావున నీవు స్వర్గంబునకుబొమ్ము నీయగ్రజుండగు నితడు మహాపాతక మొనరించె గావున గాలవశాపంబు దుస్తరంబు కొంతలో నితనికి శాపాం తంబుగాదీరదని జెప్పిన శాపవిముక్తుండగుటచే పూర్వజ్ఞానంబు నొంది వృత్తాంతమంతయు జ్ఞప్తిచేసుకొని సుకర్ణుండిట్లనియె.

ఓవిద్యాధరోత్తమా మదియ్య జ్యేష్టభ్రాతనొదిలి నేనొక్కరుడ స్వర్గంబునకు బోనొల్లనని యనేకవిధంబుల స్తుతించిన యాతం డాలో చనగావించి దుర్నివారణ మగు నా శాప మోక్షణంబు నేయ నెవరికి శక్యంబుగాదది మహోత్తరమగు పాపంబు దానికి సారంబు దొరకడైన నొక్కయుపాయంబుజెప్పెద దక్షిణోదధితీరంబులో చక్రతీర్థంబుమ్రాసా

త్తమంబగు తీర్థంబుగలదు అతీర్థ దర్శన మాత్రంబున సకల పాపములు నశించునని చతుర్ముఖుండు సనత్కుమారాది మునీశ్వరులకు జెప్పెను, కావున నాతీర్థంబులో స్నానంబుజేసినవారికెంత ఫలంబుసంఘంటించునో నాకు తెలియదు గావున నీయగ్రజుండచ్చటికిబోయి దర్శన స్నానంబులు జేసిన నీయగ్రజునకు భేతాళినిన్నత్తియై విద్యాధరుండగునని నలేబు విజ్ఞప్తికొతుకుని వెంబడించుకొని తనయగ్రజుడగు సుదర్శనుని దోడ్కొని దక్షిణసముద్రప్రాంతంబునకుంబోయి గంధమాదనపరువత చక్రతీర్థంబులోనుండు తీర్థంబునకుజేరి కూర్చుండి యీయగ్రజా గాలవమని శాప ముక్తికొరకు నీతీర్థంబులో నవగాహనంబు సేయుమని పలుకుచుండెను.

అంతలో ద్వైపానుగ్రహంబున నాయుష్పరితమై యుకవశీకరంబు కపాలస్ఫోటభేతాళనాయకుని శరీరంబుప్రబడిన భేతాళుడు తపంబుమాని విజయదత్తుండనే బ్రాహ్మణుడాసంబునొంది దానంతెల పునఃయజ్ఞా శాస్త్రవిధిసంకల్పంబుతో స్నానంబుజేసిన బ్రాహ్మణనిగ్రహంబుబోయి తన్నణంబున దివ్యస్వరూపంబునొంది నిమానారూఢుడై సకలాభరణ భూషితుండై తేజోమయస్వరూపముతో దేవస్త్రీసమూడ పరివృతుండై విజ్ఞప్తికొతుకుని చక్రతీర్థంబును నసేకవిధంబుల స్తోత్రంబుజేసి తన తమ్ముడగు సుకర్ణుని దోడ్కొని స్వర్గంబున కరిగె నాతీర్థమంబు భేతాళవరద మని ప్రసిద్ధినొందె.

ఎవరుకైన నాతీర్థరాజంబులో స్నానంబుగావించి పితృతర్పణంజై జీవన్ముక్తుండగు సచ్చట పిండప్రదానంబుజేసిన వానిపితృగణంబులు బ్రహ్మలోకప్రాప్తులగుదురు. తీర్థం సేతుమహాత్మ్యే॥

శ్లో॥ భేతాళవరదంతీర్థం సభూతంనభవిష్యతి।
స్వర్గంప్రయాంతితేసర్వే సితరశ్చాపితస్పృహాః॥

శ్లో॥ యుఃపఠేః మమధ్యాయం శ్రుణుయాద్వానమాహితః ।
ముచ్యతే సర్వపాపేభ్య స్సర్వర్గలోకంగనగచ్ఛతి॥ ఇతి॥

వింటిరా మునీంద్రులారా దాని మాహాత్మ్యమగమ్యంబు యాత్రికు లక్కడ స్నానాది కృత్యంబు దీర్చుకొని గంధమాదన పర్వతంబునకు బోవలయును.

గంధమాదవ పర్వత పాపవినాశ మహాత్మ్యము.

మహాపుణ్యస్థలంబు గంధమాదవ పర్వతంబు సముద్రంబులో సేతువునకు మార్గరూపంబైయున్నది గావున నాపర్వతంబు నెక్కి రేని వారిక్ బ్రహ్మలోక గమనమార్గంబున కదియె సాధనంబని విశ్వకర్మచే విఖ్యాతంబయ్యె శతసహస్ర లక్షకోటిగణనలు గలిగిన సరస్సులలోగాని నదులలోగాని సముద్రంబులలోగాని వేదారణ్యాది పుణ్యక్షేత్రంబుల లోగాని యాపర్వతంబుపై నెక్కి నమాత్రంబున నగమ్యాగమున బ్రహ్మ హత్యాది పాపంబులు నివర్తించునట్లు కొడువవాటిలో నశించవు.

మునులారా నేనేమి జెప్పుదును శ్రీదేవీ భూదేవీ సహితుండయి విష్ణుదేవుండును సావిత్రీ సరస్వతీ సహితుండై బ్రహ్మదేవుండును గణపతి షణ్ముఖాదులును దేవేంద్రాది దేవతలు నాదిత్యాది నవగ్రహంబులు వశిష్టవాలఖిల్య విశ్వామిత్రాది మహామునులును సేవించి యుందురు. సతతంబును మహాదేవుండు గౌరీసమేతుండై విచారంబుచేయుచుండు.

ఆధరాధరంబనాదియు సర్వమునిగణసేవ్యంబును తుంగ తరంగా ఖిలసముద్రసేవితంబై యొప్పుచుండు తదీయమారుతస్పర్శ మాత్రంబున కోటిమహాపాతకంబులు అగమ్యాగమనాగ నీపర్వత ప్రతిమహాపాతక కోటులు దేహకలితంబులగు నవియును నశించు అందు వానరసేనా

నాయకుండగు నలుండు రామాజ్ఞచే సేతువొనర్చె నాసేతుగంధమూచ
నంబుల దర్శించు వారాధరాధరంబునకు వందనంబులుగావించి ధరా
ధరేంద్రోత్తమా నీవు బ్రహ్మ విష్ణ్వాది సమస్తదేవతా సేవితుండవు
నిన్ను మవీయసాదంబుల ద్రొక్కుటచేతం గలుగు పాపపుంజజంబు
విదళించి దక్షిణపు ముఖనచ్చి ఖరాగ్రవాసియగు శంకరు దర్శింపుమని
యివ్విధంబునం బ్రార్థించి సేతురూప తన్నవగాహోహణంబు గావించి
తి తీరింబున నముద్రస్నానంబు లొనరించి నీవ్వ మాపత్రకంబులు శమీదళ
నదృశంబులగు పిండంబులిడిచేని వారివితిరులు కల్పాంతయపర్యంతంబును
దృప్తినొందుదురు మరియు వారలు స్వర్గస్థులై యున్న మోక్షంబును
సరకగతులై యున్న స్వర్గంబునొందుదురు.

ఆపర్వత రాజంబునందులో ప్రసిద్ధంబును సర్వతీర్థోత్తమంబును
పుణ్యతమంబును పాపవినాశంబను నొకతీర్థంబుగలదు తత్తీర్థస్మరణం బు
గాంచినవారలు గర్భవాసంబునొందనోపరందు స్నానంబు గావించిన
వివారలు నిర్మలులగుచు నైకుంఠపదంబు నొందుదు రిందునుసందియంబు
లేదనిన పౌరాణికుంగాంచి ఋషులిట్లనిరి.

ఓమహాత్మా పాపవినాశనాఖ్య తీర్థప్రభావంబును వచింపు నీవు
వ్యానబోధితుండవుగాన సకలంబు నెరుంగుదువనిన నతండిట్లనియె.

ఓమహర్షులారా వినుడు హేమవత్పర్వత సమీపంబున బ్రహ్మ
శ్రమంబునందు జరిగిన వృత్తాంతంబు దెలిపె సమీపంబున బహుగులతా
కీర్ణంబును క్రూరమృగ సంకులంబును మదగజ పరివారితంబును సిద్ధ
చారణసేవితంబును రమణీయంబును పుష్పిత కాననంబును వియమ
వ్రతపరాయణ బ్రాహ్మణపరిశోభితంబును సూర్యప్రకాశ తపోబలయ
ప్రకాశితంబును యజ్ఞదీక్షిత వేదాధ్యయన సంపన్నశోభితంబును బ్రహ్మ
చర్య గృహస్థ వానప్రస్థ యత్యాద్యాశ్రమనివ్ట విభాసితంబును మరీచి

వాలఖిల్య పరివేష్టితుఁడై యొప్పు నొకయాశ్రమంబుగల దచ్చటికి సాహసవంతుఁడగు దృఢమతియను శూన్యుండదుడెంచి దేవకల్పులగు నమ్మహాఋషులకు వందనంబులంగావించి వారలచే బూజింపంబడి వారలుచేయుచుండు యజ్ఞాదులలంగాంచి దానుం దపంబుగావింపగోరి యమ్మునిమండల శ్రేష్ఠుండగు లవతియను మహాత్ముంగాంచి యో తపోధనా నీకు వందనంబు నొనర్చెద ననున్ను గరుణాదృష్టిచేతం గావుము నేనవరవర్ణ జాతుండ మీకు శుశ్రూషణంబు గావింపనేతెంచితి బ్రహ్మన్నుడవై నాచేత యజ్ఞాచులంగావింపుమని యివ్విధంబునం బలికిన దృఢమతి వాక్యంబు లాలించి యత్తపోధనుం డిట్లనియె.

ఓదృఢమతీ హీనవంశజుండగు శూద్రుండు యాగదీక్షితుండగు టకు శాస్త్రపాఠకంబు నభ్యసించుటకుం దగదు గాన బ్రాహ్మణ శుశ్రూష గావింపుము జాతిహీనుని కుపదేశింపఁదగ దట్లుపదేశించిన యుపాధ్యాయుండు దోషంబులం బొందుంగాన నాయుపదేశించునట్టి బ్రాహ్మణుని విప్రులు చండాలునింబోలె పరిత్యజింపవలయు మరియు మన్వాదులచే శూద్రకులజులకు ధర్మంబు ద్విజశుశ్రూషణంబని చెప్పబడి యున్నది గాన నట్లు గావింపుమనిన విని యాశూద్రుండు శ్రద్ధాసహి తంబుగా తపంబుచేయంగోరిన నిత డంగీకరించక బోయె నైనను నేతపంబు గావించెదనని నిశ్చయించి కొంతదూరంబుబోయి యచ్చట నొకపర్ణశాలంగావించి దేవతాగారం బొనర్చి తన్నివాపంబున నొక తటాకంబు ద్రవ్వి యొకపుష్పారామంబు గావించి తపస్సిద్ధింగోరి శ్రద్ధా యుక్తుండై తపంబుగావింపుచు దేవపూజలు సేయును నియమోపేతుం డును జితేంద్రియుండును కందమూల ఫలాశనుండు నతిథి పూజకుండునై యుండ గొంత కాలంబాయె నట్టియెడ గర్గవంశ సదూద్భూతుండును జితేంద్రియుండును నగు సుమతియను ముసీంద్రుడాతని యాశ్రమంబున కేతెంచిన యతండా మహాముని నిం బూజించి ఫలాదులచే సంతుష్టుం గావించి కుశలంబడిగిన నతండా శూద్రునాశీర్వదించి నాశ్రమంబునకుం

బోయి ప్రత్యహం బవసియుండు వినోదిసంబుచే వాగిదమాత్రయంబుగకు వచ్చుచుంబోవుచుం యతండుగోరం యతనిచే యుపదేశములనేయించి రహస్య మంత్రోపదేశంబులంగాంచి యూహాద్యనిచే పోషితుండై యుండె నిట్లుండి గొంతకాలంబున కాబ్రాహ్మణుండు మృతుండై యమ కింకరులచే నరకంబులం ద్రోయబడి యనేక కల్పసహస్రవర్షంబు లాబాధల ననుభవించి పిదప భూమియందొక వృషంబై వుట్టి పిమ్మట గర్భ విష్ణ రాహు సారమేయ రూపంబులనొంది తరువాతి చండాల శూద్ర వైశ్య క్షత్రియ యోనులందుజన్మించి కడపట విప్రుండై యవతరించి జన్మాష్టమంబునందు పునీతుండై వేదాధ్యయనంబొనరింపుచుండి యొకా నొక కాలంబున బ్రహ్మరాక్షస్సునచే పీడితుండై విలపించుచు భ్రమించుచు వేదబాహ్యుండై కర్మశూన్యుండై యుండు నతని జనకుండు దుఃఖా క్రాంతుడై యబ్బాలుందోడ్కొని యగస్త్యమహాముని సన్నిధంబున కుజని నమస్కరించి యోమునీంద్రా నాకీపుత్రుండు దప్పి పిశ్శరుణం బవమోచింప మరియొకెండు లేకుభవాద్యులగువారలు పరోపకార శీలురై యుందురుగాన నితనింగాంచి రక్షింపవేయని యనేకవిధంబుల వేడిన నాబ్రాహ్మణుంగాంచి యగస్తుండిట్లనియె.

ఓబ్రాహ్మణోత్తమా, యీబాలుండు పూర్వ జన్మంబున సుమతి యను బ్రాహ్మణుండితండు వయిదిక కర్మంబులను మంత్రంబులశూద్రున కుపదేశించి మరికొన్ని దినంబులకు మృతుండై తత్కారణంబున యనేక సహస్రవర్షంబులు నిర్ణయ బాధలంబొంది పిమ్మట స్థావరాది జన్మంబులం బొందియివ్వుడుబ్రాహ్మణుండై భవత్పుత్రుండయ్యె నితండు పూర్వజన్మ కృత పాపంబుచే బ్రహ్మరాక్షోగృహీతుండై యున్నవాడు గాన నొక యుపాయంబు వచించెదవినుము. దక్షిణ సముద్రతీరంబున సేతుయాత్రకం బును సమస్తదేవయసేవ్యంబును పాపనాశనంబగు గంధమాదనంబును నొకపర్వతరాజంబు గలదు. తన్మార్గంబున నొకతీర్థంబున్నయది.

అక్కడ జర్మనంబులు జేసుకొని తదుపరి పావనినాశినీతీర్థంబునకు బోవలయునని చెప్పెను.

పావనినాశినీతీర్థ మహాత్మ్యము.

ఓసూతా యాతీర్థమహాత్మ్యంబు సక్రమంబుగా వినుపించుమని యడిగిన సూతుండు సంతోషించి మునీంద్రులారా పూర్వకాలంబున హిమవత్పర్వత సమీపములో బ్రహ్మాశ్రయమునజరిగిన వృత్తాంతంబు జెప్పెదవినుండు. ఆయాశ్రమంబులోననేకులు పండితులు వేదవేదాంతవేత్తలు నాహితాగ్నులు దివాకరప్రభాభాసురులగు భూసురులనేకమంది తపోనిష్ఠాగరిష్ఠులు బ్రహ్మధ్యానాసక్తులునుండ బవుసావాసుడు దృఢమతియను శూద్రుడొకడచ్చటికి పోయెను.

వాడా బ్రాహ్మణోత్తములచర్యలుజూచి మహానందభరితుడయి వారినానేకదినంబులననుసరించి పరిచర్యనేయుచు తనకుమహామంత్రంబునుపదేశించవలయుననికోరిన వారు నీవు శూద్రుడవు వేదమంత్రంబులకర్హుడవుగావు శూద్రులకు బ్రాహ్మణసేవ కరవ్యమని బ్రహ్మ నిర్మితమైయున్నదిగాన బ్రాహ్మణసేవ జేయుచునుండుమని జెప్పిన వాని మనస్సు సంతోషించక పునఃపునఃప్రణామంబులుజేసి బ్రహ్మకర్మలు తనచేజేయించుమని వేడిన నచ్చటి సభావతి యిట్లనియె.

ఓరీ మూర్ఖుడా నీకువేదంబు జదివె యధికారంబు లేదుగదా నీకు వేదోక్తక్రియలు జెప్పిన బ్రాహ్మణుండు చండాలుండగుననికోపించి చెప్పిన నిరాశుడయ్యెను విడవక శ్రద్ధాగరిష్ఠుడయి నచ్చటకికొంతదూరంబున నొకపర్ణశాల గల్పించుకొని దేవతాగారం బేర్పరచుకొని తత్సమీపంబున తటాకంబు నారామంబును కల్పించి తపసిద్ధిగోరి శ్రద్ధాయుక్తుడయి దేవపూజలు సేయుచు కందమూలఫలహారంబునే గావించుచు

బ్రాహ్మణు లెవరు వచ్చిన వారికి ఫలాదులు సమర్పించి మహాభక్తిని పూజించుచు బహుదినపు ఖడయు వ్రతంబు సలుపుచుండె.

కొంతకాలంబునకు గర్గవంశ సంభూతుండగు సుమతియనుముసీం ద్రుడు వచ్చిన బహువినయంబుతో దండప్రణామంబు లాచరించుచు వారికనేకవిధంబుల పూజలునలుపుచు కందమూల ఫలాదులు సమర్పించుచునంతోషింపజేసి యొకనాడురహస్యంబుగా మహాశ్రీమంత్రంబులు జెప్పవలయునని ప్రార్థించినవానికివేదమంత్రంబులుపదేశించి వేదోక్తకర్మలు జేయించి వానిచే లాభంబు నొందుచునుండి కాలవశంబున మృతుడయి శూద్రునికి వేదోక్తవిధులు జరిగించిన పాపంబుచే సనేక వత్సరములు రౌరవాది మహా నరకంబులలో యాతన లనుభవించి తిమపది రాత్రు శునక విడ్వరాహ జన్మంబులొంది తదనంతరమున చండాలతూద్రవైశ్య క్షత్రియజన్మములెత్తి కడపట విప్రుడయిజన్మించి యుపనీతుడయి జనకుని యొద్ద వేదంబుజదువుచుండె.

అంతటదైవగతిచే బ్రహ్మరక్షస్సుచే పీడితుడయిన సతనితండ్రి దుఃఖితుడయి యగస్త్యమహాముసికిడకు దోడ్కొనిపోయి శ్రమలన్నియు జెప్పుకున్నదయాళుండగు మహాముని దివ్యదృష్టిచేజూచి యోబ్రాహ్మణో త్తమా నీపుత్రుండుపూర్వకాలంబున జేసినకృత్యంబు విద్విధంబున బాధింపుచున్న విందుకు సాధనంబు గనపడదైనను యాలోచించి జెప్పెద క్షీణసముద్రతీరములో సేతుమూలంబున సమస్తదేవతా బ్రాహ్మణ సేవ్యంబును పావనాశనమగు గంధమాదన పర్వతంబుగలదు దానిపై యొక్క తీర్థంబున్నది భూతప్రేత పిశాచాదులవలన గలుగుబాధలు మాన్పునుగాని దానికి పావనాశనమను పేరుప్రసిద్ధి గన్నియున్నదిగావున భూసురాగ్రణీ నీతనయు నచ్చటికి దోడుకొనిపోయి పర్వతిదినమచ్చట నివాసంబుజేసి యథాశాస్త్రంబుగా స్నానాదిక్రియలు జరిగించితివేని పావనుడయి బాగువడునని జెప్పెను.

ఆయన నగస్త్యమహాముని కి సాష్టాంగ ప్రణామంబులొనరించి కుమారుని గొని నతని పాపనాశతీర్థంబులో సంకల్పపూర్వకంబుగా మూడుదినంబులు స్నానంబులుజేయించిన బ్రహ్మరక్షస్సుచే విముక్తబడి పరిశుద్ధుడయి తదుపరి స్వస్థచిత్తుడయి సర్వభోగంబులనుభవించి దేహాంతంబున ముక్తిబొందె నతనిజనకుడును కైవల్యంబునొందె.

మరియునతనిచే వేదమంత్రోపదేశంబు నొందిన శూద్రుండును మృతుండయియనేక యాతనలనుభవించుచు ననేక నీచజన్మంబులెత్తి చివరజన్మంబున గృభ్రమై కాలవశంబున గంధమాధన పర్వతంబుపై వాలి పాపనాశతీర్థంబులో జలంబుద్రావి పూర్వజన్మస్మృతిగలిగిన తీర్థ మహాత్మ్యంబున కచ్చెరువందుచు నందులోశరీరంబువీడిన గృధ్రాకారంబుమాని మహాతేజోమయ శరీరుడయి దేవకాంతలు వింజామరలు వీచుచు బరివేష్టించియుండ దేవలోకంబునకుబోయె కాన నాతీర్థంబునకు పాపనాశన తీర్థంబని లోకవిశ్రుతనామంబుగలిగె తదుక్తం స్కాందే॥

శ్లో॥ స్వర్గదమోక్షదంపుణ్యం ప్రాయశ్చిత్తకరంతథా।
బ్రహ్మవిష్ణుమహేశాన్తై స్సేవితం సురసేవితం।
పాపానాశనాంనాశనా ద్విప్రా॥ పాపనాశాసిధంహితో ॥ ఇతి ॥

వింటిరా మునులారా యదిమహాపాపాన్నత తీర్థంబుమరియును.

సీతాసరోవరతీర్థ మహాత్మ్యము.

పాపనాశనతీర్థంబులో స్నానంబు గావించి సీతా కుండంబున కేగవలయు నాతీర్థములో లోకంబునగల తీర్థంబులయంశంబు లన్నియు నంతర్భూతములైయున్నవి పూర్వకాలంబున దేవేంద్రునకు బ్రహ్మహత్యా దోషనివృత్తియైన స్థలమని చెప్పిన సూతా దేవేంద్రునకు బ్రహ్మహత్య

యెట్లు సంభవించె స్వర్గములోనుండి భూలోకంబున కతండెట్లువచ్చె నాక థావృత్తాంతమంతయు వినుపించుమని కోరిన నిట్లనియె.

మునీంద్రులారా పూర్వకాలమున కపాలాభరణుడను రాక్షసుడతనిమంత్రి శవభక్షకుడని వైజయంతీ పట్టణమున రాక్షసులుగొలువ రథగజాశ్వాది సహితమగు దశాక్షోహిణి సైన్యంబులుగొలువ రాజ్యంబు సేయుచు నొకనాడు మంత్రినిపిలిచి భూలోక సౌఖ్యం బనుభవించితిమి నిక యమరావతిపై దండెత్తి దేవేంద్రుని బరిమార్చి స్వర్గరాజ్యంబు నేలుచు నందననానాద్యారామంబుల నప్సరస్సమూహంబులో క్రీడింత మని యాలోచించి కపాలాభరణుండు దుర్మేధనుడను పుత్రుని పట్టాభిషిక్తునిగావించి సకలసైన్యంబులతో నమరావతిజేరిన బలభేదియుత సైన్యంబులతో నెదుర్కొని సంకుల సమరంబుగావించి ద్వంద్వయుద్ధంబులొనరించి దేవబలంబులు రాక్షసుల నేలంగూల్చి దేవేంద్రునకును కపాలాభరణునకు ఘోరఘోరతరంబగు నానావిచిత్రంబులగు యుద్ధంబులు పరుగడరుగ నయ్యామినీచరుం డైదువేలపారువుల బరువుగలిగి శతహస్తంబుల బొడవుగల యుక్కుగదచే నింద్రుని వక్షస్థలంబుమీద ప్రహరించిన నింద్రుండు మూర్ఛిల్లి బృహస్పతిచే సంజీవనీ మంత్రంబువలన తెప్పరిల్లి లేచి సాహసంబుదెచ్చుకొని యింద్రుండై రావణాసురుండయి వజ్రాయుధంబున వానిప్రక్కలుజీసిన వాడు మృతిబొందెను.

అబ్రహ్మహత్య గాఢతరంబై పాకారిని బట్టి బాధపెట్ట ననిస సూతా మహాదురాత్ముడు లోకబాధకుడగువాని లోకోపకారంబుకొరకు నింద్రుడు జంపిన నాతనికి బ్రహ్మహత్య యెట్లు సంభవంబయ్యె. ఈవింత యెఱుంగుమన్న మాతుండు నవ్వి మునీంద్రులారా యిది బహు రహస్య మడిగితిరి చెప్పెదవినుడు.

పూర్వకాలంబున వింధ్యాద్రి ప్రదేశంబున త్రికృడను రాక్షసుడు గలడతనిభార్య సర్వలక్షణ సంపన్న సౌందర్యశాలిని యట్టి కాంతామణి విద్యపర్వతప్రాంతంబుల సంచరించుచు వేదాధ్యయన తత్పరుండగు మహాపండితుండగు శుచియను బ్రాహ్మణు నాశ్రమంబునకుజేరిన నాతడు దానిరూపనయో సౌందర్యలావణ్యంబులకచ్చెరువందుచు మోహితుడై యున్న నాచేడియయందగమనంబున నాశ్రమంబులోకి జొచ్చిన నా ముసీంద్రుండు మహానందంబుతో మహాగౌరవంబున దానిబలుకరించి కులమడిగి యీయరణ్యంబులో దిరిగినొచ్చితివి కొంతదడవు మాయాశ్ర మంబులోనుండి సేదదీర్చుకొని పొమ్మనిచెప్పిన సుశీల యిట్లనియె.

ఓముసీంద్రా నేత్రివక్రుండను రాక్షసేంద్రుని భార్యను పుష్పావ హరణార్థమై యీయరణ్యంబునకు వచ్చినదాననే ననపత్యనై యున్న దాన నాభర్త సుచియను ముసీంద్రుంబొంది పుత్రుబడయుమని యాజ్ఞా పించిన వచ్చితిననిన బహుసంతోషించి నీయందు నాకుండే మోహంబు చెప్పతరముగాదనిన ప్రసాదించి నాకు పుత్రు గృపసేయు మనిన నత్న హించి దాని మనోరథంబుదీర్చి యిద్దరు మహావినోదంబుల సకల సౌఖ్యంబు లనుభవించ మూడు దినంబులయ్యె.

అంతట నోవనితామణీ నీయుదరంబున కపాలాభరణుడనుపుత్రు డుదయించి సహస్రవర్షంబులు రాజ్యసుఖం బనుభవించగలడు దేవేంద్ర నిచేతప్ప నితరులకు సాధ్యుడుగాడని జెప్పి కాశీపట్టణంబునకుబోయె. అంతట కొన్నిదినంబులకు కపాలాభరణునిగనియె నతని నింద్రుండు వధించెగాన బ్రహ్మబీజ సముద్భవుం డగుటంజేసి బ్రహ్మహత్య నింద్రుని జుట్టుకొనియె.

అంతట నింద్రునియె దీనుడై చతుర్ముఖుని సన్నిధికిబోయి విన్న వించిన విరించియు విచారించి యోబలభంజనా దక్షిణసముద్రతీరంబున

సీతాకుండంబను తీర్థంబుగానుగొనుము. నచ్చట స్నానంబుగావించి శివప్రీతికరమగు యాగములు గావించిన నీబ్రహ్మహత్యాపాతక నివారణమును నసిదెప్పి భూతీర్థమహాత్మంబును నైకుంఠంబునుం దొరకును స్నానంబుచేసినవారికని చెప్పిన బ్రహ్మాయజ్ఞప్రకారంబున దేవేంద్రుండు జరిగించి పునీతుడై యనుజావతికేగె.

ఓమునీంద్రులారా సీతీర్థంబు మహాపాతకనివారణము ముక్తిప్రదంబు సర్వదారిద్ర్య దుఃఖప్రశమనంబు పుణ్యభోగప్రదంబు సీతాసరోవరంబున స్నానం బొనరించిన వారికి అష్టసుఖైశ్వర్యంబులు లభించు మునులారా మహాపతివ్రతయగు సీతామహాదేవి శ్రీరామ ప్రేమోద్భవమగ్ని ప్రవేశంబై నిర్దగ్ధాంగియై యీసరోవరంబులో బయలుదేరె గాన సీతాకుండమని లోకవిశ్రుతంబయ్యె నచ్చట స్నానంబుగావించిన వారికి సకామ్యేష్ట సిద్ధించును.

మంగళతీర్థ మహాత్మ్యము.

సీతాసరోవరంబున స్నానదానంబుచేసి తదుపరి మంగళ తీర్థంబు నందుబోవలయు నాతీర్థములో లక్ష్మీదేవి సర్వదా నివసించియుండును. భాత్యంబుగోరి దేవేంద్రాదులాతీర్థంబునకు నిరంతరించియుందురు. పూర్వకాలంబున చంద్రవంశోద్భవుడగు మనోజవుడను రాజేంద్రుడు చతుస్సముద్రముద్రాంకితంబగు ధరాచక్రంబునేలుచు దేవతాప్రీతికలంబులగు యాగంబులు సేయుచు బ్రాహ్మణోత్తములకు నన్నదానముచేసి సంతుష్టిగావింపుచు హవ్యకవ్యంబులు నమపుచు వేదత్రయాధ్యయనంబును సార్థకంబుగా శాస్త్రాధ్యయనంబునుగాంచి పరాక్రమంబులచే సకల శత్రునాశనంబు గావించి శివకేశవ నామస్మరణంబులు వదలక మన్వాది నీతిశాస్త్రోక్తప్రకారంబున ప్రజావరిపాలనంబు సేయుచుండె.

అంతట కొన్నిదినంబుల కహంకరించి చతుర్థుడై లోభ మోహాబద్ధుడయి బ్రాహ్మణ జీవనములకు పన్ను లేర్పరచి దేవాలయంబుల కున్న వృత్తులకు విరోధంబు లేర్పరచి క్రూరుండై జరుపుచు కొన్నిదిన ములకు హూణదేశాధిపతియగు గోలభుడు బలవంతుడయి మనోజవుని పట్టణము విరోధించిన నారుమాసంబులు ఘోరయుద్ధంబయ్యె మనోజ వుండు జరిగించిన దేవబ్రాహ్మణ ద్రోహంబులు నెరిగి యతని తేజోబల ఐశ్వర్యంబులు నష్టంబుచేసిన కష్టములపాలై యాదుష్టుడు శిష్టశోక దగ్ధుండై పసచెడి పరాజయుడయి సింహ వ్యాఘ్ర భల్లూకము దుష్ట మృగ సందష్టంబగు నరణ్యంబులో తాను భార్యయు కుమారుండును సంచరించుచు నిలువనీడలేక గోడునేడ్చుచు బాధలబడుచుండెను.

గోలభుడు రాజ్యంబాక్రమించుకొని సంతోసంబుతో ననుభ వించుచుండెను.

అంతట మనోజనుండును భార్యయు పుత్రుండును బాధలబడుచు కుమారుడన్నంబులేక సొక్కి మూర్ఛాపరవసుడై తల్లినిబట్టుకొని పల వింపుచుండ తండ్రినిజూచి శోకసముద్రంబులోమునిగి దుఃఖింపుచు పూర్వ కాలంబున తాను మదించి చేయని సత్కార్యములను చేసిన దేవ బ్రాహ్మణ ద్రోహములను దలచుచు భార్యతో నిట్లనియె.

హేనుమిత్రా నేనొకనాడయినను శివకేశవుల పూజగావించనైతి వారినామములైన స్మరించనైతి బ్రాహ్మణుల వృత్తులకు పన్నులుగడితి దేవాలయంబులు వృత్తులు హరించితి తల్లిదండ్రులకు శాపంబులు విడ చితి చైత్రమాసములో చిత్రానక్షత్రయుక్తదినంబున నొక్కఫలంబైన నెవ్వరికివ్వనైతి నింతపానకంబైన దాహంబు నివ్వనైతి యొక్కచ్ఛత్రం బైన నొక్కవ్యజనంబైన పాదరక్షలైన నెవ్వరికి నివ్వనైతి యింత క్రూరుండనైతిని వేసవికాలంబు నొకరికి పుష్పంబైన ఫలంబైన చంద

నంబైన చాహంబైన నిన్వనైతి నకల జంతువుల నుపయోగంబొ
నట్లొక్క తిట్టాకంబైన బావిదైన ద్రవ్వించనైతి చలివెండ్ర బెట్టించ
నయితి తులసీవనంబయిన వేయించనైతి నొకనాడైన హర కేశవుల
కున్ననంబులు చేయనైతి పెద్దల బ్రాహ్మణోత్తముల పండితులజూచి
గర్వంబుచే దండంబైన బెట్టనైతి పట్టెడన్నంబెవరికి బెట్టనైతింతదురా
గతుడ కఠినుడ గర్వగ్రస్తుడ మోహగ్రస్తుడ దురాచారివరుండ దురా
శానరుండ నేనిక నుండజాల యీ బాలుని సంరక్షణమెట్లయిన జేయుము
నీచేయనినిన భాగ్యయగు సుమిత్ర మఱికించి నిట్లనియె.

భర్తా నెన్నికిష్టంబు లనుభవించితిని నీనన్నిదానంబున నుండు
టకు ధైర్య బింత గలిగియుండె నేను స్త్రీని పీడుపసిబాలుం డీయరణ్య
ములో క్రూరమృగంబుల నోటిలో బడుదుము యీకష్టములు బడనోప
నేను శరీర త్యాగంబుజేతు నీబాలునిసంరక్షించుకొమ్మని భార్యజెప్పిన
మూర్ఛాక్రాంతుండయి కాలుగదల్చక బడియుండె.

భార్యయు కొమారుండును మహోశ్వరంబుతో రోదనము జేయు
చుండి రంతట దైవయోగంబున జటావల్కలదారియు లుస్నోద్ధూళిత
విగ్రహుండునతిర్య త్రిపుండ్రాంకిత ఫాలభాగుండును రుద్రాక్ష మాలా
లంకృతుడును ధవళయజ్ఞోపవీతుండునగు పరాశరముని యా యార్తస్వ
రంబాలించి యచ్చటికరుదెంచిన నుమిత్రలేచి పాదంబులపై బడిన యోప
తివ్రతా నీవెవ్వరు మూర్ఛాగతుడునీకేమిగావలె నెందుకీరీతి బడియున్న
వాడనియడిగిన మహాత్మ యితను నాభర్త మనోజవుడను రాజేంద్రుడు
హూణదేశాధీశుండగు గోలభుడనువానిచే పరాజితుండయ్యె మాశత్రు
వుడు రాజ్యపాలనంబుసేయుచు సుఖంబున నున్నాడు.

ఈకష్టంబుల కోర్చక నాభర్త యీగతి మూర్ఛాగతుడయ్యె
ని బాలుడు మా తనయుడు సుశ్రీసానా పరీతుడై దుఃఖించుచున్నాడో

మహాత్మా మీరు దీనరక్షణ విచక్షణులు భూపాదంబుసోకిన ధారుపవి త్రులయి భాగ్యవంతులగుచురు మమ్మురక్షింపు రక్షింపు మనుచు తన పుత్రుని చంద్రకాంతిని పాదములపయి పడవేసి దుఃఖింప నమ్మహాత్ము డు పరిపూర్ణ కటాక్షంబుచేజూచి యోమానవీ దుఃఖింపకు జగద్రక్షకుడు మీకు మంచిమార్గంబు జూపించుననని యమ్మునీశ్వరుడు తనకరంబున నారాజేంద్రుని శరీరంబంటి సదాశివ మంత్రంబు స్మరించిన వసుధ రాధీ సుండు దిగ్గునలేచి పరాశరుని పాదంబులపై బడెను.

మునీంద్రా భగవత్పాద సేవకుడ మీపాదరజస్సుచే నాపాపం బులుదూరంబులయ్యె మాపుణ్యంబున మీదర్శంబుగలిగె రక్షింపురక్షిం పుడనుచు సాగిలమ్రొక్కిన దయపరిపూర్ణుడై రాజేంద్రా మీరుశత్రు జయంబై నీకు రాజ్యంబుగలిగి సుఖంచెడి యుపాయంబు జెప్పెదవినుము.

మహాపుణ్య ప్రదంబగు రామసేతుసమీపంబున గంధమాధన పర్వతంబునందు సకైశ్వర్య ప్రదాయకంబగు మంగళతీర్థంబు గలదు శ్రీరామదేవుడు సీతాసమేతుడై సన్నిధించియున్న తీర్థంబుగావున నీవు కళత్రపుత్రసమేతుడవయి యచ్చటికిపోయి స్నానంబు చేసిన క్షేమంబు గలుగును నీకుమాంగల్యంబు దొలగిపోయి పరిశుద్ధుడవయి పాపంబుల బాసి సుభంబుల ప్రాపించుదువు దుష్టుడగు నీశత్రుడుకష్టంబు పాలగు వశిష్టానుగ్రహంబున నీనష్టరాజ్యంబు నీకువచ్చి సుకింతువనిజెప్పి రాజా నేనువచ్చి నిన్ను కృతార్థునిచేయుమనిన కళత్రపుత్రసమేతుడై న రాజ న్యుని దోడ్కొని క్రమక్రమంబున దేశంబులుదాటి దుస్తరములగు నదులరణ్యంబులదాటి గంధమాధనంబుచేరి యచ్చట మంగళతీర్థంబున యథాశాస్త్రంబుగా సతినికి నకుటంబముగా స్నానంబుచేయించి పితృ పీతకరంబులగు శ్రాద్ధంబులుజేసిన రాజనిర్మలుడై నప్పుడు తారకమంత్రంబే కాక్షరంబుపదేశించిన నారామమంత్ర మనుడిరువదినాల్గుదినంబులు నిశ్చల బుద్ధితో జపముచేసెను.

తత్ప్రభావంబున బహుసృష్టతరమగు బాణాసనమును సప్తమయ తూణీరంబులను మెరయు ఖడ్గంబును చిర్మగదా ముసలాది సాధనంబులునుమహావాదంబుగలుగు శంఖంబును సంజీవీసారథి తతాకాదిశోభితంబగు రథంబును దివ్యాంబులగు వస్త్రంబులు భూషణములును మహాత్ముడగు పరాశర మహాముని ప్రసాదంబున మంగళతీర్థంబుసన్నిధిలో నెవటనిల్చిన జూచి స్వప్నాలసు సంప్రీతుడై పరాశరాముని పాదాక్రాంతుడై ననుగ్రహించిన తిథ్యోదకంబుల నతినివేదికలుగావించిన నాభూమీశుండు శోభాయమాన శరీరుండై మునిటాలు ధరించి సమస్తాభరణ భూషితుడై దివ్యపీతకూనాంబరంబులు ధరించె.

అంతట పరాశరమునీంద్రుడు బ్రహ్మాస్త్రాది దివ్య సాధనంబులు ప్రయోగోప సంహారపూర్వకంబుగా ప్రసాదించిన నుపదేశంబు నొంది శిష్యుండై మనోజవుండా మహాముని పాదంబులకు పూజలొనరించి తదాశీర్వచనంబులుగైకొని తదనుజ్ఞనొంది భార్యాపుత్రసహితుడై నిజపురంబునకుబోయి శంఖధ్వానంబుజేసిన గోలభుజుడుగుండెలవశి ధైర్యంబు దెచ్చుకొని సేనాసమేతుండై మనోజవు నెదుర్కొని నతి ఘోరంబగు యుద్ధంబుగావించి జయించలేక పలాయనంబునొందె.

మనోజవుండు కళత్రపుత్రసమేతుండయి పురంబుసొచ్చి రాజ్యభారంబుబూని నిరహంకారుడయి బ్రాహ్మణద్వేషంబుమాని ధర్మంబుచెప్పక సహస్రవర్షంబులు సుఖముగా భోగ్యమనుభవించి విరక్తుడయి తనకుమారుండగు చంద్రకాంతునికి రాజ్యాభిషేకముజేసి భార్యాసహితుడయి మంగళతీర్థంబుచేరి పంచాక్షరీమంత్రంబు జపంబుజేసి కొన్ని దినంబులకు శివలోకంబుజేరె.

మునీంద్రులారా మంగళతీర్థ ప్రభావంబిట్టిది నింతేరా యనిచెప్పి సంతోషించిరి.

అమృతవాపి తీర్థమహాత్మ్యము.

తదనంతరంబు మంగళతీర్థంబులో స్నానాదికృత్యంబులు దీర్చుకొని యేకాంతరామనాథ క్షేత్రసమీపంబున నమృతవాపికి పోవలయునచ్చట స్నానంబుగావించి సీతాలక్ష్మణ హనుమానుమదాది వానర సహితుండగుచు లోకరక్షణార్థంబు మహానుగ్రహంబున శ్రీరామచంద్రుని సన్నిధియుండు నాతీర్థంబుల స్నానంబుజేసినవారలు శంకరప్రసాదంబున నమృతంబునొందగలరని జెప్పిన సూతా యాతీర్థంబున కమృతవాపియను నామంబెట్లు సంభవించె చెప్పుమనియడిగిరి.

మునులారా హిమవత్పర్వత ప్రాంత్యంబులో సకలముని సిద్ధగంధర్వ విద్యాధరాది సేవితంబును మృగసంకులంబు ననేకతరులతాకుంజని కుంజాది శోభితంబున పద్మకైరవాది విలసిత సరోవరభాసితంబగు నొక రుష్యాశ్రమంబుగల దక్కడ నగస్త్యమహాముసీంద్రుని భ్రాత బహునిష్ఠా గరిష్ఠుడయి త్రికాలంబుల వర్షాతాప శీతలంబులకోర్చి తపంబుసేయుచు త్రికాలంబు శివపూజ లొనరించుచు నూర్ధ్వబాహుండై నిరాధారుండై నిరాహారుండై మౌనవ్రతంబున నిశ్చలుండయి పాదాంగుష్టంబుపై నిల్చి యత్యుగ్రతపంబుగావించి దయాసముద్రుండగు మహాదేవుండు మహా తేజస్సుచే దశదిశాంతరంబు నింపుచు వృషభవాహనా రూఢుండయి పార్వతీసమేతుండయి ప్రత్యక్షంబయిన ముసీంద్రుండులేచి సాష్టాంగ దండప్రణామంబొనరించి స్తుతించె. పార్వతీ హృదయేశ భవవినాశ నీల కంఠ మహేశ కపాలలోచనీశ్వర సర్వగీర్వాణార్య నన్నుతాంఘ్రిద్వయా ధ్వర ధ్వంసనదైత్య దానవశిక్షా శిష్టావనోద్దిష్ట శివివిశిష్ట శూలాయుధా భీల శోషితరిపుజాలా హాలాహలాహారా యనుచు నివ్విధంబున నసేక స్తుతులుజేసి యోమహాధీశా నంపూర్ణమగ్నుండనగు ననన్నుద్ధరించి మోక్షోయత్త చిత్తునిజేయసేయని ప్రార్థించిన సదాశివుండు సంతోషించి యో యగస్త్యభాగ్యా నీకు ముక్త్యుపాయంబు జూపెద సేతుమధ్యం

బున గంధమాదనసర్వతసమీపంబున మంగళతీర్థసన్నిధి నొకతీర్థంబున్నది దాని మహిమ మహోన్నతంబు నీవచ్చటికిబోయి ముక్తిబొందుమని సూచించి పరమేశ్వరుం డంతర్ధానుండయ్యె.

అంతట నాముని గంధమాదన పర్వతంబుజేరబోయి నేకాంత రామనాథ క్షేత్రాలంకృతంబున ముక్తిప్రదంబగు నాతీర్థసన్నిధి నీశ్వర రాజ్ఞాప్రకారంబుచస్పక యమని యడుగానిర్ణయించై మూడుసంవత్సరంబులు స్నానసంధ్యాదినిష్టానంబులు సలుపుచు నచంచలిష్టచే బ్రహ్మనాడిని ప్రాణంబులగలిపి ధారణావశంబున శిరంబు కుంచెచ్చి బ్రహ్మ రంధ్రంబు భేదించి ప్రాణంబువెడలించి శరీర త్యాగంబుజేసె.

నాతీర్థప్రభావంబున నాముని క్షేత్రాంతకమ్మతీర్థసిద్ధిగలిగె గావునను తీర్థంబున కమృతవాపి నామంబు సార్థకంబయ్యెనో మునీంద్రులారా శ్రద్ధా భక్తియుక్తులెవ్వరైన విశ్వాసవిహీనులయి పాపప్రాయంబచ్చట స్నానాది నిత్యక్రియలు జరిగించిరేనివారల కమృతంబు చొరకుటకేమియాశ్చర్యంబు లేదనినవిని సూతా యేకాంతరామనాథ క్షేత్రంబనివచించితి నాక్షేత్రంబు వకా పేరెట్లు సంభవించె కృపజేసి మాకు జెప్పవేయని యడిగిన.

మునీంద్రులారా పూర్వంబున శ్రీరామచంద్రుండు లక్ష్మణ హను మత్సుగ్రీవ విభీషణ జాంబవత్సేనాముఖులంగూడి సేతునిర్మాణ ప్రయత్నా లోచనగ్రస్తులయి సీతను మరంబునదలచి దుఃఖించుచు నేకాంతంబున నున్న సమయంబున సముద్రుండు తురంగతరంగంబులచే ఘోర భయంకరారావంబుచేసిన పరస్పరహాన్య సంభాషణంబులు వినరామిం జేసి శ్రీరాముండతికృద్ధుండై తీక్ష్ణదృష్టిచే నాజలనిధింజూచుటయు సము ద్రుండు భంగంబులొంగ క్రుంగి నిసిర్విఘ్నుండయ్యె నిప్పటకి సకృడ సముద్రంబు నిశ్చలంబైయుండు నేకాంతంబున నుండుటచే నేకాంత

రామనాథమని ప్రసిద్ధమైనది యీయమృతవాపియను తీర్థంబున స్నానంబు చేసిన యెట్టి జ్ఞానవిహీనులయిన యమృతత్వంబు నొందుదురు.

తదుక్తంసేతుమహాత్మ్యే॥ శ్లో॥ అద్వైతవిజ్ఞానవివేకహీనావిరక్తి శూన్యాశ్చ సమాధిహీనాఃయోగ్యాద్యనుష్ఠాన వినష్టతాశ్చ । స్నాత్వా త్రియూన్యం త్వమృతం ద్విజేంద్రాఃఇతి॥

వింటిరా మునీంద్రులారా మహోత్తమంబగు తీర్థంబు మరి యక్కడ బయలుదేరి గంధమాదన పర్వతంబుననుండు బ్రహ్మకుండంబునకు బోవలయు. ఓమునులారా మహాదరిద్ర నాశనకరంబగు బ్రహ్మ

బ్రహ్మకుండ మహాత్మ్యము.

తీర్థంబిది దీనిదర్శనంబున ననేకబ్రహ్మహత్యాది సకలపాపపరిహారంబు గలుగు నాబ్రహ్మకుండంబులోనున్న భస్మంబుధరించినవారు బ్రహ్మ విష్ణు మహేశ్వరుల ననుసరింతురు. బ్రహ్మకుండ దర్శనంబుసేయ శక్తి జాలని వారలా బ్రహ్మకుండ భస్మంబెవ్వరైన కించిన్మాత్రంబు దెచ్చి యిచ్చిన నాభస్మంబు చూచుకొని మరియొక భస్మంబులో గలిపి ధరించుకున్నను వారు భాగ్యవంతులగుదురు పవిత్రులగుదురు యోగ్యులగుదురు బ్రహ్మయజ్ఞంబుజేసిన స్థలంబిది మహాదేవునివరంబుచే మహిమాన్వితంబగు తీర్థంబయ్యెనని చెప్పెను.

ఓసూతా యీతీర్థంబునకు బ్రహ్మకుండంబని పేరెట్లుగలిగె నక్కడ భస్మంబుపుట్టుట కేమిహేతువని యడిగిన మునులారా యిది బహుచిత్రంబయినకథ యొకానొక సమయంబున బ్రహ్మకు విష్ణువునకు గొప్ప కలహంబయినదేమనగా లోకైకకర్తను నేనేగాని నాకుమించిన వారులేరని చతుర్ముఖుండు బలికిన జగత్కర్తను నేనుగాని నీవుగావని

విష్ణుదేవుండనియె నీవిధంబున నన్యోన్యకలహం బధికంబై అహంపూర్వ మృషాపూర్వంబని దరిలేక కలహంబుసేయుచు నేయుచుండ నాయుద్ధ మధ్యసంతాన్ని నమప్రభంబగు నొకలింగంబు మిన్నుముట్టనిలిచిన బ్రహ్మ విష్ణునక్రాది లాశ్చర్యమునొంది యీలింగంబున కాద్యంతంబులు గన్నవారు లోకకర్తలనిపించునుమరని దేవబ్రుందంబు నిశ్చయించెను.

అంత చతుర్ముఖుండు నేనంతంబుగనినచో నీవానిగనుటకేగుమని విష్ణువుతోనానిన రమాల్లభుండు సన్మతించి వరాహరూపంబుదాల్చి పాతాళంబునకుపోయినచ్చి శివునియెదుటనిలిచె బ్రహ్మ హంసస్వరూపుడై యాకాశంబునకు పోయినచ్చి మహాదేవునెదుట నిలిచి నాయుద్ధ రీనిగాంచి విశ్వేశ్వరుడు బహుసంవత్సరంబులేగితి రాద్యంతంబులు గని వచ్చితిరాయని యడిగిన విష్ణుదేవుండు లింగంబున కాదియెచ్చట నున్నదో నాకుగాన రాలేదని స్వప్నంబుగాజెప్పి బ్రహ్మకై జూచిన నేనంతంబు కనుగొంటిననుచు నసత్యంబు పలికిన శివుడునవ్వి నీవు మృషావాదివి గావున నీకు భూలోకంబున పూజలేకపోవునని శాపంబిచ్చెను.

అంత చతురాననుడు విషణ్ణుడై యోయీశా నాప్రభువులయిన నారు యపరాధంబు క్షమింతు రిది ప్రథమాపరాధంబు గావున మన్నించి శాపనివృత్తికంపించుమని రక్షింపుడని యనేకవిధంబుల వేడుకొన్న నీశ్వరుండు ప్రసన్నుడయి పరితాపతపుండగుచున్న విరించిని జూచి కరుణించి పద్మగర్భనావాక్యం బసత్యంబుగాదై నను నీవింత వ్యసనబడుటచే నొక యుపాయంబు జెప్పెద గంధమాదన పర్వతంబునకు జని యందు యజ్ఞంబు లాచరించితివేని యీమిథ్యావాచ దోషశాంతి యగును వానిచే పాపంబును బాసి శ్రౌత స్మార్తాది కర్మలయందు బూజార్హుడ వగుదువు. ప్రతిమార్చనంబు నీకు గలుగ నేరదని స్పష్టంబుగాజెప్పి తదనంతరంబు విష్ణుదేవుంగాంచి నీవు సత్యవాదివి గావున లోకంబులో పూజగలుగుచుండు ననియును గ్రహించిన విష్ణుదేవుండునంతో షించెను.

అంతట మహాదేవుండింతరి తుండయ్యెనని చెప్పిన సూతా యీ కథ యేపురాణంబులోనున్నదని యడిగిన ఋసీంద్రులారా స్కందపురాణంబులో యీకథ విస్తరింప బడియున్నదని విసిపించెను.

శ్లో॥ సూతఃఁ॥ పురాభూవకలహేబ్రహ్మవిష్ణుఃపరస్పరం॥అహం కర్తానమతోన్యహాఃతత్రాత్రిజగతీతలే!

ఏనమాసాహారిం బ్రహ్మబ్రహ్మణం బెహరిస్తదా । ఏనంవివాద స్సుమహాన్వాని వర్తకపురాతయోఃఁ॥

మధ్యేస్రాదుతభూల్లింగస్వయంజ్యోతి స్సనాతనం। తౌదృష్ట్వావి స్మతౌలింగం బ్రహ్మవిష్ణుపరస్పరం॥

సమయంచక్ర రిరువ్వాఃదేవానాం సన్నిధ్ధావురా । అనాద్యంతం మహాలింగం యదేవతద్దృశ్య తేపురఃఁ॥

అనంకాదిత్యనంకాశ మనంతాగ్ని సమప్రభం । ఆనయోరన్యలిం గన్యయోఃఁ తమాదిచపస్యతిఁ॥

అహమూర్ధ్వం గమిష్యామి లింగస్యాం తంగవేషయ్ । గవేరు ణాయమూలన్య త్వివమధస్తార్ధ్వరేవ్రజఁ॥

ఇతితస్యవచసృత్వా తధెత్యావారుమాపతి । ఎవంతౌ సమయం కృత్వామార్గణాయవినిర్గతౌఁ॥

విష్ణుర్వరావారూపేణ గతోదస్తార్ధవెషింతు । హంసతాం బారతీ జానిస్సిక్మతోన్యపరినిర్ణయాఁ॥

అథోలోకాన్వితద్యాథ్థో విష్ణుర్వర్ష గణాన్బహూన్ ॥ యధా స్థానం సమాగత్య పరిబావేదేన సన్నిదా ॥

శ్రీవిష్ణుఃఁ॥ అహంలంగస్యనాదాక్ష మాదిమస్యేతీసత్యవాక్ । ఊర్ధ్వంగవేషయిత్వాద బ్రహ్మస్యాగచ్చదత్రసఃఁ । అగత్యచ వచఃప్రాహ బద్మనా చతురాననఃఁ॥

బ్రహ్మా అహం మహాదేవ [illegible] లింగసన్నిధౌ మృషావదత్ । తేనహం [illegible] మిథ్యావాద సమాహితం మింపరిహా [illegible] చతురానన ॥

ఈశ్వరః॥ అనత్వం యజ్ఞవోచ త్వం చతురానన సముత్సుకః । తిస్ర తస్మాద్యాం నాస్తి [illegible] ఉపాసతిం॥

అథోచ్చైర్గిరాం బ్రహ్మ ప్రార్థయామాస శంకరం । ఏకోపరాధ సంజాతో నాశ్యే [illegible] ॥

నాన్యమన్యాపరాధత్వం క్షమస్వ రుద్రాయ । తతో మహేశ్వర నేవాది [illegible] చతురాననం॥

ఈశ్వర ఉవాచ॥ ఋషిత్వా వచనం మహ్యం [illegible] శృణు గచ్ఛత్వం సహాసావత్స గంధమాదనపర్వతం॥

తత్ర త్రికోటి [illegible] మిథ్యాదోష ప్రశాంతయే । తతో విధూత పాపస్త్వం భవిష్యతి న సంశయః॥

తే· శ్రౌతేషు చ బ్రాహ్మణ స్మార్తేష్వపి చ కర్మసుః పూజార్హో భవిష్యతి న దాన పూజా ప్రతిమానుషే ॥ ఇతి ॥

వింటిరా మునులారా స్కాందపురాణంబులో వ్యాసప్రోక్తంబులగు శ్లోకంబులను వినిపించితి చతుర్ముఖుండు మిథ్యాభాషణంబున శాపగ్రస్తుండయ్యె సత్యవాదంబున రమాకాంతు సమగ్రపూజార్హుండయ్యెనని చెప్పిన విని యాశ్చర్యంబునొంది సూతా ముందున్న కథాంశంబు చెప్పుమని కోరిన ఓమునులారా యంతట బ్రహ్మయాజ్ఞ గైకొని శివప్రీతికరంబులగు యజ్ఞంబు లెంబది ఎనిమిది వేలసంవత్సరములు గంధమాధన పర్వతంబు మీద యజ్ఞంబుచేసిన శివుండు ప్రత్యక్షుండై యో చతురాననా నీవీయజ్ఞంబులొనరించుటవలన మిథ్యావాదదోషంబు దూరంబయ్యెగాన శ్రౌత

సా ర్థకర్మలయంచే నీకు పూజదొరకును నిగ్రహపూజ నీకు లోకంబులో దొరకదు.

నీవు యజ్ఞంబులు చేసినందునలన దీనికి బ్రహ్మకుండంబని పేరు గలుగునని శివుండంతర్ధానంబునొందె వింటిరా కథాపృత్తాంతం బివ్విధం బున జరిగిన దప్పటినుంచి బ్రహ్మకుండంబని ప్రసిద్ధంబై మహా పాతక నాశక తీర్థంబని ప్రసిద్ధంబయ్యె మునీంద్రులారా మహా పుణ్యమైన తీర్థంబక్కడ స్నానంబుచేసి హానమత్కుండంబునకు పోవలయు.

హానుమత్కుండ మహాత్మ్యము.

ఈతీర్థంబు సరోత్తమంబు మహాపాప నాశనకరంబు పూర్వ కాలంబున ధర్మసఖుడనురాజు నక్కడ బుత్రెగామేష్టిజేసిన నూరుమంది బుత్రులు బుట్టిరనిన సూతా యాకథా వృత్తాంతంబంతయు వినుపించు మనిన మునులారా ధర్మసకుండను రాజు బహు ధర్మశీలుండు ప్రజా పాలన తత్పరుండు మహాపండితు డతనికి నూరుమంది భార్యలు నందరు మహాయోగ్యులు పతివ్రతాశిరోమణిమణులు భార్యలుతాను సంతోషం బున సుఖింపుచుండ నొకరికినంతానంబు గలుగక చింతింపుచుండ దై వాను గ్రహంబున పెద్దభార్యకు నొకపుత్రుడుగలిగె నాచిన్నవానిని నూరుమంది భార్యనుతమతమగర్భజనకుగానేప్రేమచే బెంచుచుండిరిసంవకు రాజను బహుసంతోషించుచుండ నొకనాటిరాత్రి యాచిన్నవాడు నిచురబోవ నొకవృశ్చికంబు కాలిపైగరిచిన వాడుతాపంబునొందినదిజూచి నూరు మందిభార్యలు దాన దానీజనంబులు సుఖించిరి.

ఆధ్వని కొలువుకూటంబునకు వినబడ నారాజు వకదూతనుబంపి వర్తమానంబుదెప్పించుకొని తానుబోయి విషవైద్యుల కనేక ధనంబు లిచ్చి మంత్రౌషధంబులచేశాంతిబొందించి సంతోషించి బ్రాహ్మణులకు

దీనులకు కొల్లగా ధనాంబరాభరణాదు లిచ్చి బ్రాహ్మణోత్తముల పిలిచి యొక్కొకొడుకు కొడుకుగా ఒక కన్నుకన్నుగాడని లోకవాడిక వింటెరి గదా నాకు నూరుమందిభార్యలు భార్యకొకసుతుండు గలుగునట్లు యజ్ఞంబుజేయించుమనిగోరిన వారు గంధమాధన పర్వతంబునీడ హనుమంతుండుండబడియున్నది లోకోపకారంబుకొరకు హనుమంతుండు నిర్మించెనని జెప్పినసంతోషించి హనుమత్కుండసమీపంబున పుత్రకామేష్టిచేసె. బ్రాహ్మణోత్తములు నూరుగురుభార్యలకు పాయసంబు బంచియిచ్చిన నందరొకొక్కపుత్రు తనయు డుద్భవించి సుఖంబుండిరి. ఈరాజు నందరు తనయులలాలనంబుసేయుచు బహుకాలంబుజీవించి తనపెద్దకొమరుడగు సుచంద్రునికి రాజ్యభారంబిచ్చి తపోవనంబునకేగి కొన్నిదినంబులకు శివలోకంబుచేరె. ముసింద్యలారా యని మహాపాపాన్నతపీడ్థంబచ్చట స్నానాది క్రియలుజరిగించి పుత్రదర్శనంబుచేసి యగస్త్యతీర్థంబునకు బోవలయు.

అగస్త్యతీర్థ మహాత్మ్యము.

ఈతీర్థంబు మహాపాపాన్నతంబగు తీర్థంబనిన సూతా యాతీర్థప్రభావంబు మాకు కృపచేసి చెప్పనేయనిన ముసింద్యలారా పూర్వకాలంబున మేరుమందర పర్వతంబులలో వింధ్యపర్వతంబు కలహించుకొని వారికంటె పొడవుగావలెనని యెదిగిన సూర్య చంద్ర గతుల కష్టంబుగ దేవేంద్రాది దేవతలు కైలాసంబునకుబోయి వింధ్యాద్రి గర్వంబు సర్వంబు నివేదించిన సర్వజ్ఞుండాలించి నగస్త్యునింబిలిచి నీవేగి లోకోపకారంబుకై వింధ్యాద్రిపని చక్కచేయుమని యాజ్ఞయిచ్చిన మహాదేవా పార్వతీవివాహ సంభ్రమాగ్రంబు వసిష్ఠు లేగియున్నారు వివాహంబు నన్నిహితంబయియున్నది.

పార్వతి కల్యాణోత్సవ విశేషంబు నాకన్నులజూడ వేడ్కగలదు దేవరవారు పెళ్ళికొడుకగుటజూచిపోదునని మహావినయంబుతో వేడిన

కుంభసంభవా నీయంతరంగంబు మాకుదెలును నీకోర్కెగలది చెల్ళి కొమకు పెళ్ళికూతును వేషంబులతో పార్వతీ సహితుండనయి వేదా రణ్యంబులో నీకు సన్నిధించెద నమ్మ నమ్మ మని యగస్త్య నోదార్చి పంపించెను.

తదుక్తం స్కాందే ॥ శ్లో ॥ అగస్త్యః । ఉద్వాహ వేషం తేధేవ నద్రష్టుమి కథంవిభో । ఇతివిజ్ఞాపి తశ్శంభుః వుదః కుంభజః మబ్రవీత్ ॥

శ్రీశివః॥ కుంభజోద్వాహ వేషంతె పార్వత్యాలహితోహ్యహం। వేదారణ్యేమహాపుణ్యే దర్శయిష్యామ్యసంశయః । తద్గచ్ఛశ్రీఘ్రంవింధ్యా ద్రినిగృహీతుం ముసీశ్వర ఇతి॥

ఇవ్విధంబున భగవంతుడైన శివుండు సమాధానంబుజెప్పి నగ స్త్యంబంపిన వింధ్యాద్రినుంచి దక్షిణదేశంబులెల్ల సంచరించి గంధమా ధనపర్వతంబునకుబోయి నచ్చట స్వభావంబుతో విలసిల్ల నొకతీర్థంబు నిర్మించె నది ఈశ్వరానుగ్రహంబున బహుపుణ్యతరంబను మహాపాప నాశకరంబగు తీర్థంబునయ్యె నాతీర్థంబులో ననేకులు కృతార్థులైరి యనుచు జెప్పిన సూతా దాని ప్రభావంబు సంపూర్ణంబుగా దెలుపు మని మునులడిగిన.

మునులారా నేనెంతని వర్ణింతు నొక్క కథజెప్పెద వినుండు పూర్వకాలంబున దీర్ఘతామసుండను నొకమునీంద్రుడతనికి కష్టివంతు డను నొక పుత్రుండుగలిగి బహుబుద్ధినంతుడై శాంత స్వభావుండయిన నబ్బాలుని కుపనయనాది సంస్కారంబులు నిర్వర్తించిన బ్రహ్మచర్య వ్రతంబునందుపుచు విద్యార్థియై యుదంకుడను మహర్షి సమీపంబున నాల్గువేదంబులు నారుశాస్త్రంబులు సాంగరంబుగా జదివి సకలపురాణో పనిషత్తులను జదివి యరువదివ్యంబులు గుగుస్సునింట నిపుణించి సకల

విద్యావిచక్షణుఁడయి గురువగు నుదంకునకు సాష్టాంగ దండ ప్రణామం బుగావించి స్వగృహంబునకుబోవ నుద్యోగించిన నుదంకుండు సంతో షించి యతనిభావంబు గ్రహించి కఠీవంతుని యనుగ్రహించి నీవుసేతు మూలంబగు గంధమాధనంబునకు బోయి యచ్చట నగస్త్యకుండంబు గలదు మహాపుణ్యాకర్యంబు భుక్తిముక్తిప్రదంబు మనోభీష్టప్రదంబచ్చట మహానిష్ఠతో మూఁడుసంవత్సరంబులు పంచాక్షరీమంత్రంబు జపంబు సేయుము నీతపస్సుఫలించి నాలుగోసంవత్సరంబు ప్రవేశించు ప్రథమ దివసప్రాతఃకాలంబున మహాకాయంబును చతుర్దంతంబులు సర్వాంగ పాండురంబునగు మహాహస్తితగజం బుద్భవిల్లు.

ఆగజారోహణంబుగావించి స్వసనయుడనే రాజర్షి పట్టణంబునకు బొమ్మ నిన్నుజూచి యతఁడు ప్రత్యుత్థానాభి వందనంబులు జరిగించి మన్నించి యతనికన్యకను నీకిచ్చి వివాహంబు చేయునందువలన నీకు బహుశుభంబుతోడగూడునని యుపదేశించిన సంతోషించి పాదాధివంద నంబులుగావించి గంధమాధన పర్వతంబునకుబోయి తీర్థదర్శన వందనం బులుగావించి స్నానసంధ్యాదేవ్యనుష్ఠానంబులు నివర్తించి యాదినంబు క్షేత్రోపవాసంబుచేసి మరునాడుసూర్యోదయకాలంబున యథాకృత్యం బులుజరిపి పారణముచేసి యవిఘ్నంబుగాచేయ వర్షత్రయ మగుటయు తృతీయసంవత్సరాంత దివసంబున సాయంసంధ్యా వందనంబొనరించి సుఖనిద్రజెందియుండ నారాత్రిప్రహారత్రయ సమయంబున మహా కలకల ధ్వని వినంబడెను.

అదికఠీవంతుడు లేచి చూచిన నాసమయంబున ద్రవశేంబున స్వసనయుండనురాజు వేటమార్గంబుకై గంధమాధనపర్వతంబునకు వచ్చె నంతట కఠీవంతుండు దంతధావనాది కాలోచితకృత్యంబులదీర్చి యన సోపవాసము సంకల్పపూర్వకంబుగాచేసి సంధ్యావందన దేవర్షిపితృతర్ప ణాదులు యథాశాస్త్రీంబుగా జరిగించి పంచాక్షరీ జపంబు సేయుచుండు

నంతలోనగ స్త్యతీర్థంబులోనుంచి చతుర్దంతంబులుగలదియు కై లాస పర్వ తంబు పగిదిమహోకాయంబుగలదియు పండువెన్నెలభంగి ధవళశరీరంబు గలమహాగజంబొకటి నిర్మించిన యుపంకుండిచ్చిన వరంబు ప్రత్యక్షం బయ్యెనని సంతోషించెను.

పిమ్మట గజసమీపంబునకుబోయి నిలిచి తన గురువును వరప్ర దాతయునకు నుదంకునిదలచుకొని నమస్కరించి యగస్త్యతీర్థంబునకు సాష్టాంగ ప్రణామంబాచరించి మాటిమాటికి తీర్థశ్లాఘన చేయుచు కక్షీవంతుడు గజరోహణంబుచేసి స్వనయుడనురాజు పట్టణంబునకుపోవ నుద్యుక్తుండై యున్న వేటమార్గంబుకై వచ్చియున్న స్వనయుండు చతు ర్దంతగజారూఢుండగు కక్షీవంతునిజూచి పూర్వకాలంబున నారదమహా ముని తనకుజెప్పినమాటలు దలచుకొని తనపుత్రికచేసుకున్న ప్రతిజ్ఞచె ల్లెనని మహానందభరితుడై ధవళగజారూఢుండగు కక్షీవంతుని సముఖం బునకుబోయి హేబ్రాహ్మణోత్తమా నీవెవరికుమారుండవు నీనామధే యంబెద్ది నీవెవరికిశిష్యుండవు యీగజంబెక్కి యెక్కడికిబోదలచితివని స్వనయుండను రాజడిగెను.

తదనంతరము దీర్ఘతమస్సుయొక్క కుమారుడ కక్షీవంతుడని నాపేరు స్వనయుడనే రాజర్షిపట్టణంబుకుబోయి యీరాజుకొమార్తెను మనోరమయను కన్యకను వివాహంబగు నిచ్చిగలిగి పోవుచున్నానని కక్షీవంతుడు జెప్పిన స్వనయుండు సంతోషించి కృతార్థోహం కృతా ర్థోహమనుచు వచించుచు హే పండితోత్తమా నీవు పోదలచిన స్వన యుండను నేనేమనోరమయను కన్యక నాదూతయై బహుకాలంబునుంచి నారదవాక్యంబులునమ్మి యెదురుజూచుచున్న నాకునీదర్శనంబొసగుట యదృష్టంబేకదా మధురాపట్టణంబులో నాచిన్నది యున్నది. మీరు విచ్చేసి వివాహంబుగావలయునని కోరెను.

అందుకాయన మోరాజోత్తమా మీరుపువాక్యప్రకారంబు సమకూడె సంతోషించితిగాన వేదారణ్యంబులో మాతల్లిదండ్రులున్నారు వారికడకొకవిప్రునిపి వారిని దోడ్తెచ్చి నాకు వివాహంబొనరింపుమనిన రాజుసంతోషించి సుదర్శనుడను బ్రాహ్మణోత్తముని సమస్తసైన్యంబులు తోడుయిచ్చి వేదారణ్యంబునుదోలించిన వారేగి తామువచ్చిన వృత్తమానంబంతయు వినిపించిన దీర్ఘతమసుండు సంతోషించి సుదర్శనుని కాసనార్ఘ్య పాద్యాద్యుపచారంబులనలిపి యన్యోన్యంబు కుశలప్రశ్నలై నపిమ్మట భోజనంబులొనరించి వాహనారూఢులై సమస్తసైన్యంబులు తోడరాగ సుదర్శనసహితుండై యారుదినంబుల కగస్త్యతీర్థతీరసమీపంబున కేతెంచిరి.

అంతట తండ్రినిజూచి కశ్మీనంతుండు పాదాభివందనంబు గావించిన దీవించి యాలింగనంబుచేసుకొని మూర్ధ్ని ఘ్రాణంబుచేసి సంతోషించుచున్న నెడ సుదర్శనుండు జెప్పటచే దీర్ఘతమనుండచ్చట విని స్వానయుండేగి దీర్ఘతమస్సునకు పాదాభివందనంబుచేసిన లేచి కౌగలించుకొని యన్యోన్య కుశలప్రశ్నలైన పిమ్మట వివాహాదులు జరుగుచున్న సమయంబులో కశ్మీవంతుని గురువగు నుదంక మహాముని విచ్చేసిన సమస్తజనులు ప్రత్యుద్ధానంబులుచేసిరి కశ్మీవంతుం డెదురేగి గురువు పాదంబులపై బడి గోత్రనామోచ్చారణంబుసేయుచు సాష్టాంగంబుచేసిన యాశీర్వదించి గృచ్ఛియెత్తి మూర్ధ్నిఘ్రాణంబుచేసి వత్సానీమనోరథసిద్ధియాయనాయని కుశలంబడిగి కూర్చున్నయెడ దీర్ఘతమో ఋషియు వచ్చి యుదంకునికి నమస్కారంబులుచేసి ప్రత్యుద్ధానంబుగావించి పునర్నమస్కారంబుచేసి యన్యోన్యకుశల ప్రశ్నలుజరిగి పిమ్మట యందరు గూర్చుండిరి.

అప్పుడు స్వానయుంజువచ్చి వారిద్దరికి నమస్కారంబులు గావించి కుశలంబడిగి తనకన్యను కశ్మీవంతునికివ్వ నిశ్చయించినమాట యెరిగించిన

నుదంకుండు సంతోషించి తనవాక్యసంసిద్ధికానందించి వివాహప్రశంస ప్రసంగంబు జరిగించి రాజోత్తమా కక్షీవంతుని మీనగిరంబునకు దోడ్కొనిపోయి వివాహంబుచేసుటకంటె నీయుగస్త్యతీర్థ సన్నిధిని మా యెదుట వివాహంబు చేసితివేని యిహపరంబులకిన్నిటికిని సర్వోత్తమంబు గాన సీతినయ నిచ్చటికి దోడితెప్పించుమనిజెప్పిన పెద్దలవాక్యంబు ముద్దుగాగైకొని సమస్తసైన్యంబులబంపి తనకుటుంబంబును మధురా పట్టణంబునుంచి రప్పించి శుభముహూర్తంబున కన్యాదానంబుచేసి కక్షీ వంతునికి మనోరమను పాణిగ్రహణంబుచేయించి చతుర్దంతిగజంబుపై గూర్చుండబెట్టి వూరేగించి వివాహశోభనంబుగడిపి బ్రాహ్మణోత్తముల కగణ్యంబులగు ధనంబులు నసేకంబులగు రత్నకంబళంబులు దుకూల వస్త్రాభరణంబులు యథేచ్ఛగా గొల్లబెట్టి అల్లుడకు బిడ్డకు కట్నంబు లొసంగి ధవళగజంబుపై గూర్చుండబెట్టి వేదారణ్యంబునకు శుభంబుగ దోలించె.

ఈయగస్త్యతీర్థప్రభావంబున నుదంకుని వరంబు సఫలంబయ్యె మనోరమ ప్రతిజ్ఞజెల్లె సకలజనంబులకు సంతోషంబయ్యె వింటిరా యగస్త్యతీర్థంబు మహోన్నతంబు.

అందు భుక్తిముక్తిప్రదుడగు వేదాటవీనాథుసేవింపుచు చిరకా లంబు సుఖంబుండె నంతెస్వనయుం డగస్త్యతీర్థంబునం గృతస్నానుండై నిజసైన్యంబులగూడి పురంబునకుంజని సుఖంబుండెనో ఋసీంద్రులారా యిట్లగస్త్య తీర్థస్నానప్రభావంబును కక్షీవంతుం డనన్యదుర్లభంబగు రాజకన్యకా పరిణయంబుగావించె నీయితిహాసంబు వేదసిద్ధంబును పుణ్య ప్రదంబును యశస్సౌభాగ్య కారియునై వెలయుచుండు.

అక్కడ స్నానంబు గావించి తదుపరి రామ కుండంబునకు బోవలయును.

రామకుండ మహాత్మ్యము.

మునులారా రామతీర్థంబువంటి మహాతీర్థంబు లోకతీర్థంబులలో లేదు నుండి రామతీర్థంబు సన్నిధి నొకతృణంబు దానంబుచేసిన కోటి గుణితఫలంబు నొసగును. నగస్త్యమహాముని శిష్యుండగు సుతీక్ష్ణుండను మహాముని రామకుండంబు సన్నిధిలో శ్రీరామమంత్రంబును ప్రతిదినం బును పంచసహస్రంబులు జపంబుసేయుచు భిక్షాహారియై నియతవ్రతస్థుండై బహుకాలంబు తపంబుచేసి సీతాసమేతుండగు శ్రీరామదేవుని మనో ధారణచే ధ్యానంబుచేసి ననుగ్రహించి ప్రత్యక్షంబైన సుతీక్ష్ణుండు శ్రీరామచంద్రుల స్తుతించెను.

తదుక్తం సేతుమాహాత్మ్యే॥ శ్లో॥ సుతీక్ష్ణః॥ నమస్తే జానకీ నాథ నమస్తే హనుమత్ప్రి యః॥ నమస్తేకౌశికే మునియాగరక్షణ దీక్షిత నమస్తే కౌసలేయాయ విశ్వామిత్రప్రియాయచ॥ ఇది॥

ఇవ్విధంబున ననేకవిధంబుల గొప్పగా స్తోత్రంబు గావించుచు నీప్రకారంబున ప్రతిదినంబును జపంబుసేయుచు బహుదినంబులు గడచిన రామచంద్రునికటాక్షంబున నేనదైవ్రతజ్ఞానంబును ప్రత్యగాత్మైక్య లక్ష ణంబును త్రయీధర్మవిచారంబున ననేకవిద్యా ప్రసంగకర్తృత్వంబును వరకాయ ప్రవేశంబును వియద్గమనవిహారంబును సర్వకళా విచక్షణ త్వంబును బ్రహ్మ విష్ణు మహేశ్వరాది లోకంబులకు పోకడ రాకడయు పిపీలికాది సమస్తజంతు భాషాపరిజ్ఞానంబును యింద్రియాగమ్య వస్తు దర్శనంబును మొదలగు విశేషంబు లాతీర్థస్నాన మహాత్మ్యంబున దొరికెను.

ఓమునీంద్రులారా శ్రీరామకుండతీర్థమహాత్మ్యం బఖండంబని చెప్పి మరియు నాతీర్థంబున శ్రీరామచంద్రుండు స్థాపించిన లింగంబు మహా

పాతక నాశనంబు భుక్తిముక్తిప్రదంబు నాలింగంబునకు నభిషేక పూజ లొనర్చినవారికి సకలైశ్వర్యసిద్ధిగలుగు. మరియొక్కవిశేషంబు జెప్పెద వినుండు కురుపాండవ యుద్ధంబులో భీష్ముండుచెల్లిన పిదప ద్రోణాచార్యులకు సేనాధిపత్య పట్టాభిషేకముగావించిన దుర్యోధనుని భక్తికి సంతోషించి ధనురాచార్యుడు మహా శౌర్యంబున సకల సైన్యంబుల నేల గలుపుచు సప్రతిజ్ఞంద్వ యుద్ధంబుసేయుచున్న పాండవులోర్చక శ్రీకృష్ణమూర్తితో మంత్రాలోచనంబు నేయుచు ద్రోణాచార్యుండు మృతిబొందు నుపాయంబులు వెదకుచు నవశులై యుండిరి.

అంతట నొకనాడు భీమునికి ద్రోణాచార్యులకు యుద్ధంబగు చుండ భీముండోర్చలేక హేధనురాచార్యా లోకంబులో బ్రాహ్మణ ధర్మంబులు వేదాధ్యయనంబు శ్రౌతస్మారనిత్యానుష్టానం బహింసయు మీరు బ్రాహ్మణధర్మంబువిడచి శస్త్రాస్త్రధారణంబుజేసి బహుజనంబుల హింసింపుచు కళత్రపుత్రసంరక్షణకోరకేగదా వ్యాధుడు బహుమృగం బులజంపి దారాపుత్రాదుల పోషించినవిధంబు నడుచుటయుక్తంబుగా నైనను నీకుమారుండగు యశ్వద్ధామ యుద్ధంబులో మృతుడయ్యె నింక యుద్ధంబుజేసి యెవ్వరిని బ్రతికించుకోరకు గావున శౌర్యంబుమాని బ్రాహ్మణ ధర్మంబు స్వీకరింపు మన్నను యశ్వద్ధామ మృతిబొందెనని మనోవైకల్యంబునొంది యాలోచించి నీమాట నాకు సత్యంబనితోచదు. ధర్మసుతుండగు యుధిష్టిరుండు సత్యవాక్యపరిపాలకుండు గావున నతండు నాయెదట సత్యంబని వచించెనేని నమ్ముదు యుద్ధసాదనంబులు విడుము నని వచించె.

అటుపిమ్మట నందరు కృష్ణునితో జెప్పిన విచారించి కృష్ణునిం దోడ్కొని ధర్మరాజు పాలికింబోయి యీకథవృత్తాంతంబంతయు నా రాజుకు వినుపించి నీవీమాట ద్రోణాచార్యునెదుట బలికితివేని యతడు వస్త్రసన్యాసంబుజేసినప్పుడు మనకు జయంబునకు తోడువదొరుకునని

బహు విధంబులు జెప్పినధర్మరాజు వినకున్న శ్రీవిష్ణుం డందుపై రాజానీవీకార్యంబు జేసిన దోషంబులేదు ప్రాణసంరక్షణకై యసత్యం బున దోషంబురాదని పురాణంబులు ధర్మశాస్త్రంబులు జెప్పుచున్నవని యనేక విధంబుల నొప్పించి మెప్పించి మరియొకయుపాయంబుగల దశ్వ త్థామయను గజంబు భీమునిచే మృతినొందినమాట సత్యంబుగదాయిదే తిరున నీవుబలికినదాని యుపాయంబు మేమెరగుదుమని శ్రీకృష్ణమూర్తి నయంబున భయంబున వినయంబున నుపాయంబున బొంచుపరుపనెట్ట కేలకు కృష్ణునిమాట మించజాలక నొప్పుకొనియె.

తర్వాత పదుగురు గుమిగూర్చుకొని ద్రోణాచార్యుల నెదటికి బోయి నిలిచి ధర్మరాజు ముఖవచనంబున ఈదినంబున భీమునిచే యశ్వ త్థామ యనువరకు స్ఫుటంబుగాబలికె గజంబు॥ యనుశబ్దంబు॥ మెల్లన గాబలికె॥ నంతలో భేరిప్రణవాదులు వాయించిరి॥ చచ్చెననుశబ్దంబు॥ దృఢంబుగాబలికె। నామాటలని ద్రోణాచార్యుండు ధర్మరాజసత్యంబు బలకడని నమ్మి ధనుర్బాణంబులువిడిచి యస్త్రసన్యాసంబు గయికొని విరక్తుండయి మరణాయ చిత్తుండయి గాఢసమాధిచేత హతయోగంబుచే ప్రాణత్యాగంబుజేసె.

అంతట దృష్టద్యుమ్నుండు రథంబుపైకురికి ద్రోణాచార్యుని కేశంబులచేత నమర్చుకొని ఖడ్గంబున శిరంబు ఖండించి నర్జనాదులం దలంచి రంతట యశ్వత్థామ యీసమాచారంబునిని గోపోద్యుక్తుండై కొన్నిప్రతిజ్ఞలంజేసె. తదుపరియుద్ధంబంతయు జాంతంబై ధర్మరాజునకు ధవుమ్యాదులు శుభముహూర్తంబున పట్టాభిషేకంబుజేసుటకై సంక ల్పంబు జేసిన నాకాశంబున యోధర్మరాజా నీవసత్యంబుపలికి ద్రోహ హారూపంబైన ద్రోణవధోపాపంబు గావించితి గావున నిందువలన నసత్యదోషంబును గురుద్రోహము నీమాట నమ్ముగుసని విశ్వసించిన

డానిచే విశ్వాస ఘాతుకంబును బ్రహ్మహత్యయు నిన్ని జతగూడి యున్నవి. గావున నీపాపములు బాపుకొనుదనుక పట్టాభిషేకంబున కర్హుండవుగావని లోకంబువిన నాకాశంబున బ్రోగెను.

ఆమాటలకు ధర్మరాజు లజ్జాభయాకుల చిత్తుడై ధౌమ్యాదిరుషు లందరు శ్రీకృష్ణమూర్తితో యాలోచించుచు చింతించుచున్న సమయ మున వేదవ్యాసు డచ్చటికి విచ్చేయ సభాసదులందరు ప్రత్యుద్ధానము జేసిరి. యుధిష్ఠిరు డనుజసహితుడై యెదురేగి పాదాక్రాంతుడై తోడ్కొనివచ్చి మణిమయపీఠంబుపై కూర్చుండబెట్టి వివిధోపచారం బులు జరిపి యంజలిబద్ధుడయినిలిచి యోమహాత్మా యశరీర వాణి విధంబున బలికిన దిందుకేమిసాధనంబు మీకంటె ప్రాపకులు మా కెవ్వరులేరుగదా యస్మద్రక్షణోపాయంబు విచారించి రక్షింపురక్షింపు మనుచు ప్రార్థించెను.

అందుకు వేదవ్యస డాలోచించి రాజోత్తమా వెరువ కొక యుపాయంబుజెప్పెద సేతుమూలంబున గంధమాదన పర్వతంబుమీద రామకుండంబుగలదు. అది మహాపాతకుల పావనులజేసినది నీవు చింతించ కచ్చటికేగి యాతీర్థంబులో యథాశాస్త్రంబుగా స్నానంబు సేయుము నీపాపంబులన్నియు భస్మంబగునని చెప్పిన సంతోషించి తమ్ములు దానును ద్రౌపది శల్లియును ధౌమ్యుండుతోడ రాగబయలు దేరి గంధమాదన పర్వతంబునకుపోయి రామకుండంబులో యథా సంకల్పవిధిగా స్నానంబుజేసి క్షేత్రోపవాసంబుజేసి పార్వణ విధానంబుగా శ్రాద్ధంబు జరిగించి విత్త శాఠ్యంబులేకుండ దానంబులు దినాంధ కృపణు లకు వస్త్రంబులు లన్నంబులుబెట్టించి యొక్కమాసంబు నియతా హారుండై యక్కడనుండి సత్కథాశ్రవణంబు సేయుచుండెను.

అంతట నొకదినంబున నశరీరవాణి ధర్మనందనా నీవు పవిత్రుడ
నైతివి రాజర్షుండనైతివి నీవు హస్తినాపురంబునకుబోయి మంత్రి
సామంత పురోహితాదులుగొలువ పట్టాభిషిక్తుడనై యథాసుఖంబున
రాజ్యపరిపాలనసేయుమని వినబడ్డ ధౌమ్యాది మహామునులు సంతో
షించిరి ధర్మరాజు శ్రీరామప్రతిష్ఠితంబగు లింగమున కభిషేక పూజా
దులు జరిగించి యనేకదానంబులు కొల్లబెట్టి తమ్ములు తానును కరి
నగరంబునకువచ్చి యథాశాస్త్రంబుగా పట్టాభిషిక్తుడయ్యె. మునీంద్రు
లారా రామతీర్థమహాత్మ్యం బమ్మహితంబు వింటిరిగదా యాతీర్థంబునకు
పోవ నశక్తులగు వారియధ్యాయంబు పఠించిన వినిన కైలాసవాసులగుదు
రని చెప్పి యాతీర్థంబులో స్నానంబాచరించి లక్ష్మణతీర్థమునకు పోవలయు.

లక్ష్మణతీర్థ మహాత్మ్యము.

ఈతీర్థంబు మహోత్తమంబైనది మహాపాతక నాశనకరంబైనది బలరామునకు బ్రహ్మహత్యా నివృత్తిగాంచిన తీర్థంబని సూతుడు బలరామునకు బ్రహ్మహత్య యెట్లు సంభవించె నావృత్తాంతంబు వినుపింపుమనిన మునులారా కురుపాండవులకు యుద్ధసన్నద్ధంబైన సమయం
బున బలభద్రుండొకరిపక్షంబున బొందక మధ్యస్థుండయి యాఘోర
కార్యంబు కన్నుల జూడజాలక యాత్రాఫలంబున బయలుదేరి ప్రభాస
తీర్థంబునకుజేరెను.

అచ్చట దేవర్షి పితృగణంబులకు తృప్తిగావించి తదనంతరమున
సరస్వతీ పృథూదక బ్రహ్మతీర్థంబులు మొదలగు తీర్థంబుల యాత్రలు
నలిపి నైమిశారణ్యమునకు పోయి దీర్ఘసత్రంబుగావించుచున్న మునీంద్రు
లందరు ప్రత్యుత్థానాభి వందనంబులు స్తోత్రంబులు సేయుచు బహు
మానించిన సంతోషించియున్న తానసనంబుపై గూర్చుండి యున్నతి
గ్రీవుడై లేవకున్న సూతునింజూచి మహాక్రోధంబుతో కర్మనింద్యుడను

లోమహర్షుడగు నీసూతుడు నేనువచ్చిన లేవక మహాగర్వంబుతో నున్న వాడు వీడు మునులకన్న యెక్కువకాదుగదాయని క్రోధతామ్రాత్ముడై చేతులోనున్న కుశాగ్రంబుతో మొత్తిన శిరంబుభిన్నంబై సూతుడు మృతుడయ్యె.

అంతట ముసీంద్రులంద రాహాకారంబులు సేయుచు బలరామా నీవు సాహసాచ్చేపాంశా సంభూతుడవు మహాత్మునివ్రిధంబున ఘోరా కారంబుజేసితివిగాన బ్రహ్మహత్యా పరీతుడవైతివి దీనికి ప్రాయశ్చిత్తంబు నీకవశ్యంబని నిర్ణయించిన బలభద్రుండు చింతాక్రాంతుడై భూసురేంద్ర లారా దీనినిమ్మృతి మీరేవివరించి చెప్పదగుదురని ప్రార్థించిన బల రామా నీప్రభావంబులజూడ మృత్యుంజయ పరాక్రముడవుగాన నితని పునర్జీవితునిం గావింపుము నీబ్రహ్మహత్యమానుననిన సంకర్షణుడు నామాయాబలంబున బ్రతికింతునని పునర్జీవితుని గావించె.

అప్పుడు ముసీంద్రులు సంతసించిరి మునులకై జూచి బలరాముడు మరి మీకోరికేమనియడిగిన బలభద్రామేము సతతంబు యజ్ఞంబులు గావింపుచుండ నిల్వలుండను రాక్షసపుత్రుడు వల్కలుడనువాడు సర్వ కాలంబుల హోమసమయంబుల మూత్రపురీష రక్తనర్షంబులు గురి పించుచు యజ్ఞంబులు పాడుజేయు మరివాడొనర్చకజేయుడుగాని బాధ తీర్చితినేని మేమునుఖంతుము మనోభీష్టసిద్ధి గలుగునని ప్రార్థించిన సర్వ కాలము కూడునంత కక్కడనిలిపించియుండి పర్వసమయంబున బ్రాహ్మ ణోత్తములు హోమారంభముచేయుచున్న సమయంబున నారాక్షసుడు నీలబర్వతంబు భంగి మహాకాయుండును కరాళదంష్ట్రుండును వికృతా కారుడును రక్తాక్షుడు నూర్ధ్వ కేశుడనై వచ్చి యజ్ఞాగారంబుల పవిత్రం బులు సేయుచుండెను. అదిజూచి మునులసిరంబుల దలంచి సన్నిహితంబు లగుటయు మునులంబుచే నొకపెట్టుబెట్టిన భిన్నశిరస్కుడై నేలగూలి ప్రాణంబులువిడిచె మునులత్యానందంబు నొందిరి. తదుపరి బలరాముండు

మునీంద్రులారా నాకెయ్యది కర్తవ్యంబు జెప్పండని రామా మరియింక నెయ్యది కర్తవ్యంబని యడిగితివి గాన నొకసంవత్సరంబు సకలతీర్థ యాత్రా సమాప్తి జరిగించితివేని లోకంబు నీకుపకారంబగు నీదోషంబు నిశ్శేషంబగు ననిన నంతోషించి కృష్ణాగ్రజుండు సర్వతీర్థంబులు గృంకు లాడి నిజ పురంబునకు బోవుచుండెను.

అంతట నాశరీరవాణి మోహాహిహేయ నీకు యాత్రా పూర్తి కాలేదు బ్రహ్మహత్య విశ్లేషంబుగాలేదని యొక ధ్వని వినవచ్చిన చింతాక్రాంతుడై మరలి నైమిశారణ్యమునకుబోయి మునీంద్రులకా సమాచారము వినిపించిన బలరామా నీవు గంధమాదనపర్వతంబున శేషాంశావిర్భూతుండగు లక్ష్మణునిచే నిర్మించబడిన తీర్థంబులోస్నానం బొనరించితివేని యాత్రా సంపూర్తిగలిగి దోషంబు నిశ్శేషంబగునని జెప్పిన బలరాముండు తక్షణంబున లక్ష్మణతీర్థంబునకుబోయి స్నానంబు జేసిన నాగాశవాణి బలభద్రా కృతార్థుండనై తివి నీపురంబునకు బొమ్మని వినవచ్చిన సంతోషించి ద్వారకానగరంబునకు బోయెను.

కావున లక్ష్మణతీర్థ మహాత్మ్యమిట్టి దక్కడ స్నానమాచరించి జటాతీర్థంబునకు బోవలయును.

జటాతీర్థ మహాత్మ్యము.

అది మహోత్తమతీర్థం బజ్ఞాననాశన సాధనం బవిద్యానాశన కారి బుద్ధి శుద్ధి ప్రదంబు భుక్తిముక్తిప్రదంబు మనశ్శుద్ధిని గోరినవారు మహాదర్భటంబులగు వేదాంతశాస్త్రంబులు జదివి తర్కములుజేసి క్రియా పర్యవశాపంబు నొందజాలరు జటాతీర్థంబులో స్నానమాత్రంబులో వరి శుద్ధులగుదురని జెప్పిన సూతా యాతీర్థంబున కంతమహాత్మ్యం బెట్లు గల్గెనను యడిగిన మునీంద్రులారా శ్రీరామచంద్రుండు చతుర్దన సంవత్స

రంబును జటాధారియై వనవాసంబుజేసి తపస్సుగావించి రావణవధా నంతరము జటామండలం బాతీర్థంబులో ప్రక్షాళనంబు జేసుటచే తపఃప్రభావ రూపాపూర్వఫలంబా సలిలంబులలో మేళనంబగుటచే దానికింత మహాత్మ్యంబు సిద్ధించినది.

వింటిరా మునులారా పుణ్యంబుల తారతమ్యంబులు వినిపించెద మష్టిసహస్ర వర్షంబులు జాహ్నవీనదిలో స్నానంబుజేసిన ఫలంబు దేవ గురుండగు బృహస్పతి సింహరాశి స్థితుడై న సమయంబున నొకదినంబు గోదావరిలో స్నానంబుజేసిన లభించునటువంటి గాదావరి పుష్కరినీ స్నానంబులు పదివేలు గావించిన ఫలంబు గోమతీనదిలో నొకసంవత్స రంబు స్నానంబుజేసిన ఫలించు నన్ని మహాపుణ్యంబులు గంధమాదన పర్వతంబున జటాతీర్థ దర్శనమాత్రంబున లభించుస్నానంబుజేసినవారి కెంతపుణ్యముగలదో నేనెంచజాల నాత్రిమూర్తులకే తెలుసును.

పూర్వకాలంబున వరుణపుత్రుండగు భృగువె మనసుద్ధిగోరి తండ్రినడిగిన వరుణుండు వారుణికింజెప్పిన జ్ఞానంబు వినిపించెద వినుండు.

తదుక్తంస్కాందే॥ శ్లో॥ భృగుర్వై వారుణిః పూర్వం వరుణంపి తరంతదా।బుద్ధిశుద్ధిప్రదోషమయపృచ్ఛత్పావనంశుభం ॥

వరుణ॥ రామనేతౌ భృగోపుణ్యే గంధమాదనపర్వతే । స్నాన మాత్రాజ్జటాతీర్థేబుద్ధిశుద్ధిర్భవేద్ధ్రువం॥

ఇవ్విధంబున తండ్రి యాజ్ఞాప్రకారంబున భృగుడు జటాతీర్థంబు లోస్నానంబుజేసి బుద్ధిమంతుడయ్యె నొకనాడు శుకయోగీంద్రుండు జన కుండగు వేదవ్యాసమహాముని యాజ్ఞవలనస్నానంబాచరించి స్వస్వరూ ప్యంతజ్ఞానానంద భగితుండై నిర్మలుండయ్యె గావున జటాతీర్థమాహా జగణ్యంబునచ్చట స్నానంబుగావించి లక్ష్మీతీర్థంబునకు బోవలయు.

లక్ష్మీతీర్థ మహాత్మ్యము.

ఆతీర్థంబు మహాలక్ష్మీప్రదంబెట్టిదరిద్రులైన నెట్టికష్టజీవనులైన నాతీర్థంబులో స్నానంబుచేసినేని శ్రీమంతులగుదురు. ధర్మరాజు యా తీర్థంబులో స్నానంబుచేసి మహాప్రశస్త్యభిమృద్ధిగల్గి రాజసూయం బొనరించె రాజ్యభిమిక్తుండయ్యె శత్రునాశంబు గావించెనని జెప్పిన సూతా ధర్మరాజున కాతీర్థ మహాత్మ్యం బెవ్వరు జెప్పి రతండేరీతి స్నానంబుచేసె కథాక్రమంబు వినుపింపుమనిరి.

ఓమునీంద్రులారా ధర్మరాజాదులు ధృతరాష్ట్రనిచే బిలువబడి యింద్రప్రస్థంబులో నున్నయెడ శ్రీకృష్ణమూర్తి వారి దర్శనార్థంబై కొన్నిదినంబు లక్కడియున్న సమయంబులో నొకనాడు ధర్మరాజు కృష్ణమూర్తితో పుండరీకాక్షా దుర్యోధనుండు మహాభాగ్యం బనుభవించుచుండె మేమిరీతి శ్రమలనుభవించుచుంటిమి స్వామి కటాక్షంబుంచి మాకు సుఖోపాయంబుజెప్ప వానికంటె మాకు ధీనులెవరుగలరని ప్రార్థించిన వానుదేవుండు విచారించి యుధిష్ఠిరా గంధమాదన పర్వతంబు మీద లక్ష్మీతీర్థమని యున్నదనేనులాతీర్థంబులో స్నానంబుచేసి శ్రీమంతు లైరి గావున నీవు సహోదరసహితుండవై యచ్చటకరిగి కృతిస్నానుండ వైన నీకష్టంబుదీరును. నీకుశ్రేయస్సు యశస్సు సంభవించుననిజెప్పెను.

తత్క్షణంబున భ్రాతృసమేతుడై పోయి యాతీర్థంబులోస్నానంబు చేసిన పచ్చి దిగ్విజయంబుజేసి రాజసూయయాగంబొనరించి మహా స్ఫుతమైన భాగ్యంబును సుకీర్తినిబొందె వింటిరా మునీంద్రులారా ధర్మ రాజున కైశ్వర్యకారణం బాతీర్థస్నానంబు యెవరు స్నానంబాచరించిన లక్ష్మీవంతులగుటకు సందేహంబు లేదక్కడ స్నానంబుచేసి తదనంతరం బగ్నితీర్థంబునకు జోవలయు.

అగ్నితీర్థ మహాత్మ్యము.

ఇది మహాతీర్థంబు సర్వపాపహరణంబు పశ్చాదాది మహా పీడా నివారకంబు మునీంద్రులారా దానిమహాత్మ్యంబు నేను వర్ణించజాలననిన సూతా నీకుదెలిసినంత నట్లాతీర్థ మహాత్మ్యం వినుపించుమని వేడిన మునీంద్రులారా శ్రీరామచంద్రుండు రావణాసురునివధించి విభీషణునకా చంద్రతారార్కంబుగా ప్రభుత్వంబు సేయుకొరకు పట్టాభిషేకంబుచేసి సీతాలక్ష్మణ సహితుడై సముద్రతీరంబున సంచరించుచు సీతా మనో దానర్థ్యం బెటువలెనుండునో యిన్నిదినంబులు రాక్షసునింట నుండెనని మనస్సులో జిజ్ఞాసచేయుచు వచ్చుచున్న నగ్నిదేవుండు లక్ష్మీతీర్థంబునకు నమీపస్థలంబగు సముద్రంబులోనుంచి యాతామ్రలోచనుండును పీత వస్త్రుండును ధనుర్ధరుండును సప్తజిహ్వుండును మహా తేజస్సుచే దశ దిశాంతరాళంబులు వెలిగించుచు హనుమదంగదసుగ్రీవ విభీషణాదినమ రిస్తసైన్యంబును విన లీలామానుష విగ్రహుండగు శ్రీరామమూర్తితో నిట్లనియె.

ఓ రాఘవా ఈసీతా పతివ్రతప్రభావంబుచే నీవు రావణాసురుని జయించితి విదిసత్యంబు సత్యంబు పునస్సత్యంబీ సీతాదేవి సాక్షాల్ల క్ష్మీస్వయంశచే యుద్భవించినది పరశురామావతారకాలంబున ధరణి దేవియు నీయవతారంబున జానకీదేవియు కృష్ణావతారకాలంబున రుక్మిణీ దేవియు కాగలదు శ్రీమహావిష్ణుండవగునీవు లోకరక్షణార్థంబు దుష్ట శిక్షణార్థం బవతారములైన యెడల ననపాయినియగు లక్ష్మీదేవి సీతాది స్వరూపంబులతో నుదయించగలదని యగ్నిహోత్రుండు లోకంబులు విన ప్రత్యక్షంబుపాన బలికిన సమస్తజను లాశ్చర్యంబునొందిరి శ్రీరామ చంద్రునికి మనోనిర్మలంబయ్యె.

అప్పటినుంచి యగ్నితీర్థంబని విశ్రుతంబయ్యెననిజెప్పిన మాతా యాతీర్థంబులో యెవరు స్నానార్థరయిరని యడిగిన మునులారా పూర్వ

కాలంబున పాటలీపురంబని యొకపట్టణంబుగల దాపట్టణంబులో వసు మతుడను వైశ్యశిఖామణి గలడతనికి ముగ్గురుభార్యలు మహాపతివ్రతలు అతడు మహాధర్మాత్ముడు దానశీలుడు భాగ్యవంతు డతనికి పదుగురు కొడుకులు సుపుణ్యుడు పుణ్యవంతుడు చారువణ్యుడు మొదలగు తొమ్మండ్రు సుతులు బహుపుణ్యబుద్ధులు వ్యవహారదక్షులు సంసార రక్షణ దక్షులు సన్మార్గప్రవర్తులుగా నున్నారు.

పదియగునాడు చుప్పావుండనుపేరును వహించె బాల్యప్రభృతి బహుక్రూరకార్యంబులు సేయుచు పట్టణంబులోనున్న శిశువులరహస్యం బుగాబట్టి బలనశ్శౌరిణంబు సేయుచు నీటిలోపడద్రొబ్బు పంకంబులో ద్రొక్కు నడవిలో గొంతుబిసుకు సనేకవిధంబుల శిశుమారణంబగుటచే గ్రామంబుపాడయ్యె నీవార్త రాజవినిబాలవధచేయువాని పట్టితెమ్మని తలవరిప్రభుతల కత్యంతతీక్ష్ణంబై సె యాజ్ఞచేసె నెంతనెదకిన దొరక డంతట నొకదినంబున నైదుగురువైశ్యపుత్రుల నాటలపేరుబెట్టి తీసు కొని గ్రామంబునకు నతిదూరంబులోనున్న నొకకొలనులో జలక్రీడవినో దంబు జూపించి వంచి కంతదప్పుమగు రొంపిలోదించి తాను గ్రామంబు లోనికి జనుదెంచె.

అంతట నావైశ్యులు పిల్లలనెదకుచు పిలుచుచు ఘోషించుచు తిరిగితిరిగి యామడుగు సమీపంబునకుబోయి యాపిల్లల పేరుతోపిలిచిన ప్రతిధ్వనులిచ్చిన జాడతో మడుగులోనికిదిగి తృణశైవాలాది సంకులం బగు పంకంబులో రుంకుచు గ్రుంకుచున్న బాలులంగాంచి వెడలించి దేహప్రక్షాళనంబులుజేసి వేదదీర్చియడిగిన జరిగిన వృత్తాంతబంతయు చుప్పావుని చరిత్రంబంతయు వినుపించినవిని రాజుకొలువునకుబోయి జరి గిన వాస్తవంబెల్ల విన్నపించిరి రాజుచింతాశ్చర్యంబులచే విభ్రాంతుండై చుప్పావుని వానితండ్రి వసుమతుని పట్టితెప్పించి విమర్శింప విమర్శింప గ్రామంబులో మ్రగ్గిబొందినట్టి బాలులందరు వీనిచే మృతులగుట నిశ్చ

యంబై వానితండ్రిని బిలిచి నీకొమారునకేమి శిక్షకావలయునని యడి
గిన రాజోత్తమాధీడు బహుబాలభూదకుండు గావున శిరచ్ఛేదనంబున
కర్హుండిందుకు నందేహంబులేదని చెప్పెను.

అతని నిష్పక్షపాతవాక్యంబున కందరాశ్చర్యపడి రాజాయితను
వాస్తవప్రసంగంబుజేసెను గమగ నితనితనయుని గ్రామంబు వెడలగొట్ట
వలయుగాని శిరచ్ఛేదనంబు మానవలయునని పట్టణాశేషంబుపలికిన
రాజు వారిపలుకు మన్నించి తనదేశంబు దాటద్రోయించె. నాదుప్పా
పుండు దుఃఖించుచుబోయిపోయి గొప్పయరణ్యంబులో మునిమండవి
మండితంబగునగ్రహారంబులో భిక్షాజీవనంబుసేయుచు కొన్నిదివనంబుల
కుగ్రశవనుండను బ్రాహ్మణుని పిట్టిని పట్టుకొనిపోయి జలంబులముంచి
జంపిన నావిప్రుండు దుఃఖించి వోపాపాత్మా నీవిట్టి పాపకృత్యంబు జేసి
తివి గావున నీవును జలంబులో నుద్బంధమరణంబునొంది రౌరవాది
నరకవాసంబు లనుభవించి తదుపరి పిశాచరూపంబుతో నభక్ష్యా
భక్ష్యాది కార్యాకార్యంబులు జరిగించుచు ఘోరదుఃఖంబు లనుభ
వించుతుపని క్రూరంబగు శాపంబిచ్చెను.

ఆవిధంబున మృతుండయి పిశాచరూపంబులో బాధలనొందుచు
దేశదేశంబు లరణ్యంబులు పర్వతంబులు దిరుగుచు దైవఘటనంబున
నగస్త్యాశ్రమ సమీపంబున నోబ్రాహ్మణోత్తములారా నేను పాటలీపురం
బనుపట్టణంబులో పశుమంతుండను వైశ్యునికి దశమపుత్రుండ నేను
బాల్యప్రభృతియు నొసరించిన పాపంబు లివియు యుగ్రశ్రవనుండను
బ్రాహ్మణుని శాపంబుచే జలంబులో నుద్బంధమరణంబునొంది నరకంబు
లనుభవించి పిశాచంబునై యీరీతిదుఃఖంబు లనుభవించుచున్నాడ
మీరు తపస్సంపన్నులు వేదవేదాంతవేత్తలు మీచెంతకుశేరితిని నన్ను
రక్షించి నాపదవిమోక్షణంబు గావించితిరేని సుకించెద మీరుపేక్ష
చేయదురేని శిసుమారణకృత్యంబు నాకుసహజంబేకదా యని యివ్వి

ధంబున సామ బేదోపాయవాక్యంబులు బలుకుచు దిరుగుచునుండ నందులో కొందరు బ్రాహ్మణోత్తముల హస్తమహాముని పాలికిబోయి విన్న వృత్తాంతంబంతయు విన్నవించి.

అగస్త్యుండు కటాక్షించి తన ప్రియశిష్యుండగు సుతీక్షుమునిని బిలిచి మునీంద్రా నీవాపిశాచ నివృత్తికొరకతని నామంబుతో సంకల్పంబు జెప్పి గంధమాదనపర్వంబుమీద నగ్నితీర్థంబులో స్నానంబుజేసితివేని వానిపిశాచత్వంబుమానునని యాజ్ఞాపించిన విని యాజ్ఞశిరసాననుంచి సుతీక్ష్ణుండగ్నితీర్థంబునకుబోయి వానినామోద్దేశపూర్వకంబుగా సంకల్పంబుజెప్పి గంధమాదన పర్వతంబుమీద నగ్నితీర్థంబులో త్రిదినంబు స్నానంబుజేసిన వానిపిశాచత్వంబుమాని మహాసుందర రూపంబుతో విమానంబునెక్కి నగస్త్యునిగొనియాడుచు స్వర్గంబునకు నేగెనని చెప్పెను.

మునీంద్రులు విస్మయంబునొంది నీవెట్టి పుణ్యపురుషుండవెన్ని పురాణంబు లెఱుంగుదువు నీసాంగత్యంబున మేము కృతార్థులమైతిమని స్తుతియించి ముందుకథవినుపింపుమనిన మునులారా యగ్నితీర్థంబు స్నానంబుజేసి చక్రతీర్థంబునకు బోవలయును.

మునితీర్థమను చక్రతీర్థ మహాత్మ్యము.

అది మహాహ్లాదతంబగు తీర్థంబు పూర్వకాలంబున సూర్యునిక హస్తంబులు భిన్నంబులై స యాతీర్థంబులో స్నానంబుచేసి సంతమాత్రంబున సువర్ణపాణియయ్యెనని న సూతా యిది యద్భుతచరిత్రంబు మహామహాశ్చర్యకరంబు గావున నాతీర్థకథాక్రమంబునుం క్రమంబుగా వినుపించుమని కోరిన మునులారా పూర్వకాలంబున సహిర్బుధ్నుండను మహాముని గంధమాదన పర్వతంబుపై యొకఆశ్రమంబు గల్పించుకొని యొకతీర్థంబునిర్మించి నిశ్చలచిత్తుండై తపంబుసేయుచున్న మునితీర్థంబని వాడికగల్గి ప్రబలించియుండెను.

అట్లుండగా నహిర్బుధ్నుండను రుషీశ్వరునిమీదికి రాక్షసంఘంబు గూడివచ్చి మహోఘోరంబగు బాధనొనరించిన నవ్విప్రుండు సుదర్శన చక్రంబు నుద్దేశించి మహాస్తోత్రంబు చేసిన నాస్తోత్రంబునకు సంతసించి శ్రీవిష్ణుప్రేరితంబై చక్రంబుజనుదెంచి మహాక్రూరులగు రాక్షసుల చిన్నాభిన్నంబులుగావించి నాముని సంరక్షణచేసి యతని ప్రార్థనచే నాతీర్థంబులో నిల్చియుండుటచే దానికి చక్రతీర్థంబనిపేరు విఖ్యాతంబయ్యె.

నొక సమయంబున రాక్షసులు చెలరేగి దేవతలపై దండెత్తి స్వర్గంబు చిందరవందరజేసిన దేవతలు దీనులై బ్రహ్మపాలికేగి తమ బాధలు జెప్పుకున్న చతుర్ముఖుండు చింతించి యోమునులారా గంధ మాదన పర్వతంబుమీద మహేశ్వరయజ్ఞంబు ప్రారంభించి నిర్విఘ్నము పరి సమాప్తినెరవేర్చితిరేని రాక్షస హితంబగుననిజెప్పిన బ్రహ్మయజ్ఞప్రకా రంబు దేవతలుబృహస్పతినిం బురస్కరించుకొని గంధమాదన పర్వతం బునకేగి మహేశ్వరదేవదారకంబగు యజ్ఞంబునకు సంకల్పంబుచేసి బ్రహ్మకడకుబోయి రాక్షసులు విఘ్నంబుజేయని స్థలంబేర్పరించమని యడిగిన గంధమాదన పర్వతంబుమీద చక్రతీర్థసమీపంబున ప్రారం భంబుసేయుచుండు నిర్విఘ్నంబుగాజన్నించు జరుగు నొకవేళబాధించిన చక్రతీర్థంబులోనున్న సుదర్శనంబును ప్రార్థించను రాక్షసనాశనంబు జేయునానెను.

అక్కడపోయి యహిర్బుధ్న్యనమస్కరించి యాయనయాజ్ఞ గైకొని తదాశ్రమసమీపంబున యజ్ఞవాటంబుగల్పించి దేవతలు మును లందరు గుంపులైనిలిచిరి. బృహస్పతి హేతయయ్యెజయంతుండు మైత్రా వరుణుండయ్యె మరియునత్యము వసువచ్చావాకుండయ్యె పరాశరుండు గ్రావస్తోతయయ్యె నిషావద్రుండ ధ్వర్యుండయ్యె విశ్వామిత్రుండు ప్రతి ప్రస్థాతయయ్యె వరుణుండు నేష్టయు మహేశ్వరుండు ద్గాతయుసవిత బ్రహ్మయు వశిష్ఠుండు బ్రాహ్మణాచ్ఛంసియు శునశ్శేపుండాగ్నీంద్రుం

డును పాపకుండు బుతయు వాయువుద్దాతయు ముచుండుబస్థాతయు నగ స్త్యుండు ప్రహాగర్తయు మధుశ్యేందుండు నుబ్రహ్మాణ్యుండును ఈవిధం బున నేర్పడిరింద్రుండు యజమానుండయ్యె వ్యాసవుత్రుండగు సుకృండు ప్రదట్టయయ్యె. నివ్విధమాహేశ్వరయజ్ఞంబు నిర్వర్తింప సుదర్శన భయంబుచే రాక్షసులు రావెరచిరి. యజ్ఞంబు నిర్విఘ్నం పరిసమాప్తి యయ్యె పూతాశనుండు హవిర్భక్షణంబు గావించుచుండె నధ్వర్యుండు కర్మజాకంబుగావించి మింత్రపూతంబగు వురోడాశంబు హోమంబు గావించి పూతశేషంబు విభజించి హోమాత్మమఖ్యులగు రుత్విక్కుల కొనంగ.

అంత నవితయత్యుగ్రతేజంబును పాత్రనామకంబగు పురోడా శంబు హస్తంబుల గ్రహించిన స్మృష్టమాత్రంబున కిరంబులు భిన్నంబు లయ్యెను. సూర్యుండు విషణ్ణుండై రుత్విక్కులకై జూచి యోరుత్విక్కు లారా యీపురోడాశంబు మదర్థా పాణీకవంబు జేసెననిజెప్పిన రుత్వి క్కులు చింతబడి దోచకయుండ నష్టాపక్రుండో మనులారా నేను జీవించియుండ మీకు విచారంబేల నేనొకయుపాయంబు జెప్పెద రుుడ వకుండుననిజెప్పివింటిరా నాయెదుట నూరుకోట్లమంది బ్రహ్మాలుపుట్టిరి జచ్చిరి. నేను జూచుచుంటి గావున నేననేకంబులు జూచినవాడ పూర్వ కాలంబున లోకేశ్వరుండును బ్రహ్మవేళ శ్వామలావురంబున షారి హరుండను వివ్రుండచ్చటనుండి యొకదినంబున మహారణ్యంబులో సంచరించుచుండ నొకవ్యాధుండు గురివేయుచుండ నతనిపాదంబులకు తగిలి ఖండంబులయ్యె.

అప్పుడు మునులందరు విచారించుచు గంధమాదన పర్వతంబు మీద మునితీర్థంబున్న దందులో స్నానంబుజేయించిన పాదంబులు ఎచ్చినన యతని యాతీర్థంబుదరికి తీసుకొనిపోయి నాతీరోదకంబులదే స్నానంబుచేయించిన పాదంబులెవ్వటట్ల నంధానంబులయ్యె గావున

సవిత్రదేవున కాతీర్థంబులోచేరిన యుదకంబుదెచ్చి చేతులపై చల్లిన వున ద్భవంబులౌనని జెప్పిన తత్ప్రకారంబుజేసిరి సవితకుహస్తంబులునచ్చి గావున నీచక్రతీర్థప్రభావం బిట్టిదక్కడ స్నానంబాచరించి తదుపరి శివ తీర్థంబునకు బోవలయును.

శివతీర్థ మహాత్మ్యము.

అదిమహోత్తమంబగు తీర్థంబు పూర్వకాలంబున కాలభైరవు నకు బ్రహ్మహత్యా నివృత్తియిచ్చిన తీర్థంబనిచెప్పిన యావృత్తాంతం బునం క్రమంబుగాజెప్పుమని యడిగిన మునులారా పూర్వకాలంబున బ్రహ్మ విష్ణులిద్దరును అహంజగత్కర్తా అహమేవజగత్కర్తాయనుచు పరస్పరకలహంబు జరిగి యిద్దరు మహారంబగు మాటలు జరిగించు చున్న సమయంబులో సమస్తదేవర్షి సమూహంబు ముందర చతు శ్వేదంబులు మూర్తివంతంబులైన నిల్చి బ్రహ్మ విష్ణులు వీరునుండ వీరిద్దరు యీలోకంబులకు కర్తలుగారు పరాత్పరుండగు సాగరుండు యేలోకంబులకు కర్మస్థావరజంగమాత్మకంబగు నీలోకంబంతయు తన్మా యామోహితంబై ప్రవర్తించు.

మరియు నాశివుండు సర్వనిర్వాణ వంద్యుండు దంభానహితుండు సత్యశుమాది సుభలక్షణలక్షితులగు సృష్టియు పాలకుండుమహార్తయు త్రిలోకాధీశ్వరుండయి వెలయుచుండు ననుచు వేదంబులు వక్కాణించి పలికిన విధియు విష్ణుండును యీశివుండు పార్వతీ లోలుండయి శరీర ధారియై ప్రమధులంగూడి సంచరించుచున్నవాడు సర్వరంగ వివర్జితుం డగు పరబ్రహ్మం బెట్లగునని యాక్షేపించి రీందు మీదస్వరూపంబగు ప్రణవంబు చిద్రూపంబై మేఘగంభీర వచనంబుల తపోబ్రహ్మవిష్ణు సదాశివుండు పార్వతీ సహితుండని వచించితిరి.

అతండాత్మశక్తి స్వరూపిణియగు పార్వతిం గూడుట యుక్తంబు గాదా శంకరుండు స్వప్రకాశుండు నిరంజనుండు విశ్వాతిశాయి మహాదేవుండు ప్రపంచంబంతటకు బహిరంతరవ్యాపుండయి సర్వాంతర్యామియు సకలతంత్ర స్వతంత్రుండు సర్వశక్తి చిదాభాసకుండయి వెలుగొందుచు నోచతుర్ముఖా నిన్ను జగత్సృష్టికొరకు రజోగుణంబుచే సృజించెనో మాధవా నిన్ను సత్వగుణంబుచే లోకరక్షణార్థంబై సృజియించె. తమోగుణంబుచే రుద్రునింగల్పించి భగవత్సంహారంబు జేయుచుండె. నా దేవుండే సర్వస్వతంత్రుండనుగాని చూచిరి స్వయంకర్తలుగాను నావిశ్వాధీనుండగు విశ్వపతినిలస స్వతంత్రుండుగాక సదానందభూతయైన పరాశక్తి యగు పార్వతీ యాగిరిపుత్రిక యని నిచింపబడును.

కాన సదాశివుండు విశ్వపతియనియు స్వతంత్రుండనియుసకలదేవ వందనీయుండనియు జెబుసుకొనవలెను మీరు కర్తలుగారు శివునికంటె కర్తలుగారు సములుగాను నాపితబ్రహ్మాబుకే మీరయ్యవర్తులని వచించిన ప్రణవవాక్యంబు విని బ్రహ్మనిష్ణులు మాయామోహితులై శంభుండే కర్తయని యెదుగండాలకి సహంకరించుచు చతురాననుండు దుర్భుతిదర్శనుండై తపోబల విస్ఫులింగంబై యనంతాదిత్య సంకాశంబయి ప్రకాశించుచు పంచమ శిరంబు జూపించి సమస్తదిగంతరాళంబులు తన కోపాగ్నిచే దహించు బడబాగ్నిబోలి ప్రజరిల్లుచు నోసీలలోహితా నిను నెరుంగుదు.

పూర్వకాలంబున మదీయలమిటంబున నుద్భవించినాడవు నా పుత్రుండవు శిష్టనామాండవనుచు గర్వించి బలికినవిని మహేశ్వరుండు కాలభైరవుండను నొకభటునిబంపి నతడు శూలటంకాయుధధారియై బ్రహ్మపైకురికి తపోయుక్తంబతిసుభ్రంబగు ననిన నాశిరంబతిరోషంబున ధ్వంచుటచే చతురాననుండు మృతిబొందిన మహాదేవ ప్రసాదంబుకే వున్నతుండగుచు వాసుకిప్రభృతి సర్వభూషణ భూషితుండును పార్వతీ

సహితుండునునగు మహేసునింజూచి యోశశాంక భూషణా శరణాంగద రక్తకా నాతప్తసహించి మన్నించవలయునని యనేకవిధంబుల స్తోత్రం బులుగావించి నమస్కరించిన సోమూర్ధశేఖరుండా బ్రహ్మనోదార్చి శిరో హర్తయగు కాలభైరవుంజూచి యోయిభైరవా బ్రహ్మశిరఃఖండనంబు జేయుటచే లోకానుగ్రహార్థంబు బ్రహ్మకపాలధారివై భిక్షాశివై దిరిగి యొకసంవత్సరంబునను బ్రహ్మహత్యా నివృత్తినొందుమని యానతిచ్చెను.

అంత కాలకంఠుండు భైరవుంజూచినిట్లనియె ఓభైరవా నీకపా లంబుగొని భిక్షాటనంబు గావింపుచు నొకసంవత్సరంబుల తీర్థంబుల స్నానంబుగావించి తేరణాసింజేరితిరేని యీబ్రహ్మహత్య చతుర్థాంశ శేషంబగు పిమ్మట దక్షిణ సముద్రతీరంబునందు గంధమాదనంబున సర్వ లోకోపకారార్థంబయి నాచేచేయబడిన తీర్థంబొండు గలదది శివ నామంబుచేవెలయు నీవందు నియమకుండవై స్నానంబొనర్పుము దాని వలన బ్రహ్మ హత్య నిశ్శేషంబుగా నశించునని యాజ్ఞాపించి శివుండు కైలాసంబునకు బోయెను.

అంత భైరవుండా హత్యంబు లియ్యకొని కపాలధారియై భిక్షా టనంబునేయుచు బ్రహ్మహత్యంగూడి దేవదానవ యక్షాదిలోకంబులం జరిగించుచు సర్వతీర్థంబుల సేవింపుచు కాశికింబోయిన బ్రహ్మహత్యపాదా వశేషయయ్యె నంతభైరవుండు చతుర్థాంశశేషితయగు నాబ్రహ్మహత్యం గూడి శంకరాజ్ఞచే గంధమాదనంబుజేరి యందు శివతీర్థంబున స్నానం బొనర్చి తన్మహిమాతిశయంబు భయంకరంబగు బ్రహ్మహత్యనిశ్శేషంబు గానవించె నంతయీశ్వరుండు సన్నిహితుండై వోభైరవా నీబ్రహ్మ హత్యనశించె నింకనీవిందుండి కాశికింజని యందొకచోట కపాలనంబున స్థాపించిరమ్మని యాజ్ఞాపించి యంతచనుండయ్యె నంతభైరవుండందుండి గడలి వారణాగ్నభోము యీశ్వరోక్తప్రకారంబైన కపాలస్థాపనంబొనర్చె.

ఆ బ్రహ్మహత్యను నిజాంశా శంభవుండగు కాలభైరవునివెంట నంటించె.

ఓభైరవా నీవు వారణాశికినిబోయిన నిదివదలుననిజెప్పి వార ణాశిలో వ్యాఘ్రేశ్వర దోషంబువదలి పిమ్మట గంధమాదన పర్వతంబు మీద శంఖతీర్థంబని మాచే నిర్మింపబడియున్న తీర్థంబులో స్నానంబు జేసితివేని నిశ్శేషంబగునని జెప్పిన కాలభైరవుండావిధంబున గృహ్మారి శివ తీర్థంబులో స్నానంబుచేసిన మహాఘోరంబగు బ్రహ్మహత్య నిశ్శేషంబు నొందె. నాకపాలం బచ్చట స్థాపించె గాన దానికి కపాలతీర్థంబనిగూడా నామంబు విశ్రుతంబయ్యె మునీంద్రులారా యక్కడ స్నానంబు లాచ రించి తదుపరి శంఖతీర్థంబునకు పోవలయు.

శంఖతీర్థ మహాత్మ్యము.

అశంఖతీర్థంబులో స్నానంబుజేసినవారికి కృతఘ్నదోష పరిహారా దులనేకంబులు గలిగెనని సూతా దానివృత్తాంతంబు సమగ్రంబుగా జెప్పుమని యడిగిన మునులారా వినుండు పూర్వకాలంబున శకుండను మహాముని తన నామంబుచే నాతీర్థంబు గల్పించుటవలన నాతీర్థంబునకు శంఖతీర్థంబని వాడికగల్గె.

మరియు నాతీర్థప్రభావంబు గనుకొని వత్సనాభుండును రుషీశ్వరు డచ్చట నిశ్చలుండై నానేక వర్షములు తపంబుజేసిన నతనిపై పుట్టలు బెట్టియుండె నదిజూచి యింద్రుండు తపోభంగంబు గావింపవలయునని ననామేఘంబుల నొక్కమారువదలి వర్షింపుమనిన సప్తదివసంబులహోరా రాత్రంబులు వర్షించె.

అంతట ధర్మడను నొకముని వత్సనాభునికి తపోభంగంబుగా కూడదని తాను విషన్నుడైయుండై నతని కడ్డంబునిలిచి రానిచ్చుకాక

తుండనొనె అంతట నామునిసంకుల వర్షసందష్టంబుజే మేల్కొని కను విచ్చిచూచిన లోకంబంతయు జలప్లినంబై యుండె.

తనసమీపంబున మహిషస్వరూపంబుతో నిలిచియున్న ధర్మ డనుమునినిజూచి మహిషస్వరూపంబై న యీతిర్యగ్యోని జంతువయ్యును నింత ధర్మంబాచరించి నన్నురక్షించెనని చిత్తంబులో దలచుకొని యీ మహిషంబు చిరకాలంబు జీవించుననిమనసులో దీవించి తపంబొనరింప మరియొకస్థలంబునకుబోయి మలంబులో బహుచింతనొంది మహావర్షం బులోనున్న నన్ను బోధనొందకుండ రక్షించినమహిషంబునకు ప్రత్యు ప్రకృతినగావింపనిమూఢుడ మూఢుండ కృతఘ్నుండ నాకురుష్యలోకంబు డెప్లుగలుననడు బహుచింతనొంది యెవ్వరికైన ప్రాయశ్చిత్తంబు దొరు కునుగాని కృతఘ్నునికి నిష్కృతి దొరకదుగాన మృతిబొందుటమేలని మేరుపర్వతశిఖరంబెక్కి భూమిపై బడ నుద్యోగించెను.

అంత మహిషస్వరూపుడగు ధర్ముడో వోపుణ్యాత్మా ప్రాణ ఘాతచే దోషంబుగలుగునుగాన మానుమనిన వత్సనాభుండతనితో నోమహాత్మానే మూఢుండ మూర్ఖుండ దురాత్ముండ నుపకారంబు చేసినవారికి ప్రత్యుపకారంబు చేయని పాపాత్ముని దేహంబు గాల్చుటే మేలుకృతఘ్నునికంటె దురాగతుడీ లోకంబులోనుండడుగాని శాస్త్రంబు వినుము.

శ్లో॥ కృతఘ్నతామహాదోషః కృతఘ్నో నాస్తినిష్కృతిః । కృత ఘ్నస్యసనైలోకాః కృతఘ్నస్యనిబాంధవాః కృతఘ్నానరకంమాంతియేవ విశ్వాసఘాతినః॥

అని నున్నది గనుక నెవరికైనా ప్రాయశ్చిత్తంబు లుండునుగాని విశ్వాసఘాతకునికి కృతఘ్నునికి ప్రాయశ్చిత్తంబు దొరకదుగావున తల్లి

దంత్రుల బోషించనివాఁడు గురుదక్షిణసమర్పించనివాఁడు కృతఘ్నుఁడు చచ్చుఁబెమంచినని యమ్మునీంద్రు డాత్మప్రాణంబుల తృణసమంబులుగా దలంచి మేరుపర్వతంబెక్కి యందుండి భూమింబడుట కుద్యుక్తుండైన ధర్మ్మండు మహిషరూపంబు విడచి నిజాకారంబునొంది యీవత్సనాభునితో నిటనియె.

ఓముసీంద్రా నీవు బహుకాలంబు జీవించుము నీబుద్ధికింబరితుష్టిహృదయుండనై తిని ధర్మ్మంబున నీకు సమానుండులేమి నిక్కువంబు నీకృతఘ్నులకు నిష్కృతియాత్మ వరిత్యాగంబుగా దోకయుపాయంబు వచించెద వినుము గంధమాదనంబున శంఖతీర్థంబను నొకతీర్థంబుగల దందు స్నానంబొనరించిన కృతఘ్నుండొసి విగతపాపుండవై చిత్తశుద్ధియు విజ్ఞానంబునుంగల్గి శాశ్వతంబగు పదంబునొందెదవు నేధర్మ్మండ నీవచనంబు నిక్కువంబనిన యీముసీంద్రుండు శంఖతీర్థస్నానాభిలాషియై గంధమాదనకుంబోయి శంఖతీర్థంబునం దవగాహనంబొనర్చి విగతపాపుండై మనోస్థైర్యంబునొంది కొంతకాలంబునకు బ్రహ్మత్వంబునొందె ఓ ముసీంద్రులారా శంఖతీర్థప్రభావంబువచించితి అందుస్నానంబొనర్చిన కృతఘ్నుండైన పాపవిముక్తుండగు మరియు మాతృ పితృ గురుద్రోహులు మొదలగు పాపాత్ములైన నాతీర్థస్నానంబునం బరిశుద్ధులగుదురు. లోకంబున మాతృ పితృ భరణం బొనర్పక గురుదక్షిణ యొసంగక కృతఘ్నుతంబొందు నరునకు మరణంబుదప్ప నిష్కృతి గల్గనేరదు.

ఓ వత్సనాభా గంధమాదన పర్వతంబుమీద శంఖతీర్థంబుగలదది మహోత్తమ తీర్థంబను దానిలోస్నానంబుచేసి కృతార్థుడవై రమ్మనిన నాప్రకారంబు జరిగించి పవిత్రుండయ్యె గనుక నక్కడ స్నానం బాచరించి తదుపరి యమునా గంగా గయాతీర్థంబులకు బోవలయును.

యమునా గంగా గయాతీర్థత్రయ మహాత్మ్యము.

ఆమహాతీర్థంబు జ్ఞానస్రుతి రైక్వ మహాముసివల్ల జ్ఞానసిద్ధుండ యెయ్యెనని సూతా దాని కథావిస్తారంబు మాకు జెప్పుమనివేడి యడిగిన మునీంద్రులారా పూర్వకాలంబున రైక్వుండను మహాముని గంధమాదన పర్వతంబుమీద బహుకాలంబు తపంబొనరించి తపోమహాత్మ్యంబున దీర్ఘాయుష్మంతుడయ్యె.

అతనికి జన్మంబు మొదలుకొని పంగుత్వంబుచేనడువజాలక శకటంబుపై కూర్చుండి తిరుగుటచే మునులందరు సంయుగ్వుండను నామంబుచే పిలుతురు నామునీంద్రుండు సంపూర్ణజ్ఞానియై గ్రీష్మకాలంబులో పంచాగ్ని మధ్యంబున వర్షాకాలంబులో జలాశయంబున తపస్సుగావించుచుండ నతనిశరీరంబు కృశించి యంతకంతకు కండూనహీనుండై పామరోగబాధచే నసగా దురదగజ్జిచే బాధపడుచుండి బలహీనుడై కాలుమిచేకరలలేక తపస్సునొదలక దీక్షతోనుండి యొకదినంబున యమునా గంగ గయాతీర్థంబుల స్నానంబులు జేసిన నివాపరంబులకు సుఖంబును పుణ్యంబును గలిగి రోగ పీడలు మానునని మనసులోదలచుచు పంగు శకటంబుమీద దూరగమనంబునే నేనుచేతునని దుఃఖాక్రాంతుడై యుండె.

మంచిది నాతపఃప్రభావంబున నాతీర్థత్రయంబు నాహ్వానంబు జేసెదనని శంకల్పంబుసేయు నాచమనంబుచేసి మనోదార్ఢ్యంబున నిశ్చలధ్యానంబుజేయుచున్న నానదీత్రితయంబున భూమిపాటనంబు చేసుకొని యామునినన్నిధినిల్చి యోమునీంద్రా నీమనోవాంఛాసిద్ధి కొరకేతెంచితిముందు మార్గంబుజెల్పుమన్న కనువిచ్చిచూచి పూజించి యోపుణ్యనదులారా నాకోరికదీర్చితికేని మీరు ముగ్గిరీ గంధమాదన పర్వతంబుమీద నివసించియుండవలెను. మీరుభూమిభేదించి వెడలినస్థలంబులు మీమీపేరట తీర్థరూపంబులై సర్వకాలంబు జెల్లవలెను. మీయందు

స్నానంబులు జేసినవారికి సుజాన సంపత్తిగలుగవలయు ననుచు కోరి యాతీర్థంబు సమీపంబున తపంబుగావించుచుండె.

నాకాలంబులో పుత్రుండను రాజునకు పుత్రుండగు జానశ్రుతి యను రాజేంద్రుడు బహుదానశీలుండై యున్న ప్రభావంబున సర్థుల తృప్తినొందించుచు పట్టణంబు పల్లెలు గ్రామంబుల నగరంబుల కోటంబుల ఖర్వంబులు ఘోషంబులు [illegible] సమీపంబగు వినోదంబు ప్రతిమార్గంబున సంపూర్ణంబుగా నిలిపి మార్గస్థులు మొదలగు సర్వజనంబుల వేడి వేడి భోజనంబులు పెట్టుచుండె నాతనికీర్తి భూమినుండి దిక్కుల పిక్కటిల్లియుండె నిట్లురాజు మహాధర్మాత్ముండై సకల దానంబులుజేయుచు నొకనాటిరాత్రి సౌధంబుమీద చల్లగాలికి కూర్చున్నయెడ హంసలు గుంపులై పోవుచు నామేడమీద దిగి మరలిపోయ్యెడి సమయంబున నొక హంస హంసరాజుతో నిట్లనియె.

హంసశ్రేష్ఠమా యీపట్టణంబులో పుత్రునికుమారుండగు జ్ఞానశ్రుతియనెడి రాజోత్తముండు బహుధన్యుండు పుణ్యుం డన్నదానపరుండతని దర్శింపకపోవుటుచితంబేనా యనిన నోహంస యారాజును మహాస్తోత్రంబుజేసెదవు చిత్రంబు గుడ్డిగవ్వ వరహాయగునా యతనిదానంబెంత యతనిగుణంబెంత నతనిలెక్కయేమి రైక్వుండను బ్రాహ్మణుండు జన్మజపంగుండు లేవలేడు మహాతపోబలాధికుండు బహునిష్ఠాగరిష్ఠుండతని పుణ్యంబెవ్వరెంచగలరతని యతిశయంబు నాలక్ష్యంబులో రాదనియను కొనుచు నాకాశమార్గంబున సత్యలోకంబునకు పోయెను.

అంతనారాజువిని బహుచింతాక్రాంతుండై నేనింతచేసిన పేరు లేదయ్యె. ఒకపక్షిచే నిరాకరించబడితినని యారాత్రినిద్రలేక గుందుచు ప్రాతఃకాలంబునలేచి యొక సారథింబిలిచి యోసారథీ నీవతి జవసత్వ సంపన్నంబులగు నశ్వంబులుగట్టిన రథంబుపైనెక్కి యడవులు దుర్గంబులు

పర్వతంబులు మహారణ్యంబులు నదులు పట్టణంబులు గ్రామంబులు గోష్ఠంబులు మొదలగు స్థలంబులు వెదకి గాంచి భూమి గృమ్మరించి వైకుండుండను ముసీంద్రుని సెలవుగని రమ్మని బంపిన నాసూయగు వెదకి వెదకి నెంమనంగానక చింతనొంది నక్షిణసముద్రతీరంబులో గంధమాదన పర్వతంబుమీద యమునా గంగా గయాతీర్థంబుల సమీపంబున బండి క్రింద గూర్చున్న పంగుడగు వైకుండుని జూచెను.

అదివరకు తానువిన్న లక్షణంబు లతనియందుండుటచే నితడె వైకుండుడని నిశ్చయించుకొని సన్నిధినిజేరి శకటంబు క్రిందగూర్చున్న ముసీంద్రునితో యోతపోధనా నీపేరువినగోరెదనని యడిగిన నాపేరు వైకుండు శకటంబుపై నెక్కిదిగుటచే కొందరు మునులు సంయుగ్వండని వాడుదురని చెప్పిన యతని బ్రహ్మజ్ఞాననిష్టకు సంతోషించిమ్రొక్కి సమీపంబులో గూర్చుండి యనేకవిధంబుల ద్రవ్యాశాంప్రంగంబులు జేసిన నతని మనస్సు ద్రవ్యాపేక్షయందు నిరాశనొందిన విధంబుగాంచి యాశ్చర్యంబునొందుచు గానశ్రుతి సమీపంబునకు పోయెను.

రాజేంద్రా గంధమాదనంబుమీద యమునా గంగా గయాతీర్థ సమీపంబున మీరుజెప్పిన ముసీంద్రునిజూచి వచ్చితిననిజెప్పిన సంతోషించి గోగణంబును ధనసమూహంబును సర్వంబులు మొదలగు కట్నంబులుగొని యతని సన్నిధికిపోయి పండనంబులుసేయుచు ముసీంద్రా వీటిని స్వీకరించి నాకునవైత జానానుభవ మార్గంబుజెప్పుమని వేడిన రాజా ఈద్రవ్యంబుయం దపేక్షగలిగినవాడు నీకుపదేశంబు సేయతగడు ధనాశావరునకు జ్ఞానసిద్ధి కలుగనేరదు తానేజ్ఞానసిద్ధి లేనివాడొరులకు జ్ఞానోపదేశం బెట్లుజేయు.

స్వయంతీర్థఃవరాఁ తారయతి॥ యనుస్మృతికివిరుద్ధంబగు జ్ఞానోపదేశం బొరులుజేయ నిమిత్తంబులేదు. ప్రారబ్ధ తీయంబైన కోరికలుడు

గును. కోరికలుడిగి నిరాశుండయిన మనో నిశ్చయంబు గలుగును. మనోనిశ్చయంబున సువర్ణంబు లోష్ఠసమానంబై దోచునప్పుడు సన్మార్గ ప్రవర్తంబుగలుగు నప్పుడేపరిశుద్ధుండయి జ్ఞానప్రవర్తకుండయి శ్రవణమ ననిధిధ్యాసలవలన భక్తిజ్ఞానవై రాగ్య సిద్ధుండగు నతడేజ్ఞాని యై వ తనిష్ఠుండు నీవె జ్ఞానంబుకోరితివేని యీతీర్థత్రయంబులో స్నానం బొన రింపుము పరిశుద్ధుండ వగుదువని సంకల్ప పూర్వకంబుగా స్నానం జేయించి నిష్కల్మషుండగుటంజూచి జ్ఞానమార్గంబుజూపె నారాజుప దేశంబునొంది కృతార్థుండయ్యె మునీంద్రులారా యాతీర్థత్రయ మహా త్మ్యంబద్భుతంబు వింటిరిగదా యక్కడ స్నానాది క్రియలుజరిగించి కోటితీర్థంబునకు బోవలయు.

కోటితీర్థ మహాత్మ్యము.

అది మహాపుణ్యతీరంబగుతీర్థంబు శ్రీరామచంద్రుండు రావణ వినాశంబొనరించి బ్రహ్మహత్యా నివృత్తికొరకై రామేశ్వర లింగస్థాప నంబుగావించి తల్లింగాభిషేకంబుకొరకు జలంబుకై వెదకి దొరకకరామ భద్రుండు తనధన్వుకోటిచే భూమిద్రవ్వి నలిలోద్గమంబుగావించె గాన దానికి ధనుఃకోటియను నామంబు సార్థకంబయ్యె.

నాతీర్థంబులో రఘునాయకుండు ప్రథమస్నానంబొచరించి యా యుదకంబుచే రామనాథస్వామికి యభిషేకంబుజేసె మరియు ద్వాపరాం తంబున శ్రీకృష్ణమూర్తి తన మేనమామయగు కంసునివధించి మాతుల హత్యా నివృత్తికొరకు బ్రాహ్మణులవేడిన హేశ్రీకృష్ణా దేవదేవో త్తమా దేవకీవసుదేవులకిచ్చిన వరమునాఫల్యంబుకొరకు భూభారహరణార్థంబై బ్రహ్మచే ప్రార్థితుండవై దుష్టనిగ్రహ శిష్టప్రతిపాలనంబుకై యీలోకం బులో నవతరించిన పరమాత్ముడవు నీకు దోషంబులెక్కడివి సకలదోష

బులు భవద్దర్శనంబున దుగ్ధశనొందినై నను లోకానుగ్రహసంగ్రహార్థంబై ధర్మస్థాపకుండవయిన నీవుచరించిన లోకంబునడుచు.

కావున దక్షిణసముద్రతీరంబులో గంధమాదన పర్వతంబుపై శ్రీరామచంద్రుండు తనధనుష్కోటిచే స్వహస్తంబులనిర్మించి పవనవగాహనంబుజేసి రామేశ్వరలింగంబున కభిషేకం బొనరించి బ్రహ్మహత్యా నివృత్తినొందిన తీర్థంబు గావున మీరును నచ్చటికరిగి ధనుష్కోటిలో స్నానంబాచరించి రామలింగస్వామి కభిషేకంబుగావించితిరేని మాతుల వధజనిత పాపంబు దూరంబులగు మీమనోవాంఛితంబు లన్నియు సిద్ధించుననిజెప్పిన శ్రీకృష్ణభగవంతుం డచ్చటకరిగి సంకల్ప విధానంబుగా ధనుష్కోటిలో స్నానంబుగావించి రామనాథేశ్వరున కభిషేకంబుజేసి మాతులవధజనిత దురితంబుతో దూరంబయ్యె మునులారా ధనుష్కోటి తీర్థమహాత్మ్యంబింత గొప్పదిగావున నక్కడ స్నానంబుజేసి సాధ్యామృత తీర్థంబునకు బోవలయును.

సాధ్యామృత తీర్థమహాత్మ్యము.

అది మహోత్తమంబగు తీర్థంబు పూర్వకాలంబున ఊర్వశీ పురూరవులకు శాపమోక్షంబిచ్చిన తీర్థంబౌతీర్థంబులో మనుష్యులస్థులు నెన్ని సంవత్సరంబులుండునో నన్నిసంవత్సరంబు లాతడు స్వర్గలోకంబులో క్రీడించగలడు. పూర్వకాలంబున ప్రజారక్షణ శీలుండు ధర్మాత్ముండు మహాపరాక్రమ శీలుండగు పురూరవుండు మిత్రావరుణ శాపంబున భాగ్యంబగు స్వర్గంబు విడిచి యూర్వశి భూమిపై చరించుచుండియొక యరణ్యంబులో కోకిల మధుర స్వరంబుగా వీణావాద్యంబు చేయుచుండెను.

పురూరవుండశరీరుండై నపరిత్యాలుత్సైన్యంబుతో వనవిహారంబుసేయుచు నాధ్వనివిని తత్సమీపంబునకుబోయి పలుకరించి నాకు

భార్యవు గావలయునని గోరిన రాజోత్తమా నేనొక సమయంబుగోరెద నేను ప్రత్రసమానంబుగా నీయురణద్వయంబును బెంచుచున్న దాన వీటికి భయంబు జెందకుండ రక్షింపనలయు. మఱియు నీవుమైథునకాలం బునదప్ప వీనన్ను ండవె నాకంటికి కనపడగూడదు నీయుచ్ఛిష్టంబు నాకొసగగూడదు. ఈప్రతిజ్ఞలు మూడును పాలించితివేని నీకు భార్యనై యభిమతంబులు దీర్తునని నతండియ్యకొని యా వ్రూచ్వేశ్యను తన యింటికి దోడ్కొనివచ్చి సరస్వతీతీరంబున చైత్యరథాది యుద్యాన వనంబుల యధేష్టసుఖంబు లనుభవింపుచుండెను.

అంత నరువదివేలనక్షత్రంబులు గడిచె నిన్ని దినములూర్వశిరాక పోవుట కేమిహేతువని దేవేంద్రుడడిగి విశ్వావసుండను గంధర్వునితో దానివెదకి దోడ్కొనిరమ్మని జెప్పిన నతడువెదక యున్నస్థలంబుగనుగొని యీరాజుకు దీనికి సాంగత్యమెఱుఁగుదునన్నరాదని యొకనాటి రాత్రి జీమూతబంధురమై వర్షప్రదమైయున్న సమయమున దాని పెంపుడు గొర్రియలబట్టి గొనిపోవుటకై యుద్యోగించిన నాగొర్రియలరువ నూర్వశి మేల్కని స్వతల్పగతుడగు రాజుతో కఠినమగు మాటలాడిన యతడు ధృతుడై నీరాత్రిచీకటిలో దిగంబరుడవై పోయిన గానుపింపదని తోందరజెంది కృపాణపాణియై పరుగెత్తి యాగంధర్వుల బారదోలి మంది రంబునకు వచ్చుచున్న మెరుపుదీప్తితో యారాజు దిగంబరుండై కన బడిన తక్షణంబున నూర్వశి యంతర్హితయై తన వివాసంబునకరిగె.

రాజు గొర్రియలవిడిపించుచు సంతోషించుచువచ్చి వెదకిన నూర్వశితల్పంబుపై లేదనిచింతనొందుచు గొర్రియలజూడ బోయిన నవియు గానరావయ్యె నంతట నాచక్రవర్తి విలపించుచు కఠినవనంబు లలో బయలుదేరి కురుక్షేత్రంబునకుపోయి యచ్చటకమల సంకీర్ణంబగు నొక తటాకసమీపంబున నల్గురుఅప్సరులతో విహరింపుచున్న నూర్వశిం గాంచి విలపించిన నోచక్రవర్తి నీవేల వెసరించెదవు నేనుగర్భవతియై

యున్నదాన నొక సంవత్సరంబుదాటిచ్చటికి విచ్చేయుము యొకరాత్రి నీమనోరథంబు దీర్చెదనని పలికిన నాయాడొకనాడు దాటించి మరల బోయిన రాజుంగాంచి యోన్మత్తులా యన్నుగోరెదవేని యీగంధర్వులం బ్రార్థింపుమనెను.

ఆగంధర్వులంజూచి యోదేవతలారా నేనీ యూర్వశింబాసి యుండజాలా నాకు దయచేయవలయుననియడిగిన నూర్వశి నీకు దొరక దీయగ్నిస్థాలిని యొసంగెదము. దీనినిగ్రహింపు మన్వల నూర్వశిదొరక గలదని యగ్నిస్థాలినిచ్చిన రాజు దీననవనుండై మూఢుని పోలిక దీని నేనేమి సేయుదునని యాస్థాలి నరణ్యమవ్యంబున దిగవిడిచి స్వపురంబు సకుబోయి యర్ధరాత్రివేళనే మూర్ఛుండనై యగ్నిస్థాలీవదలి వచ్చితినని తత్క్షణంబచ్చటికిపోయి యగ్నిస్థాలింగానక శమీగర్భంబగు యశ్వంబునుం గాంచి దాని నగ్నిస్థానంబుగా నెరింగి దీని పట్టణంబునకు గొనిపోయి నిరణిగావించి మదించి తదుత్పన్నాగ్నిచే యజ్ఞంబులొనరించి యూర్వ శిని బొందగలనని శమీగర్భయశ్వద్వయంబడెచ్చి యరణిగావించి యగ్నిని మథించి వేదచోదితంబులగు యజ్ఞంబులు గావించి గంధర్వలోకంబుజేరి యూర్వశిసహితుండై యనేకసౌఖ్యంబు లనుభవించుచుండె.

అంతనొకనాడు దేవేంద్రుని సభామంటపంబున రంభా ద్యప్సర స్సంఘంబులతో నాడుచువృత్తాభినయ సామర్థ్యంబు జూపుచు గర్వించి పురూరవుంజూచిన యతిడును విలాసంబుగా క్రీగంట దానిజూచె నాయిద్దరి యభిప్రాయంబులు గనుగొని నాట్యాచార్యుండగు తుంబు రుండు కోపించి దేవసభలో మీరు వ్యతిక్రమంబు గావించితిరి గాన మీకిద్దరికి వియోగంబుగా గలదని శాపంబొసంగె.

అంతట రాజేంద్రుండు దుఃఖాక్రాంతుడై పురుహూతుని శర ణంబువేడిన నింద్రుండు కరుణించి విచారించి స్వపాలా నీకొక యుపా

యంబుజెప్పెద గంధమాదనంబున యోగి బృందసేవ్యంబగు భుక్తిముక్తి ప్రదంబగు సకలపాప విమోచనంబగు సర్వ సర్వస్వ ప్రదంబగు సాధ్యామృతంబను తీర్థంబు గలదచ్చటికి నీవేగి స్నానంబు జేసితినేని నీశాప విమోక్షణంబగు నన్నర్గలోకనివాసంబునుంగలిగి మత్సన్నిధానంబులో సభామంటపప్రదేశంబున విహరించ గలవనిజెప్పిన ప్రీతమానసుండై భూవల్లభుండు తక్షణంబున నా గంధమాదనంబునకుబోయి సాధ్యామృత తీర్థంబులో సుస్నాంతుండై శాపవిముక్తుండయ్యె గాన నాతీర్థంబులో స్నానంబుగావించి సర్వతీర్థంబునకు బోవలయు.

సర్వతీర్థ మహాత్మ్యము.

ఈతీర్థంబులో స్నానంబు జేసినవారికి సకలతీర్థావగహన ఫలంబులును గాయత్రిపునశ్చరణచేసిన ఫలంబును చతుర్వేదపారాయణ ఫలంబును హరిహరపూజలొనర్చిన ఫలంబు నేకాదశి ప్రభృతివ్రత నియమోపవాసంబులనె ఫలంబులు సమకూరునో సర్వతీర్థస్నానంబున నంతఫలంబు సిద్ధించుననిన సూతా దానికి సర్వతీర్థంబని పేరు యేవిధంబున నచ్చెననియడిగిన మునీంద్రులారా పూర్వకాలంబున నుచరితుండను మునీంద్రుడు బుడిభృగువంశ సంభవుండు యమవియమోపేతుండై దక్షిణసముద్రతీరంబున గంధమాదనపర్వతంబుమీద దేవదేవుడగు శంకరు నుద్దేశించి తపంబుగావించుచు త్రికాలస్నానంబొనరించుచు నతిథులం బూజించుచు జలాహారుండయి వాయుభక్షణుండయి శీతోష్ణసుకదుఃఖంబులకోర్చి భస్మత్రిపుండ్రాంకితఫాల తల్పుండయి జాబాలోప నిషత్ప్రకారంబున రుద్రాక్షమాలికా ధారణంబు సేయుచు తపంబుగావించుచుండె.

అంత మహేశ్వరుండు కరుణాయత్తచిత్తుండై భూతసంఘసేవిధ తుండై జటామండల నుంతితుండై భస్మభానురశరీరుండై వామార్ధ జాని కోటిసూర్యప్రభా విభాత మహా తేజోవిరాజమానుడై శేష వాసుకి

ప్రభృతిమహానాగభూషణాలంకారుడై వృషభవాహనుడై యామునీంద్ర నెదుటనిలిచి యామునలికి లోచనింబు లొనగిన నాబ్రాహ్మణుండు మహానందపానిధావార హేమాన్నతమగ్నుండై లేచితంబగు సదాశివుని రూపంబు కన్నులనిండగాంచి స్తుతించెను.

ఓమహాదేవా నీవుబ్రహ్మాది సురసేవ్యుండవు త్రిపురనాశకుండవు యమనాశనకారివి కామారివి సంసారవైషమ్యుండవు భూతపాలకుండవు వుండవ్యయుండవు త్రిలోచనుండవు భక్తిరక్షణదీక్షితుండవు వ్యోమకేశుండవు కారుణ్యవిగ్రహుండవు నీలకంఠుండవు మహేశ్వరుండవు పరమానంద విగ్రహుండవు గంగాధీరుండవు శర్వుండవు కైలాసనాథుండవునిన్ను గొనియాడ నాతరంబె నన్నుంగాంచి కృపాళుండవై రక్షింపుమనియనేక విధంబులంబొగడిన నీలకంఠుండు ప్రీతుండై యిట్లనియె.

ఓమునీంద్రా నీతపంబునకు నేనునంతసించి నీయాశ్రమంబునకు వచ్చితి నీవేమి వరంబుగోరిననిత్తుననిన నోమహేశా పార్వతీశా నేను జరాపదీడనడను సర్వతీర్థంబులలో స్నానంబుసేయ కోరికగలిగియు బోవశక్తిజాలక నీపాదంబులుసేవించితి నాకోర్కెదీర్చవేయని బ్రాహ్మణుండు విలపించిన నోభూసురా వెరుపునకు వరప్రదాతనగు ననన్ను సేవించిన వారికి కొదవలుండవు నీమనోభీష్ట ప్రకాశంబు నీవునిర్మించిన యీతీర్థంబులో సర్వతీర్థంబులు సన్నిధించునట్లు వరంబిచ్చితిమి నీకు దేహానతంబుతో బనిలేదని యనుగ్రహించెను.

ఆమహాదేవుని ప్రసాదంబున గంగా గోదావరీ సోమతి యమునా కృష్ణా కావేర్యాది సర్వనదీవర్ధంబు లాతీర్థంబులో మిశ్రమంబులై విశ్రమించుటచే నానదినర్వతీర్థంబని దానికి త్రైలోక్య విశ్రుతనామంబు గలిగె. మరియు వారుండు యుమామానసుండై దీనియందు నాకృష్ణా

బగుటచే దీనికివానన తీర్థంబసియును వాడుక గలిగియు ప్రకాశించు నీవతడంబునంబొనరించి ముక్తుండవగుము.

మాయనుగ్రహంబున నీతీర్థంబులో స్నానముచేసిన వారలెంత యజ్ఞానులయిన మూర్ఖులయిన మూఢులయినవ్వరించి జ్ఞానగమ్యంబగు నిర్వాణపదంబునొందుదురు. సంసారవారణ కారణంబగునని యూన తిచ్చి పరమేశ్వరుం డంతర్ధానంబునొందె నాచరితుండు పరమేశ్వరుని యాజ్ఞానుకారంబు తీర్థస్నానంబు గావించిన రావిముక్తుండయి తరుణుం డును సుందరస్వరూపుండయ్యె మహాదేవుని చిత్తప్రకారం బాతీర్థంబులో బహుకాలంబు నివాసంబుజేసి యాతీర్థప్రభావంబున కాలాంతరంబున నీశ్వరసాయుజ్యంబునొందె గాన ముసింగృలారా యనశ్యంబు సర్వ తీర్థంబులో స్నానంబు గావించి బ్రహ్మ హత్యాది పాపనాశనకరంబగు ధనుష్కోటికి పోవలయును.

ధనుష్కోటితీర్థ మహాత్మ్యము.

అది మహాపాపాన్నతతీర్థంబు నాతీర్థనామస్మరణ మాత్రంబున పాపంబులు బాయు నందులో స్నానంబుజేసినవారి కెంత పుణ్యంబుగలదో భగవంతునకే తెలుసు తదవగాహనంబుసేయువారలు, తానుక్రమంబును

నరకంబులపేరు.

నంధతామిస్రంబును రౌరవంబును మహారౌరవంబును కుంభిపాకంబును కాలసూత్రంబును అసిపత్రంబును క్రిమిభక్షణంబును అంధకూపంబును నరంశంబును శాల్మలియు లాలాభక్షణంబును వజ్రశిలాలంబును క్షార కర్దమపానంబును ప్రాణాస్థ్యుద్భేదనంబును రక్షోగణాశనంబును దంద శూకాశనంబును తిర్యగ్ధానాభిధంబును మాచీముఖంబును విపాగ్నిపీడ నంబును తప్తాగారకంబును ప్రతప్తసికతా పానంబును తప్తాయపిండభక్ష

ణంబును తప్తాయఃపుంసాలింగనంబును తప్తాయస్త్రీనిపీడణంబును ప్రతప్తస్థ్యారోహణంబును క్రకచభేదనంబును నరకంబులలంబడుదురు.

యష్టావింశతి సంఖ్యాకంబులగు వరకంబులబాధలు ధనుష్కోటిలోస్నానంబుజేయని వారలనుభవించగలరని సూతుండుజెప్పిన సూతా

ఏపాపముచేసినవాడేనరకంబులో బడుదురోదానివివరణా.

ఈనరకంబులు విస్తారంబుగా జెప్పితివేపాపంబుజేసినవారలే నరకంబులో సీడలబడుదురు. దానిమర్మంబులు జెప్పుమనిన.

మునులారా అగమ్యాగమనంబు జేసినవాడు పురుషుండయిన స్త్రీయైన తప్తాయఃపిండాలింగనంబున బాధనొంది సూచీముఖ నరకంబులో ద్రోయబడును.

నర్వజంతువధంబొనర్చినవాడు శాల్మలినరకంబులో పడును.

మరియు నెవ్వండైన వృషలీసంగమం బొనర్చి దురాచారుండైన వాని పూయవిష్టమూత్ర రక్తశ్లేష్మ పిత్తాదిపూరితంబగు భీభత్స నరకంబున ద్రోయంబడు.

మునీంద్రులారా తనయజమానిని జంపి యతని ధనాధులు హరించినవాడు స్వామిద్రోహియంధదామిస్రంబులో బడియుండును.

భూతద్రోహంబుజేసి తనకుటుంబరక్షణచేయువాడు నర్వసంకులంబగు నరకంబులో ద్రోయబడును.

పశుపక్ష్మిమృగాదుల నోదర పోషణార్థంబుకై జంపినవాడు క్రవ్యాదపీడితంబుల స్తంభకుంభీపాక నరకంబుల ద్రోయంబడును.

వేదమార్గం బుల్లగించి కుమార్గప్రవర్తకుండైనవాడు గౌరవంబగు నసిపత్రవన నరకంబుల ద్రోయంబడు.

పశ్చాపాలుండై న నధర్మంబున శిక్షయొనర్చెనేని ప్రసూకరముఖ నరకంబున బాధనొందును.

దైవాధీన ప్రాణుల హింసించిన పాపాత్ముండంధకూప నరకంబులోబడును.

పంక్తిభేదం బొనరించి స్వాదుపదార్థంబు లనుభవించినవాడును పంచయజ్ఞంబు లొనరించనివాడును క్రిమిభోజనుండై క్రిమిభక్షితుండై క్రిమిరూపుండయి క్రిమిసంకులంబను నరకంబులో ద్రోయబడును.

మరియును యేమనుజుండయినను దుష్టుండయి వృషలీసంగం బొనర్చి త్యక్తిక్తిలజుండును శౌచాద్యాచార రహితుండై పశుప్రాయుండై వర్తిలునతండు వ్రాయవిష్టమూత్రా సృక్క్లేష్మ పిత్తాదిపూరితంబగు అతి భీభత్సనరకంబున ద్రోయంబడు నతండయిన ధనుష్కోటియందవ గాహనంబొనర్చెనేని యీనరకబాధల బొందడు మరియును నెన్నినరకంబులు గలవానరకంబుల సేతుస్నానంబొనర్చిన నరుండు నరకములయందు పడడు మరియును ధనుష్కోటి స్నానంబొవర్చిన మనుజుండు అశ్వమేధ ఫలంబునొందు మరియు ధనుష్కోటి స్నానప్రభావంబున ఆత్మవిద్యయు చతుర్విధభక్తియుంగలుగు బుద్ధిపాపరహితంబుగానేరదు. దుఃఖంబు గలుగదు మనిన ప్రకాశించుమనియు తులాపురుషగో సహస్రదానంబుల నరుండేఫలంబు నొందునో నది ధనుష్కోటిస్నానంబునంబొందు మరియు నాతీర్థస్నానంబువలన బ్రహ్మహత్య సురాపానయుతంబును గురుదార గమనాయుతంబులు స్తేయాయుతంబును తత్సంసర్గకోటులు తత్సమాన దోషపుంజంబులు సకలంబును నాశనంబునొందు యీవిషయంబునకై సంశయంబువలదు జిహ్వాగ్రమంబున తప్తంబగు పరిశువుధరించి జెప్పం జాలదు యెన్నండయిన నీవాదంబ బద్ధవాదంబని వక్కాణించునతండు సర్వకర్మబహిష్కృతుండగు శంకరుండని చెప్పంబడు లోకంబున సర్వ పాతక నాశంబును అద్వైతజ్ఞానప్రదంబును భుక్తిముక్తిదంబును యిష్ట

కామప్రదంబును అజ్ఞాన నాశనంబగు ధనుష్కోటిగల్గియుండ మనుజా ధముం డాతీర్థంబుమాని యితరంబుల సేవించులయే మూర్ఖ్యంబు మరియు నాతీర్థప్రభావంబే వచింపంజాల నందుస్నానంబొనర్చిన వారలకు నరకభయంబులేదు. యెవ్వరైనను ధనుష్కోటియందు స్నానంబొనర్చి నను స్మరించిన స్తుతించిన స్పృసించిన నమస్కరించినవారలు మరల జన్మంబునొంది మాతృస్తన్యపానంబొనర్వరినని విని శౌనకాది మునీంద్ర లిట్లనిరి.

మునీంద్రులారా పాపంబు లగణ్యంబులు నరకంబుల సంఖ్యా తంబులు వెయ్యిసంవత్సరంబులు జెప్పిన దరగవు. ముఖ్యంబగుమానవు చెప్పెద నెన్నిపాపంబులుజేసిన నరుండయిన ధనుష్కోటిలో స్నానంబు జేసెనేనియు బ్రహ్మహత్యా గురుదారాగమన సువర్ణస్తేయాది మహా పాతకంబులైనను నిమిషంబులో నాశనంబగు.

ఈవిషయంబై తప్తపరశు జిహ్వాగ్రంబుపై నుంచుకొని ప్రమాణ పూర్వకంబుగా జెప్పగలను యేనరాధముండు ధనుష్కోటి స్నానంబు మాని సంచరించునో వానిమూర్ఖంబునకు దరిలేదని జెప్పిన నూతా యాతీర్థంబునకు ధనుష్కోటినామంబెప్పంగి సంభవించెనని యడిగెను.

ఓమునులారా శ్రీరామచంద్రుండు రావణాసురునివధించి విభీష ణునకు పట్టాభిషేకంబుజేసి యందరితో సేతువుమీద పాదగమనంబున వచ్చుచున్న సమయంబులో విభీషణుండు ప్రొక్కి రాఘవా యీ సేతువునిలిచియుండెనేని శత్రువు లెవ్వరైన నీమార్గంబున సులభంబుగా రాకడకు సాధ్యంబు దీనికేమి యుపాయంబని ప్రార్థించిన సర్వజ్ఞుండగు రామభద్రుండు దయావంతుండయి విభీషణా దీని కుపాయంబు కల్పింతు మని తన ధనుష్కోటిచే సేతువు ఛేదించిన నది ధనుష్కోటియని లోక ప్రసిద్ధిగాంచి యుత్తమతీర్థంబయ్యె నర్మదాతీరంబున తపంబున గంగా

తీరంబున మరణంబున కురుక్షేత్రంబున దానంబున బ్రహ్మహత్యాది పాపనాశంబులగు నిక్కడ దర్శనమాత్రంబున నన్నియుగలుగు ధనుష్కోటికి సమతీర్థంబు భూలోకములోలేవు.

తదుక్తం స్కాందే॥ శ్లో॥ రామనాథధనుష్కోటౌ మాఘమాసే సమస్తయాఃస్నాత్వారతేశివరాత్రౌచ నిరాహారో జితేంద్రియఇతి॥

తథాచ॥ యస్నానయోర్ధనుషఃకోట వర్థోదయ మహోదయే తస్యవశ్యాస్త్రయోదేవాఃబ్రహ్మవిష్ణుమహేశ్వరాః॥

చంద్రసూర్యోపరాగేషు ధనుష్కోట్యవగాహనం। బ్రహ్మహత్య యదిపాపానాం ప్రాయశిత్తమితీరితం॥

అతస్సర్వప్రయత్నేన సర్వంత్యక్త్వా ముసీశ్వరాః । ధనుష్కోటి మహాపుణ్యం భుక్తిముక్తిఫలప్రదం॥

తత్రగత్వా పితృభ్యశ్చ కురుధ్వంపిండదావనం । ఆకల్పమపితృప్తి స్యాదత్రపిండప్రదానాత్॥

ద్రోణాచార్యసుతశ్చాయ మశ్వత్థామాముసీశ్వరాఃసుస్తమారణ దోషేణ ఘోరేణ ముముక్షేతణాదితి॥

వింటిరా ముసీంద్రులారా మహాపాతకనాశకంబును భుక్తిముక్తి ప్రదంబగునని చెప్పిన సూతా యశ్వత్థామకు దోషంబెట్లు సంభవించె పరిహారంబెట్లయ్యె మాకువినుపింపుమనిన మునులారా కురుపాండవయు ద్ధంబు శాంతంబైనమెనక దుర్యోధనుని సైన్యంబులో కృపాశ్వత్థామకృత వర్మలు మిగ్గురు శేషించి వారు తొలిగిరి దుర్యోధనుండు తొలిగి యొక హ్రదంబులో జలస్తంభనచే కానరాక మునిగియుండగా పాండ వులు కృష్ణమూర్తియు వెదకుచుబోయి భీమునివంటశాలలోకి మత్స్యం బులు తెచ్చె భేద్దవాళ్ళచే నాతనిమర్మంబుగని యచ్చటికి పోయి యనే

కంబులగుమాటలు వినిపించిన రోషంబుతోవచ్చి భీమునితో గదా యుద్ధంబుజేసె.

అప్పుడు తొడలు విరిగిపడిన తదనంతరంబున శ్రీకృష్ణమూర్తి యాలోచనప్రకారంబు దుర్యోధనుని శిబిరంబునకు భాండాగార రక్షణార్థంబు ధర్మరాజాదులరిగి అందుమీద కృతవర్మ కృపాచార్యాశ్వత్థామలు సూర్యాస్తమయంబైన వెనక వెదుకుచు దుర్యోధననింగాంచి పరస్పరం దుఃఖంబు నొందినమీద దుర్యోధను నిచ్చాప్రకారంబున నశ్వత్థామ రాజత్తమా నేను ప్రతిజ్ఞసేయుదు నపాండవంబు గావింతునని ప్రమాణంబుజేసి ముగ్గురు బయలుదేరి ధర్మరాజు శిబిరమార్గంబుబట్టి చీకటిలో నొక విశాలంబగు న్యగ్రోధవృక్షంబుక్రింద విశ్రమించిరి.

కృతవర్మ కృపాచార్యులలసి నిద్రజెంది నశ్వత్థామ కార్యాలోచనచే మనస్సాస్థ్యంబుజాలక చింతించుచుండె నంత యర్ధరాత్రి నొక యులూకంబువచ్చి వటవృక్షంబుపై విశ్రమించియున్న కాకులం జీకాకు పరచి భీకరారావంబుతో కాకిమూకల బోకార్చిన కాకులశిరంబులు పాదంబులు ఖండంబులై పడుటజూచి యిదియొక ముఖ్యోపాయంబే కదా నిద్దురబోయెడి దృష్టద్యుమ్నాదుల సులభంబుగా పంతంబు బొందింతునని సంతసించిలేచి వారినిద్దరినిలేపి శిబిరంబుల సమీపంబునకు బోయిరి.

అంత కృపకృతవర్మల శిబిరద్వారంబుననుంచి యశ్వత్థామ చీకటిలో లోపలికిబోయి దృష్టద్యుమ్నుని రొమ్ముమీద గూర్చుండి వింటినారితో నతనికంఠంబుగోసి తండ్రిపగదీర్చి తదుపరి శిఖండిని యుధామన్యు యుత్తమోజుల నై దుగురు పసాండవులు మొదలగు హతశేషంబులై న మూడుకోట్లమందిని గుర్రంబు లేనుగులతో నిశ్శేషంబుగా నేల గలిపె నంతట నర్జునభీమాదులు రాగలరని శంకించి కృతవర్మకృపా

చార్యులొక మొగంబై పోయిరి యశ్వద్ధామ నర్మదాతీరంబున రుషి వాటింప్లకుంబోయెను.

అక్కడ మహాత్ములగు బ్రాహ్మణోత్తము లశ్వద్ధామముఖంబు జూచి సుప్తబాలవృద్ధుల బలవన్మరణంబుగావించిన దోషయుక్తునిగా నెరింగి రేవాతీరబ్రాహ్మణులనేకవేలమంది యోరి బ్రాహ్మణాధమా నిదు రించుచున్న శిశువృద్ధాదుల వధించినపాపివి నీముఖంబుజూడరాదు నిన్ను పలుకరించరాదు. నీతో ముచ్చటించిన వానికి పాపంబులంటు గావున మాగ్రామంబులో నీవుండగూడదు పోపోమ్మని బ్రాహ్మణోత్తములు నిషేధించి యశ్వద్ధామను వెడలనడచిరి.

అట్లు మునీంద్రులచే నిందితుండై చింతించుచు నిందుకు ప్రాయ శ్చిత్తంబుగోరి వేదవ్యాసుని యాశ్రమంబుజేరి నరిగి నమస్కారంబుజేసిన నోబ్రాహ్మణాధమానీవు దోషయుక్తుండపుగాన సంభాషించ నర్హుండవు గాదు బోవలయునని నిరాకరించిన దుఃఖించి మహాత్మా దీని నిమ్మృతి నీవే వివరింపకున్న నాకు దిక్కెవ్వరని సెలవిచ్చిన వేదవ్యాసమున యో చించి యీపాపంబునకు శ్రుతిస్మృతులవలన పరిహారంబు గానరాదు గాని యొక్కయుపాయంబు జెప్పిన వినుము.

దక్షిణ సముద్రతీరంబులో రామసేతువులో ధనుష్కోటియను తీర్థంబు గలదందులో మాసమాత్రంబు శాస్త్రవిధిగా స్నానంబొనరించి పంచాక్షరీ జపంబుజేసితివేని పరిశుద్ధుండవగుదువు పోపోమ్మని జెప్పిన.

తదుక్తంస్కాందే॥ శ్లో॥ దక్షిణాంబునిధావున్యే రామసేతౌవిము క్తిదే।ధనుష్కోటిరితిఖ్యాతం తీర్థమస్తిమహత్తరం॥

అస్తిపుణ్యతమంద్రోణే మహాపాతకనాశనం । స్వర్గమోక్ష ప్రదం నృణాం బ్రహ్మహత్యాదిశోధకం॥

సర్వమంగళమాంగళ్యంసర్వాభీష్టఫలప్రదం । పవిత్రాణాంపవిత్రం చతీర్థానాంచ మహోత్తమం॥

దుస్స్వప్ననాశనంపుంసాం సరకిక్లేశ నాశనం । అకాలమృత్యు శమనం పుణ్యంనిజయకారణం॥

దారిద్ర్యనాశనంపుంసాం మాయుర్వర్ధనముత్తమం । చిత్తశుద్ధి ప్రశమనం శాంతిదాంత్యాదికారణం॥

తత్రగత్వాధనుష్కోటౌ రామసేతౌవిముక్తిదే । స్నానంకురుష్వ ద్రోణితత్వం మాసమాత్రంనిరంతరం॥

జపపంచాక్షరం మంత్రం మహాపాతకనాశనం । సుప్తమారణ దోషత్వం సద్యఃపూతో భవిష్యతీతి॥

ఇవిధంబున బాదరాయణుం డుపదేశించిన యశ్వద్ధామవ్యా పోక్తప్రకారంబున నియమ పూర్వకంబుగా జరిగించిన పరమేశ్వరుండు ప్రత్యక్షంబాయెను.

యశ్వద్ధామ పాపవిముక్తుండై తపోవనంబుకరిగె మునీంద్రులారా ధనుష్కోటిప్రభావం బగణ్యంబు సుమీ మరియు నొక్కవ్యవహారంబు జెప్పెద వినుండు. పూర్వకాలంబున చంద్రవంశ వర్ధకుండగు నందుండను మహారాజు సత్యవ్రతుండు దయాశీలుండు దాతయై ప్రజాపాలనంబు గావించి తన పుత్రుండగు ధర్మగుప్తునికి పట్టాభిషేకంబుజేసి జితేంద్రి యుండయి నిరాహారుండయి వనంబులో తపంబు గావించుచుండె.

అంత ధర్మగుప్తుండు బుద్ధిమంతుడయి సకల సుగుణ సమృద్ధి బ్రాహ్మణ బక్తుండయి దానశీలుండయి ప్రజలబాలింపుచు నొకనాడు మృగాయానినోదంబున నరణ్యంబులు సంచరించుచు సూర్యాస్తమయం బైన సంధ్యానందసంబొనర్చి క్రూరమృగభయంబున నొకవృక్షంబుపై

నెక్కి గూర్చుండి నొకసింహముచే తరమబడి యొకభల్లూకం బావృక్షా రోహనంబుజేసె నదిజూచి రాజు భీతుండయిన నావృక్షంబున రాజ వెరవకు నీకపకారంబొనర్చ సింహంబుచే భీతినొందివచ్చితి నీవుసుఖంబు గాయుండుమని కొంతసేపటికి రాజా బాలుండవు నిద్రాపరితుండవై తివి నాతొడలపై పరుండుము నీనంరక్షణంబు గావించెదనని నమ్మించిన రాజునిద్రించెను.

ఆవెనుక సింహంబు యోభల్లూకనూ సేనాకలితో శ్రమనొంది యున్నదాన నీరాజు మనల చంపగల యుద్దేశంబుచే వేటమార్గంబునగా వచ్చియున్నాడు గావున నతనిని క్రిందికి ద్రోసితివేని నాయాకలినిండి నేబోదు నీవు నివాసమునకు బోవచ్చుననుచు జెప్పిన యోమృగేంద్రా యాబాలుండగురాజు నమ్మిశయనించెను. వీనిద్రోయజాల నేపాపము కైన నిమ్మృతిగలదుగాని విశ్వాసఘాతక పాపమునకు ప్రాయశ్చిత్తము లేదు. నన్ను విరోధించవద్దనిజెప్పె నంత కొంతదడవునకు రాజు మేల్కాంచె మరియు భల్లూకంబు రాజునునమ్మి నిద్దురబోయె నాసమ యంబులో సింహంబు రాజా యిది క్రూరమృగంబు నాభయమునకు వెరచి నిన్ను బుజ్జగించిన దాని నీవొక్కరుండవై న భక్షించకవిడచునా.

కావున భల్లూకమును క్రిందికిద్రోయుము దాని భక్షించిన నేబోదు నాపై నీవు సుఖముగా నింటికిపోవచ్చు ననిన రాజకుమారుండు నంతోషించి యిది మంచిదీయుపాయంబని దలంచి నాభల్లూకమును క్రిందికిద్రోసిన దైవానుగ్రహమున నదివడక మేల్కని రాజుకై జూచి రాజా వింటివా విశ్వాసఘాతకుడికంటె ద్రోహి పాతకుం డన్యుండుండడు సుమీ వినుము.

శ్లో॥ విశ్వాసఘాతకాలోకే మహాకష్టాభవంతిహి । సహిమిత్ర ద్రోహపాపం నశ్యేద్యజ్ఞాయుతైరపి॥

బ్రహ్మహత్యాది పాపానాం కథంచిన్నిష్కృతిర్భవేత్ । విశ్వాస ఘాతినాంపాపం ననశ్యేజ్జన్మకోటిభిరితి॥

ఇవ్విధంబున శాస్త్రంబుగలదు గాన మిత్రద్రోహీ నీవున్మత్తుండవై భూమిలో సంచరించుమని శాపంబిచ్చి సింహముకై జూచి యో మృగేంద్రా మనమిద్దరము శాపోపహతులమై యీజాననంబునొందితిమి వింటివా నేను భృగువంశసంభవుండ ధ్యానకాష్ఠుండను నామంబుగల వాడ పైనగతిచే నీకూపంబునొందితి నోసింహంబా నీవు భద్రుండను కుబేరునిచూచివుండవు ధనమధాందంబున నొకనాడు భార్యలంగూడి వివస్త్రాండత్తనిర్లజ్జచేగర్వించి గౌతమమహాముని యెదుటదిరిగిన కోపించి సింహంబు గమ్మని శపించిన శాపవిముక్తుండయి గంధర్వరూపంబునొంది గౌతముండు ధ్యానకాష్ఠుని సంభాషణంబుచే ముక్తుండవనగుదునని చెప్పిన మాటనత్యంబాయనిన సంతోషించి విమానా రూఢుండయి వినోదంబున కుబేరుని జేరబోయె.

ఆ భల్లూకమును శాపంబునొంది యథారూపంబు దాల్చె నంతట రాజపుత్రుండున్మత్తుండై పిచ్చివానిరీతి లోకములో దిరుగు చుండి దైవానుగ్రహంబున తనతండ్రియగు నందునియాశ్రమముజేరి యున్మత్తునిరీతి సంచరించుచుండ నతని తనకుమారునిగా నెరింగి యడిగిన వృత్తాంతంబంతయు జెప్పినవిని చింతించి జైమిని మహాముని కడకు దోడ్కొనిపోయి పాదములపై వ్రాలి కథయంతయు జెప్పిన ధ్యాన కాష్ఠుని శాపముద్రిప్ప శక్యంబుగాదుగాని దక్షిణ సముద్రములో రామ సేతువులో ధనుష్కోటిలో స్నానముజేయించిన పవిత్రుండగునది మహా పుణ్యతీర్థమని చెప్పివ నామునీంద్రునకు నమస్కారంబు గావించిన నందు డాక్షిణంబున పుత్రసహితుండై ధనుష్కోటికేగి పుత్రసహితుండయి స్నానంబుజేసిన పుత్రున కున్మాదంబుమాని బుద్ధిమంతుడయ్యె.

అంతట నంబుడు తపోవనంబుల కరిగె ధర్మగుప్తుం డనేకదానం బులు ధనుష్కోటిలోగావించి రామనాథస్వామి దర్శనంబుజేసి సంతుష్ట చిత్తుండయి నిజనగరంబునకుబోయి రాజ్యంబేలుచుండె వింటిరా మును లారా ధనుష్కోటివై భవంబు మరియొక్కటి వినిపించెద పూర్వకాలంబు నపరావసుండను బ్రాహ్మణోత్తముం డజ్ఞానంబున పితృవధ గావించి ధనుష్కోటిలో స్నానమాత్రంబున నాపాపనిర్మృత్తిబొందెను. మరియొక వింత యితిహాసంబుజెప్పెద నృగాలవానరసంవాదంబెట్లనిన శ్మశాన భూమిలో నిద్దరుగూడి వానరుండును నక్కతో యాశ్మశానవాటికలో పూతిగంధాతి కుత్సితంబులగు నీశవంశంబులను భక్షింపుచు నీకష్టంబు లనుభవింతు మెందుకనెను.

నే పూర్వకాలంబున వేదశర్మయను బ్రాహ్మణపుత్రుండ వేద వేదాంగపారకుండనై యుండియు నొకబ్రాహ్మణున కుడపద్వయ ధాన్యం బిత్తునని వాగ్దత్తంబుజేసి యివ్వకపోవుటచేత నక్కనై పుట్టితి నీచంబనుభ వించుచుంటి నోవానరా పూర్వకాలంబున వేదనాథుండను బ్రాహ్మణు నకు పుత్రుండనై బ్రాహ్మణగృహంబులో జారబడి శాకంబుహరించిన పాపంబున నీవు వానరుండనై తివి.

ఏపాపంబునకై నిష్కృతిగలదిగాని బ్రాహ్మణ ద్రవ్యంబుహరిం చినవానికి ప్రాయశ్చిత్తంబులేదని దుఃఖింపుచున్న సమయంబున భైవాను గ్రహంబున భూతిరుద్రాక్షధారియు శివనామపారాయణుండును సింధు ద్వీపుండను బ్రాహ్మణు డక్కడికివచ్చినజూచి యిద్దరుదుఃఖించి నతని పైబడి యాక్రోశించి దీనికి ప్రాయశ్చిత్తంబు జెప్పుమని ప్రార్థించిన నావిభుండు చింతించి దీనికి నిష్కృతిలేదుగాని పూర్వకాలంబున సుమతి యను నొకబ్రాహ్మణుండు కిరాతిసంభంబుసేయుచు మద్యపానరతుండై బ్రాహ్మణద్రవ్యం బనుభవించి దుఃఖింపుచు రామసేతువులో ధనుష్కోటి యందు స్నానంబొనరించి పాపత్రయ నివృత్తినొందె గావున మీరిద్దరా

ధనుష్కోటికిబోయి స్నానంబులుగావించిన నీచజన్మరాహిత్యంబగును. సుగతి దొరుకునని జెప్పెను.

వారావిధంబున జరిగించి పునీతులైరి మరియు నొక్కవిశేషంబు మహేశ్వరాన్వితంబైన యితిహాసంబు జెప్పెద దురాచారుండను బ్రాహ్మణుండు దుస్సాంగత్యంబువలన బ్రాహ్మణ్యహీనుండై శ్వేతాళ్యగ్రస్తుండై ధనుష్కోటిలో స్నానంబుజేసి ముక్తుడయ్యెనని జెప్పిన సూతా యీకథ విశదంబుగా వినుపింపుమనిన మునులారా స్వర్ణసేయీ సురాపాయీ బ్రహ్మగురుతల్పగ వీరు నల్గురు మహాపాపులు॥ తత్సంయోగీతిపంచమః అని వారి సాంగత్యంబును జేసినవాడై నాపాపాత్ముండొట్లనిన.

నల్గురు పాపాత్ములతో నొకదినంబు శాంతంబు గూడిచరించిన బ్రాహ్మణ్యంబులో చతుర్థాంశంబు నశించును.

రెండోదినంబుగూడిన నగంబుమూడుదినంబులు గూడెనేని భాగత్రయంబు నశించును.

దిన చతుష్టయంబైన పిమ్మట బ్రాహ్మణ్యవాచక హీనుండగును నాపై గలసి శయనాశన భోజనమజ్జనాదులగలసెనేని తత్తుల్యపాతకుండై దేహంబు లేదు.

కావున నాదురాచారుండు బ్రహ్మణ్యహీనుండై బాహుళ్యంబు వలన శ్వేతాళ్యగ్రస్తుండయిన తనశరీరం బెరుంగక నున్మత్తుండయి ననేక దేశంబులు సంచరించుచు దైవానుగ్రహంబున ధనుష్కోటిజేరి యందు లోమునిగినంతమాత్రంబున పూర్వస్మృతివచ్చి నేను గౌతమితీర దానుండ నిధిజలతీరంబెరుంగు కింతమాత్రంబు వచ్చితినని చింతింపుచుండె.

అంత నాసమీపంబున దత్తాత్రేయుండను మహాయోగినిజూచి పాదాభివందనంబుచేసి యోమహాత్మా నాపేరు దురాచారుండు గౌతమీ తీరవాసుండు నేనిచ్చటికెందుకువచ్చితినో తెలియదు మీరు సర్వజ్ఞులు గాన నాకు వివేకంబేర్పరుప వలయునని విలపించిన నాదయాళుండు ముహూర్తమాత్రంబు చింతించి ఓయీ నీవు మహాపాతకుల సాంగత్య దోషంబున బ్రాహ్మణ్యహీనుండవై తివని భేతాళుండు నిన్నావహించె మరియు ధనుష్కోటి తీర్థజలంబులు నీపై బడుటచే పూర్వజ్ఞానంబుగలిగె పాపపంజర విముక్తుండవై తివి మహాపాపాత్ముల సాంగత్యదోషంబు హరించె నిన్నుపీడించిన భేతాళుండు పూర్వకాలంబున బ్రాహ్మణుండు భాద్రపద కృష్ణపక్షంబులో మహాళయం బొనరింపని పాపంబుచేత నివి భేతాళత్వంబునొందె ధనుష్కోటి దర్శనమాత్రంబున భేతాళరూపంబు మాని విష్ణులోకప్రాప్తుండయ్యె.

మహాళయపక్ష శ్రాద్ధ ప్రకరణము.

లోకంబులోభంబున భాద్రపదమాసంబులో మహాలయశ్రాద్ధం బొనరించనివారు దురాచారులు భేతాళరూపంబునొందుచు కతలదుకు నందేహంబులేదు మహాలయపక్షంబులో వేద వేదాంగపారగుండు శ్రోత్రియుండగు బ్రాహ్మణున కొక్కనికైన నిద్దరికైన ముగ్గురు నల్లురు కైన శ్రాద్ధవిధానంపోగా భోనినంబుబెట్టవలయు భాద్రపద బహుళమా వాశ్యమీ ప్రభృతిసూర్యుండు పృశ్చికరాశిలో ప్రవేశించువరకు నాదినం బులు పితృపక్షంబులో గణనసీయంబులని యెరుంగవలయును.

భాద్రపద బహుళపాడ్యమీదినంబున శ్రాద్ధంబుజేసినవారలకు వీతిహోత్రుం డష్టయిశ్వర్యంబు లొసంగు దేవతలు దశసహస్రవర్ష బులు తృప్తిబొందుదురు. మహాళయ శ్రాద్ధంబు చేయనివారికి గృహ క్షేత్రారామాదు లగ్ని హోత్రుండు దహించు.

ద్వితీయాదినంబున మహోత్సవంబుజేసినవానికి పార్వతీనాథుండు సంతసించి సకలయిశ్వర్యంబులొసగు కైలాసవాసంబు నిచ్చుచు జేయని వాని పితరులు కాలసూత్రమహోత్సవంబుల బడుదురు వానికి బ్రహ్మ తేజం బడంగును.

తృతీయాదినంబున గావించినవానికి కుబేరుండు సంతోషించి మహాభాగ్యంబిచ్చును బ్రహ్మ విష్ణు మహేశ్వరులు వానివెంటనుండుదురు పితరులు ముప్పదివేల కల్పంబులు తృప్తిబొందుదురు చెయ్యని వానికి దారిద్ర్యంబు సంభవించును.

చతుర్థీదినంబున జేసినవానికి గణపతిప్రీతుండయి విఘ్నంబులెల్ల దూరంబుసేయు పితృతృప్తిగలుగు. చేయనివానికి సకలకార్యంబులును విఘ్నంబులగును.

పంచమీశ్రాద్ధంబున లక్ష్మీదేవి ప్రీతిచే సకలభాగ్యంబులిచ్చు నాచంద్రతారకంబుగా కీర్తిగల్గును. గావించనివానియింట లక్ష్మీ పార్వతులుండబోరు.

షష్ఠితిథియందు శ్రాద్ధంబుజేసిన షణ్ముఖుండు ప్రీతుండగును. పుత్రపౌత్రాభివృద్ధిగలుగు చేయనివానికి జ్వాలా నరకంబుదొరుకును.

సప్తమీ దినంబున శ్రాద్ధంబు జేసెనేని సూర్యుండు ప్రీతుండయి హిరణ్యాదులొసంగు చేయనివానికి క్షయరోగాది పీడగలుగును.

అష్టమీదినంబున మహోత్సవంబు చేసినవానికి మహాదేవుని దయచే కైవల్యంబు కరస్థంబై యుండును. పదివేలకల్పంబులు పితృగణంబులు తృప్తులగుదురు చేయనివానికి సకలదుఃఖంబులు సంభవించును.

నవమీదినంబున మహాళయంబుజేసిన మహిషాసురమర్దని దుర్గా దేవి ప్రసాదంబున దేహావస్మారాదిరోగంబులుమాను మహాదై శ్వర్యంబు దొరుకును. చేయనివానికి భూత ప్రేత పిశాచబాధలు గలుగును.

దశమీదినంబున మహాళయంబుజేసిన షోడశకళావరిపూర్ణుండగు చంద్రుండు మహాదై శ్వర్యంబులిచ్చు ధనధాన్యంబు లిచ్చు. జేయని వానికి కృషి భగ్నంబగు-

ఏకాదశిదినంబున మహాళయంబు జేసినవానికి మహాకాల రుద్రుండు ప్రీతుండయి సర్వశత్రుని నాశంబుజేయు. చేయనివానికి బ్రహ్మ హత్యాదోషంబులు సంఘటించు శత్రుబాధ గలుగును.

ద్వాదశీ దినంబున మహాళయంబు జేసినవానికి రమానాథుండను చతుర్భుజుండు ప్రీతుండై యుండు చతుర్దశ భువనంబులు సంతసించు శ్రీదేవి భూదేవులు పకలేప్సితంబు లొసంగుదురు. విష్ణుగదయగుకౌముది యపస్మారంబులు మాన్పును చక్రంబు విఘ్నుచ్ఛేదంబు సేయును. శంఖంబు యాతుధానాది బాధలుమాన్పును చేయనివాడు మానవులచే బాధనొంది అస్థిచ్ఛేదన నరకంబులోబడును.

త్రయోదశీ దినంబున జేసినవానికి మన్మథుండు సంతోషించి ప్రశ్నంచన వనితాభోగంబులుగలుగు. చేయడేనిసుఖహీనుండగు.

చతుర్దశియందు మహాళయంబుగావించిన సదాశివానుగ్రహ పాత్రుండై యభీష్టంబుల బొందును. చేయనివాడు మహాపాపాత్ములతో తుల్యుండగును.

అమావాస్యయందు మహాళయంబు జేసినవానికి పితృగణంబు లమృత పానంబుగా తృప్తినొందుదురు. బ్రహ్మలోక నివాసులగుదురు

నంపద వృద్ధిగలుగును యుమారమాపతులిద్దరు సకలై శ్వర్యంబు లిత్తురు బ్రహ్మహత్యాదిపాపంబులు నాశనంబగును దేహాంతంబున బ్రహ్మై క్యానుసంధానంబుచే సాయుజ్యప్రాప్తుండగును చేయనివాని పితరులు పుణ్యలోకంబుల నుండినను సధఃపాతకు లగుదురు సంతతి నాశనంబగు.

ఓమునులారా భాద్రపదమానంబు వచ్చిన పితృగణంబులు మా నామగోత్రంబులుచ్చరించి మాపుత్రులు బ్రాహ్మణుల కన్నంబు బెట్టు దురు, మాకు తృప్తిగల్గునని నృత్యంబు సేయుచుందురు భాద్రపద కృష్ణ పక్ష ప్రతిపత్తు మొదలుకొని ప్రత్యహంబును శ్రాద్ధంబుసేయుచు బ్రాహ్మ ణుల కభ్యంగనంబుగావించి ఘృతసూపభక్ష్యభోజ్యాది నమృద్ధిగా భోజనంబు బెట్టినవారికి పితృదేవత లాకల్పాంతంబు సుధాపానసమయం బుగా తృప్తిబొందుదురు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు తృప్తిబొందుదురు బహుభాషనంబులేల భాద్రపద బహుళపక్షంబున మహాళయశ్రాద్ధంబు గావించిన త్రిలోకంబులు తృప్తినొందు నిస్సందేహంబు పుత్రహీనులగు వారికి వారిభార్యలు జేయవలను. జేయనితీరుకు దానికినరకంబువచ్చును ఆవశ్యంబు మహాళయంబు సేయవలెను.

దరిద్రుండయి ద్రవ్యంబు లేకపోయిన బ్రాహ్మణుల రాజుల నైశ్యుల భిక్షంబడిగి చేయవలెను భిక్షంబును దొరకకున్న నరణ్యంబు లోకిబోయి పితృదేవతులారా దరిద్రుండను భిక్షంబెత్తిన దొరకదా యనిన రోదనంబుసేయుచు తనహస్తంబుల నుదరంబుపై కొట్టుకొనుచు మహాధ్వనితో నేడ్చిన వానిపితరు లప్పుడు తృప్తిబొందుదురు.

గావున పితరులు శ్రాద్ధకాలంబున తమ గృహంబు నాశ్రయించి యుందురు. (నుతులు లేనివారికి గతులు లేవనినట్లు) నుతులు శ్రాద్ధ కాలంబుల పితరుల తృప్తిం బొందించక పోయినవారు శాపంబిచ్చి

గృహంబువెడల వారివారి నివాసంబులకు పోదురు. కాబట్టి నితరుల శ్రాద్ధకాలంబుల తృప్తులంజేయుట సుతులకు కర్తవ్యంబు.

మహాళయంబు జేసెనేనియు సకలతీర్థఫలంబును సకలయజ్ఞఫలంబును తులాపురుషాది దానఫలంబును చాంద్రాయణాది వ్రతఫలంబును చతుర్వేద పారాయణ ఫలంబును గాయత్ర్యాది మహామంత్ర జపఫలంబును సకలేతిహాస పురాణపారాయణఫలంబును బ్రహ్మ విష్ణు మహేశ్వర లోకప్రాప్తి కారణఫలంబును సకలేప్సిత ప్రదంబునై మహాఫల మాతటంబగును.

ఏనుండు మునులారా పూర్వకాలంబున యయాతి దుష్యంత భరత సగర హరిశ్చంద్ర కార్తవీర్యార్జున దశరథాంబరీష శ్రీరామ ధర్మ రాజాదులు మహాళయంబులు గావించి వారివారిబాధల కష్టంబులబాసి పుత్రసంపత్తినొంది రాజ్యాభిషిక్తులై కీర్తికాములై భూలోకసౌఖ్యంబు లనుభవించి స్వర్గాది పుణ్యలోకంబుల నివాసంబులు జేసిరి మరియును వశిష్ఠాత్రి భృగు గౌతమాంగీరస కుత్స కాశ్యప భరద్వాజ విశ్వామిత్రా గస్త్య పరాశర మృకండు ప్రభృతి మహాములులందరు మహాళయ శ్రాద్ధంబు లొనరించి యణిమాద్యష్టయిశ్వర్య సిద్ధులంబొంది జీవన్ముక్తులై విలసిల్లిరి.

కావున నైశ్వర్యంబు గోరినవారలు మహాళయశ్రాద్ధంబు గావించుట యవశ్యకరణీయ్యంబు నట్లుగావింపనివారలు శేతాళరూపంబు నొందుదురు మోదురాచారా పూర్వజన్మంబున నీవు మహాళయ శ్రాద్ధంబొనర్చని కారణంబున శేతాళ గ్రస్తుండవైతివి యైనను ధను ష్కోటి తీర్థంబును నీమీదబడుటచే నింతజ్ఞానంబుగలిగె.

తదుక్తంచసాంబే॥ శ్లో॥ విప్రనిందాకృతానూణాంప్రాయశ్చిత్త మితీరితం।శూద్రాన్ననిరతానాంచ శ్రుతినిందారతాత్మనాం ॥

కన్యావిక్రయిణాంవిప్రాఃక్రయవిక్రయిణాంతథా । వేదవిక్రయిణాం దేనవిక్రయైనిరతాత్మనాం॥

విశ్వాసఘాతుకానాంచ కృతఘ్నానాంసనిష్కృతిః। భ్రాతృభార్యా రతానాంను ధరవిక్రయిణాంతథా॥

తీర్థవిక్రయినాంపుంసాం ప్రాయశ్చిత్తంసవిద్యతే । తేషాంపాపా చినశ్యంతి ధనుష్కోటినిమజ్జనాత్॥

మాతృద్రోహాపితృద్రోహాయతిద్రోహారతాత్మనాం । గురునిందా పకాణాంచ శివనిందాపరాత్మనాం॥

సత్కథాదూషకానాంచ ప్రాయశ్చిత్తంసవిద్యతే । తేషాంచాత్ర ధనుష్కోటి స్నానాచ్ఛుద్ధిర్భవిష్యతి॥

ఖివంచ॥ కథితంవిప్రాఃధనుష్కోటీస్తుతైభనం । యశ్శ్రుత్వాసర్వ పాపేభ్యో ముచ్యతేమానవోభువీతి॥

వింటిరా మునులార ధనుష్కోటిమహాత్మ్యంబు స్కందపురాణం బులో జెప్పిన విస్తారగ్రంథంబంతయు వివరించిన బహు వర్ణంబులుగా వలెను మీరు సకల తీర్థయాత్రా సంగ్రహంబు వినగోరినవారు గావున గ్రంథబాహుళ్యంబగు సంక్షేపరూపంబుగా స్థాలీపులా న్యాయంబుగా దాని మహాత్మ్యంబంతయు గ్రహించవలెను.

క్షీరకుండ మహాత్మ్యము.

మహానీయ గుణగరిష్ఠులగు శౌనకాదిమునీంద్రులకు సకల పురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండగు సూతుం డిట్లనియె. ఓమునీంద్రు లారా రామసేతువుంగల తీర్థంబులో ముఖ్యంబువెలయు చక్రతీర్థాదులగు నరునదినాలుగు తీర్థంబుల తెరంగెరుంగించితిరి. ఇకమీద నేది వినం కోరెదరేరుంగింపుడనిన శౌనకాదుండిట్లనిరి. ఓపౌరాణికోత్తమా చక్రతీర్థ

సమీపంబునందుండు క్షీరకుండతీర్థంబున కానామధేయం బెల్లుగల్గె. తదై శ్వభవంబేలాగు సవిస్తరంబుగా నెరుగింపు మని వేడిన సూతుండిట్లనియె. ఓమునీంద్రులారా జేవీపురపశ్చిమంబున వుల్లగ్రామంబున నొక ప్రదేశంబుగల దచటనుండి శ్రీరామచంద్రుండు లవణసముద్రంబులో సేతు బంధన ప్రారంభముగావించె తత్తీరంబున దర్శన స్పర్శన కీర్తన ధ్యానంబులొనర్చినమాత్రంబున సకలపాపక్షయకరంబగు క్షీరకుండంబు గలదు దాని ప్రభావం బెరిగించెద పూర్వకాలంబున వేదోక్తాచారసంపన్నుండగు ముద్గలుండను ముసీంద్రుండు దక్షిణసాగరప్రాంతస్థిత వుల్ల గ్రామసమీపంబున నారాయణ ప్రీతికరంబగు యజ్ఞంబు గావింపుచుండ.

శ్రీమన్నారాయణుండు పీతాంబరధరుండై శంఖచక్ర కౌస్తుభాది భూషణ భూషితుండై శ్రీదేవీ భూదేవీ సహితుండై ముద్గలునకు ప్రత్యక్షుంబై సాష్టాంగుడై యిట్లని స్తుతించెను.

లక్ష్మీనిరాజితోరస్కుండను కాలమేఘసమప్రభుండును పీతాంబరవిరాజితుండును కౌస్తుభాలక్రకంతుండును శంఖచక్రగదాపద్మ విరాజితచతుర్భుజుండును విజితానందలోముండగు పుండరీకాక్షుంగాంచి భక్తి పరవశుండై పులకాంకితి విగ్రహుండగుచు ఓరమానాయకా నీవు సకల జగన్నిర్మాతవు తత్పాలకుండవు తత్సంహర్తవు మత్స్యవిరూపివి వామనావతారుండవు వరాహ నారసింహ వామన జామదగ్న్య రాఘవ బలభద్రగల్క్యదిరూపధారివి విజ్ఞానస్వరూపుండవు నిన్నుగొనియాడ నాదరంబే నిర్లజ్జుండ కృపణుండ క్రూరుండ పిశునుండ డాంబికుండ పరదార పరద్రవ్య పరక్షేత్రలోలుడను నన్నుం గరుణాదృష్టి నవలోకించి రక్షింపు మనివేడిన.

ముద్గలః ప్రథమజగత్సృష్టిపాలకాయతతఃపరం। సంహర్త్రేచ తతఃపశ్చాన్నమోనారాయణాయతే

నమోతత్వ స్వరూపాయ కరుణాయచిదాత్మనే । నమోపరాహ వపుషేవమఃపంచాస్యరూపిణె॥

వాసుదేవాయనమస్తుభ్యం జమదగ్నిసుతాయతే । రాఘవాయ నమస్తుభ్యం బలభద్రాయ తేనమః॥

కృష్ణాయకలయేతుభ్యంనమోవిజ్ఞానరూపిణె । రక్షీమాంకరుణా సింధో నారాయణజగత్పతే॥

నిర్లజ్జంకృపణంక్రూరం పిశునండాంబికంకృశం । పరదారపరద్రవ్య పరహ్రేతై ికలోలుపం।అసూయావిష్టహృదయంమాంరక్షకృపయాహరే॥

శ్రీవిష్ణుండు ముద్గలస్తోత్రంబునకు సంతుష్టుండై వరంబు వేము మనిన నారాయణా మీదర్శనంబుకంటె వెక్కువ వరంబేమియున్నదై నను నాకు సాయంప్రాతకాలములయందు యోహోమంబుజేయునిచ్చ గలిగినదనిన విష్ణువు విశ్వకర్మనుపంపించి నటికశిలా కుట్టిమంబగు నర స్సును కల్పించుమని కామధేనువును రప్పించి క్షీరంబుతో నింపుమని యాజ్ఞయిచ్చిన తత్ప్రకారంబున జరిగించిరి. దానిచే సరిగా దానికి క్షీర కుండంబని నామం బిచ్చట స్నానంబు జేసినవారికి మహాఫలంబు మరియు గాయత్రీ సావిత్రి తీర్థంబులు మహోత్తమంబులు వాటిలో నవగాహనం బవశ్యకరనీయంబు.

ఓమునీంద్రా నీయజ్ఞంబున ప్రత్యక్షరూపంబున హవిర్భోజనంబు గావింప నేతెంచితిననిన ముద్గలుండు సంతోషంబునొంది యిట్లనియె. ఓరమానాయకా నేహన్యుండనై తి నుత్పత్తియు నుతులును కృతార్థు లైరి నాజన్మంబును తపంబును వంశమంబును సాఫల్యంబు నొందె యోగీంద్రులు మనంబున నిరంతరంబును దలంచుచుండు నీవు సాక్షా త్కారంబు నొందితివి మదీయక్రతుకాలంబు సఫలం బయ్యెననుచు ఆవాహనాసనాది షోడశోపచారంబులం బూజించిన హరియుం ప్రీతుండై

హవిస్సును భుజించి తృప్తింబొందె నంత నన్నియు సకలామర సంఘం బులు చరాచరాత్మకంబులగు జగంబులన్నియు తృప్తిబొందె నాసమ యంబున లక్ష్మీకాంతుండు ముద్దలుంగాంచి ప్రీతుండయి వరము నేము మని నతండిట్లనియె.

ఓ రమానాయకా నీవు ప్రత్యక్షంబునొంది భుజించుటవలనం గృతార్థుండైతి నింక వరంబొందెద్ది గలగయిననను నీయందు నిశ్చలం బును నిష్కపటంబగు భక్తింప్రసాదింపుము మరియును ప్రతిదినంబును పాతఃస్నాయంకాలంబుల వయోహోమంబు గావించుట శ్రుతిచోది తంబు గాన నేనత్రీతింగోరి సురభిక్షీరంబున నిత్యంబు హోమంబు గావింపగోరెద నేనిర్ధనుండ నాకెట్లు సురభిక్షీరంబు గల్గునట్లు ప్రసాదింపు మని వేడిన నారాయణుండు అమృతాశనుండగు విశ్వకర్మనురావించి స్ఫటికశిలా భేదంబుల నొకనరోశరంబు నిర్మింపుమని యాజ్ఞాపింప నతం డమొనర్ప సురభిరావించి యిచ్చండు మద్భక్తుండు మత్ప్రీతింగోరి నిరంత రంబు వయోహోమంబొనర్పం గోరుండున నివీసరోవరంబును సాయం పాతఃకాలంబులం నరుదెంచి వయఃపూరంబులహరింపు మితండు దాన హోమంబు గావించుచుండుననిన సురభియునంగీకరించె మాధవుండు ముద్దలుంగాంచి యిట్లనియె.

ఓతపోధనా నీవీసరోవర తీర్థంబగు సురభిక్షీరంబుచే నిత్యంబును సాయంపాతఃకాలంబుల మత్ప్రీతింగోరి హోమంబుగావింపుము గాన నేనంతుష్టినొందెద నీతీర్థంబు క్షీరకుండంబని లోకంబున ఖ్యాతిబొందు నీయందున స్నానంబుగావించిన వారలు పంచమహాపాతకంబుల వలన నుపపాతకంబులనయిననను బాసి పరిశుద్ధులగుదురు. నీవును దేహాం తంబున ముక్తిబంధనుండయి నన్నుంబొందెద వనియానతిచ్చితి రోహి తుండయ్యె. నంత నామునీంద్రుండును నారాయణు గూర్చి ప్రీతుండై యనేకశతసంవత్సరంబులు సురభిక్షీరంబున హోమంబు గావించుచు

దేహాంతంబున శ్రీవిష్ణుసాయుజ్యంబునొందె ఓ మునీంద్రులారా క్షీర కుండతీర్థంబునకా నామంబుగల్గిన తెరంగెరుంగించితి పూర్వకాలంబున కాశ్యపునిభార్యయగు కద్రువ కపటంబుజేసి సపత్నియగు వినతం బరా జితంగావించి దోషంబునొంది పిమ్మట భర్తృవాక్య చోదితయై యా తీర్థంబున స్నానంబొనర్చి పరిశుద్ధురాలయ్యె నెవ్వరై ననను పరిశుద్ధమానసు లగుచు నందు స్నానంబుజేయుదురో వారలకు వేదశాస్త్రంబులు యోగ జపతపోనియమంబులు తీర్థంబునిషేపణంబులేల నాతీర్థబిందు సంయుక్తం బగు గాలిసోకినను బ్రహ్మలోక ప్రాప్తింబొందుదురు. మరియు నా తీర్థోత్తమంబున స్నానంబు చేసినవారలు సూర్యాగ్ని సమానతేజులై వెలయుదురు యెన్నడును వైతరిణ్యాది నరకంబులం బొందరు యేనరుం డైన కామధేను సమంబగు నాతీర్థంబు గల్గియుండియు నితర తీర్థంబుల సేవింపంబోవుట గోక్షీరంబు సిద్ధంబై యుండ యర్కక్షీరంబు గోరుటకు సమానంబగు నేభుజాస్నానంబుగావించి వచించెద వినుండా తీర్థంబునందు స్నానంబుగావించిన వారిల కలభ్యంబేదియునులేదు. ముక్తియుం గర స్థంబై యుండు సత్యంబు సత్యంబు సత్యంబు యేనరుండైన యధ్యా యంబు పఠించు వినునతండు క్షీరకుండ తీర్థస్నానఫలంబునొందు నిశ్చయంబు.

మరియు ఋణవిమోచనతీర్థంబుగలదు దానిలో స్నానంబుజేసి దేవర్షి పితృతర్పణంబులు జేసినవారికి ఋణగతి యవిమోచనంబగును. తదుపరి జపతీర్థంబున స్నానంబు చేయవలెను తదుపరి నలతీర్థంబున నవ గాహనంబు మహాపుణ్యంబు తదుపరి సుగ్రీవ తీర్థంబును నీలతీర్థంబును గవాక్షతీర్థంబును: గజ, గవయ, శరభ, కుముద, సార, పనసాది వానర కల్పితంబులగు తీర్థంబు లనేకంబులు గల విభీషణ తీర్థంబు మహా పాతకపాశనకరంబు మహాపున్నతంబు మునీంద్రులారా సకలతీర్థంబుల ప్రభావంబును వినుపించిరి.

కద్రూవ శాపవిమోచనము.

మహనీయ గుణగర్భిష్ఠులగు శౌనకాదిమునీంద్రులు సకలపురాణార్థవిశారదుండగు సూతుని కిట్లనిరి. ఓపౌరాణికోత్తమా కద్రూ వినత లేవరితనూజలు కద్రూవేల ఛలంబున సపత్నింబరిభవించె పిమ్మట ఖీర కుండతీర్థంబున స్నానంబుచేసి యెట్లు ఆదోషంబువలన విముక్తయయ్యె. నాతెరంగంతయు సవిస్తరంబుగా నెరుంగింపు మనిన సూతుండిట్లనియె. ఓమునీంద్రులారా పూర్వంబున ప్రాజాపతి పుత్రికలగు కద్రూవినతలు కశ్యపుబరిణయంబై తత్ప్రసాదంబునొంది యుండిరందు కద్రువు శేషం వాసుకార్యద్యనేక పన్నగంబులంబడసె నినత అరుణ గరుడులను పుత్రుల నిర్వురంగాంచె యిట్లుండ కద్రు వొకసమయంబున నంతికంబున సంచరించుచు నుచ్చైశ్రవుంగాంచి కపలంబు జేయందలంచి వినత బిలిచి ఓ వినతా యీయశ్వంబు నీలవాలంబై ప్రకాశించెడు జూడుమాయనిన నాబిడి ఓకద్రూ ఈయశ్వరాజంబు శ్వేతివాలంబై యుండ నీలవాలంబని యేల వచించెదవనియె నిట్లాయిర్వురు వివాదంబుచేసి పరాజయంబు నొందిన వారలు దాసీభావంబు నొందునట్లు ప్రమాణంబుగావించిరంత కద్రువు నిజతనూజులగు సర్పరాజంబుకడకుంబోయి ఓపుత్రులారా నే దాసింగాక నుండునట్లు శ్వేతంబగు నుచ్చైశ్రవు వాలంబు నీలంబుగా జేయుండన వారలంగీకరింపకయుండ కద్రువు రోషమూర్ఛితయై జనమే జయుండు సేయు సర్పయాగంబున నాశనంబు నొందుండని పుత్రులకు శాపంబొసంగ వారలలో కర్కోటకుండనువాడు దీనుండై జననిపాదంబులపయింబడి యోతల్లీ నేనుచ్చైశ్రవాసంబు నీలంబుగాచేసెద భీతి బొందకుమని యాఋణంబు స్వభోగంబుచే మచ్చైశ్రవు వాలంబంజన క్రమంబుగా చేసెనంత కద్రూవినతలు యుగాంతకాలంబున యోగనిద్రా విరాజితుండగు ఆదినారాయణునకు శయనంబును శశాంకశంఖమాణిక్య ముక్తైరావణకారణంబగు సముద్రోపాంతంబుననుండు నుచ్చైశ్రవుంచేరి రంత వినతకృష్ణవాలంబగు దేవరాజ వాహనంబుగాంచి దుఃఖితయై

కద్రువకు దాసియైయుండ తార్క్ష్యుండుండంబువెడలి గిరిమాత్రశరీరుండై హుతాశనుంబోలె దేవరిల్ల నాతనిదేహ మహాత్మ్యంబున కచ్చెరువంది నిర్జరులనేకవిధముల బొగడిరి. భువనత్రయంబును భీతిబొందె నంత నతండ మారుబ్బలంబు నెక్కించుకొని మాతృసమీపంబుజేరిన కద్రువు వినతంగాంచి ఓచేటికా నేనానాలయంబునకు బోవగోరెద నీవును నన్ను నహింపుము నీపుత్రుండగు గరుడుండు మత్పుత్రులవహించునని యాజ్ఞాపింప వినతగరుడుంగాంచి మోనందనా నీవీసర్పంబులు మోయుమనిన నతండు జననీవాక్యంబుల నంగీకరించి యాసర్పములవహించె. వినతయు కద్రువను వహించె నంతతాక్ష్యుండు సహస్రాంశురథసమీపంబునకు వేగంబునంబోయిన చండకిరణు రశ్మిమండలంబుల వేడిమికోర్వనోపక నురగంబులు నుర్వింగూలిన కద్రువ సహస్రాక్షు ననేకవిధంబులంబొగడి తత్పరినాదాపాదిత జలాసారంబుల పుత్రులకెల్ల శాంతిగావించె నంత సరీసృపంబులు గరుడుగాంచి యిటులనిరి.

ఓరీ చేటిపుత్రా ద్వీపాంతరములజూడ మాకభిప్రాయము గలదు గాన మమ్మునహించి యచటికిం బొమ్మనిన నాతండిట్లగావించి యొక సమయంబున వినతంగాంచి యిట్లనియె. వోజననీ నేయురగంబుల మోయుటకును నీవీకద్రువను మోయుటకును గారణంబేమి మరియు నన్నీయురగంబులేల చేటీవుత్రాండాయని వచించెద రిదియంతయు నిజం బెరుగింపుమనిన వినత యిట్లనియె. వోతనయా నేఘూర్వంబున నూర యగు భగనిచే లఘమున పరాజితనై దాసినై తి తత్కారణమున నేను చేటీపుత్రుండని పిలువంబడుచు నీయురగముల మోసెదవు నేనీకద్రువను మోయుచున్నదాన నేనేమిసేయుచునని ఖిన్నయై యెరుంగించిన తార్క్ష్యం డీదాస్యబేలాగునంబాయు నించుకు జేయందగిన కార్యంబెద్ది యనిన వినత నీవిప్పుడ నర్పముల కడకుంబోయి యీదాస్య విమోచనంబున కుపాయంబడుగుమనిన నతండాక్షణాంబు సర్పముల కడకుంబోయి వో యహీంద్రులారా మీరేదియైనం గోరిన నదిచెచ్చియిచ్చెద మాకీదాస్య

విమోచనముగావింపుడనిన పన్నగము లమృతంబుగోరిన నాతండట్ల
దెచ్చియిచ్చెదనని వచించి జననీసమీపంబునకుంబోయి యా తెరం
గంతయు నెరుంగించి యమృతాపహరణమునకుంబోయెద నాకలి పుడ
మెడు భక్ష్యంబొసంగుమనిన వినత యోపుత్రకా సముద్రమధ్యమమున
నుండు దుశ్చరిత్రులగు శబరులం భుజింపుము వారలయందొక విప్రుండు
శబరీసంగ కౌతుకియైయుండు నతం డగ్నియుంజొచ్చె బ్రహ్మతేజంబున
కంఠంబు దహించు వానినెరింగి పరిత్యజించుము నీశరీరంబంతయు
మరుదాదిదేవతలు రక్షింతురుగాక యని దీవించి యంపిన గరు
డుండాక్షణంబ శబరాలయమునకుంబోయి వారలనెల్ల భక్షింపుచుండ
నొక బ్రాహ్మణుండు గిరిధరం బ్రవేశించు విహంగముల విధంబున విశ్వ
తంబగు గరుడుని కంఠబిలంబున బ్రవేశించు శబరులలోనుండి కంఠంబు
దహింప వయినదేతయుండెరింగి యోవిపుడా నీవు పాపకారివియైనను
వధ్యుండవు కావు గాన త్వరితముగ కంఠము వెడలుమనిన నతండు
మదాశ్చర్యయగు శబరినివెడలి మనివేడిన గరుడుం డట్లొనర్చె నంత నా
విప్రుండు నిషాదీసహితుండై యధేచ్ఛంజనియె. నంతఖగోత్తముండా
శబరులనెల్ల భక్షించి యతిశీఘ్రమున నిజజనకుండగు కశ్యపుమునీంద్రుం
జేరి యోతపోధనా మదీయ మాతృదాస్య నివానార్థంబై యమృతంబు
దేవంబోయెద నాకాహారంబొనంగుమని వేడిన కశ్యపుండిట్లనియె.

ఓ నైనతేయా పూర్వంబున బ్రాహ్మణవంశ సంభవులగు సుప్ర
తీక విభావసులను భ్రాతలిర్వురు విత్తవిరోధంబుచే పరస్పర శాపంబులం
బొందిరి వారలలో సుప్రతికుండు షడ్యోజనోచ్ఛ్రాయంబున తద్విగుణా
యామవిస్తర సంయుతంబగు గజంబయ్యె విభావసుండును త్రియోజనో
చ్ఛ్రాయంబును దశయోజన నిస్తృతంబగు కూర్మంబయ్యె నిట్లాయిర్వురు
పూర్వవైరంబున పరస్పరజయంబునుగోరి యాసలోవరంబున యుద్ధంబు
గావించుచున్నవారు వారలభక్షించితితృప్తుండవై యమృతంబు దేవం
బొమ్మని యాజ్ఞాపింప గరుడుం డాక్షణంబు మహాకాయంబులగు గవ

కచ్ఛపంబున నఖంబులంగొని యొకతీర్థ సమీపసంబుగకుం బోనతత్తిర జంబుసు మహాహ్వాచ్ఛాయంబగు రోహిణియంబడునగంబొ గరుడుం గాంచి శ్రీయోశతయోజనాయతంబగు మదీయశాఖనై యిగ్గడకచ్ఛపం బుల దీవింపుమనిన నతండట్లొనర్ప యాశాఖపయిం గూర్చుండ నది భగ్నంబయ్యెనని నాశాఖ నవలంబించి యధోముకులై తపంబొనర్చు వాలకిల్యమునీంద్రులంగాంచి యిదిభూమింబడిన ఈమునినసంఘంబులకు బాధయగునని దానంగొని యంబరంబునంబోవుచు జనకాజ్ఞచే నిర్జనం బగు నగంబున నాశాఖవిడిచి గజకచ్ఛపంబుల భక్షించి తృప్తుండై యమృతాహరణార్థంబై బోవుచుండ దినంబున మహాశ్వాతంబులయ్యె నంత నింద్రుండు బృహస్పతింగాంచి యోతపోధనా యీయుశ్వాతంబు లకుం గారణంబెవెగింపుమనిన నతండిట్లనియె. ఓపాకశాసనా పూర్వంబున భవజ్జనకుండగు కశ్యపుండు జన్మంబుగావింప సకల సురసంఘంబులు మునీంద్రులును యజ్ఞభారంబులంగొని యరుదెంచుచుండ నీవాసమయం బున గోప్పదజలంబుల మజ్జనంబు గావించువారలను అంగుష్టప్రమాణ దేహులును యజ్ఞసంచారయుతులగు వాలఖిల్య మునీంద్రులంగాంచి పరిహాసంబు జేసితివిగాన నామునీంద్రులు క్రోధజ్వలితాననులై యింద్ర శత్రులగు పుత్రుండు కశ్యపునకు దయించుమని హూంకారంబుగావించిరి గాన గరుడుండు పుత్రుండై యుద్భవించి యిప్పుడు అమృదాహరణంబు గోరి యరుదెంచుచున్నవాడు గాసనీయుశ్వాతంబు లయ్యెడునని వాచ స్పతి యెరింగించిన యింద్రుం డాక్షణంబ యమృతరక్షకులగావించి గరు డుండమృతంబు గొనిపచ్చుచున్నవాడు వీరలతిప్రయత్నంబున రక్షింపు డని యాజ్ఞాపింప వారలియ్యకొని యాయుధపాణులై యుండ పక్షీంద్రుం డును నచటికి మహావేగంబునంబోవ వారలు భీతిల్లి యస్త్రశస్త్రంబులం గొని యుద్ధంబు సేయుచుండ సుపర్ణుండు కొందర తుండాగ్రంబుకొందక పక్షంబుల ఖండించుచు పక్షవిక్షేపంబుగావింప భూళియాకసంబు గప్పె నంత త్రినేత్రప్రేరితుండగు పవమానుండాభూళిభుజంబు నిరసించిన ఖగేం ద్రుండు క్రోధదీప్తుండై రుద్రవసు మరుదాది సురసంఘంబులనెల్ల పక్ష

తుండంబులం బీడింప వారలును భీతులై పలాయనంబునొంది రంత పుకోభాగంబున జ్వలింతు నగ్నిం గాంచినదీజలంబుచే శాంతింబొందించి యొకభ్రమచ్చక్రంబుజూచి రక్షింప్తాంగుండై న దంతరాళంబున బ్రవే శించి నతిభయంకరరూపంబులై జనంబుల దర్శనమాత్రంబున భస్మంబు గావింప నోపు యహీంద్రద్వయంబుగాంచి వానిశిరంబుల కాలంద్రొక్కి యమృతంబెత్తుకొని యంతరీక్షంబునం బోవుచుండ రమాపాధుండేతెంచి యోవైనతేయా నీప్రతాపంబునకుమెచ్చితి వరంబువేమమని యాన తిచ్చిన ఖగేంద్రుండు ప్రీతుండగు రమానాధుంగాంచి యోకమల్లామనో హరా నాకెల్లప్పుడు జరామరణంబులు లేక యుండునట్లును ప్రసాదింపవే యనియడిగిన నారాయణుం డంగీకరించి యీపరంబొసంగి యంతర్ధాన గతుండయ్యె నంత నాఖండలుండేతెంచి యాగరుడుని వక్షంబులపై కులి శంబువేచిన నతండానవ్వుచు పాకశాసనంగాంచియిట్లనియె యోపురు హూతా త్వత్కులిశ పాతంబువలన నాకువేదన గలుగనేరదు అయిన వొక పర్ణంబొసంగెద చాసనిదినఫలోద్యోగంబగునని యొక పర్ణంబొసంగ సకలసురమునిసంఘంబు లాతిపవర్ణంబులను స్థిరత్వంబునకుమెచ్చి సుప ర్ణుండని పొగడిరంత గరుడుండింద్రునితో మరలనిట్లనియె. యోపురం దరా నేసచరావరాత్మికంబులగు సకలలోకంబుల వహింపంజాలను భవాదృశ సహస్రంబులై ననుు నాకుయుద్ధంబున లక్ష్యంబుగావు నీవేమి సేయనోపుదువనిన నిర్జరనాయకుం డతనిసామర్థ్యంబున కాశ్చర్యంబు నొంది శాంతంబుగా నతనితో నిట్లనియె-

ఓకగేంద్రుడా ఆజరుండనమృతుండనగు నీఅమృతంబేల దీనినొరు లకిచ్చిన వారలు జరామరణవర్జితులై మాకంటె నద్రకులై మమ్ము బాధింతురు గాన మరలనాకిమ్మన నతండింద్రుగాంచి యోసురనాయకా నేయమృతంబుగొనిపోయి యూరగులకిచ్చి నామాతృదాస్యంబు బాపెద విమ్మట వారలుపయోగింపకమున్న నీవాయమృతము గొనుమన దేవేం ద్రుండు ప్రీతుండై వరంబువేమమనిన సుపర్ణుండు కపటంబుచే సుజనని

చాసింగాజేసిన యురగంబులెల్ల నాశనంబగునటు గావింపుమని వేడిన నింద్రుండావరంబొసంగె కంత గరుడుం డమృతంబుగొని యురగులకడకుం జని యోపన్నగంబులారా యమృతంబుతెచ్చి కలశంబులపై నుంచితి మీరలింకమజ్జననంబుగావించి పానంబొనర్పుండు మజ్జననీదాస్యంబు బాసెనని సర్వరాజంబు లంగీకరించె నింద్రుండాతరి యమృతంబుగొని దివంబురకుబోయి యధాస్థానమునందుంచె నాసమయమున భుజగంబు లమృతంబుగానక నదియంచిన దర్భలనాకుటవలన జిహ్మంబుల కుశాగ్ర తాడితంబులై ద్విధములయ్యె. నాటంగోలెదోములెల్ల ద్విజిహ్వలనం బరగె నమృతస్థితింజేసిన దలుపవిత్రంబులయ్యె నివ్విధంబున గరుడుండు జననీదాస్యమివాపి కపటమున నీజనవిదాసుంజేసుకొనిన కద్రువుంగాంచి కోపమున భర్తృవరిచర్య కరుగాకియుండుమని శాపంబొసంగి యధేచ్ఛం బోయే నంత కద్రూవినతలు భర్తృసమీపమునకుబోవ నామునిపుంగ వుండు కిర్వుకగాంచి కోపసంరక్తలోచనుండై లోదురాత్మకా వినతంగ పటమున కుంబరాజతంజేసితివిగాన మత్పరిచర్యకుందగవు యేమనుజుం డైనను యేయంగనయైనను పరులంగపటముగావించి జయమునొందు దురో వారలు మహాపాదకులనంబడుమను తత్సంభాషణముగావించిన నరుండు బ్రహ్మహత్యా సురాపాన స్వర్ణస్తేయాది దోషములబొందు పిమ్మట నరకమునంబడుమరు. మరియును భలజేతృ పంజ్తిభుజించు వాడతి దారుణ నరకమునొందు మరియు నతని దర్శనముగావించినది రెండు పాపశాకక్తెతి సూర్యునైన జలమునైన వావకునై నవిలోకింప వలయు యచట నతండు వసించునచట నివానముగావించిన వారలెల్ల నరకప్రాప్తులగుదురు గాన మత్సమీపననుండకుమని కద్రువినను దిక్కా రముజేసి న్వచశీలయగు వినతం బరిగ్రహించె నిట్లు కశ్యప మహాము మునీంద్రుచే నిరసింపంబడి యతని పాదపతితయై విలపింపుచున్నను నతడంగీకరింపకపోయిన వినతయిట్లనియె. ఓమునీంద్రా మత్బంగినిం దయాశుండవై రక్షింపు మజ్ఞానమున పాపముగావించె క్షమింపుము

లోకమున భవాదృశులగు సాధులెల్ల దయాళువులై యుండురుగదా యనివేడిన వినతంగాంచి కశ్యపుం డిట్లనియె.

ఓ వినతా యీపాపమునకు శాంతియొనర్చినంగాని యీమురా చారింగై కొననే మమ్మారువచించె నిశ్చయంబనిన వినతయిట్లనియె. ఓమునీంద్రా యీపాపమునకు నిష్కృతిగావించి దత్పరిహార్యమొట్లగు నది వచింపవేయనివేడిన సతండు కొంతదడవు చింతించి యిట్లనియె. దక్షిణసముద్రతీరమున విముక్తిదంబగు పుల్లగ్రామమున పాపవినాశంబగు క్షీరసమంబున బొకతీర్థముగలదు కద్రువచటికింబోయి స్నానంబొనర్చిన మాత్రమున దోషవిముక్తియగు నట్లుగావింపక ప్రాయశ్చిత్తాయుతము లొనర్చిన నీదోషము నశింపదని కశ్యపుండు వచించిన కద్రువు పుత్ర సహాయనియై కతిపయదినముల క్షీరవరంబునకుంబోయి విజితేంద్రియ యుక్తియతయునై సంకల్పపూర్వకముగా స్నానంబొనర్చితిత్రయంబు పవాసముండి చతుర్దివసమున అదరపూర్వకముగ స్నానముజేయుచుండ అశరీరవాణి యిట్లనియె. ఓవనితా ఈతీర్థమున స్నానముజేయుటంజేసి గరుడోక్తశాపము నశించె భర్తృశిరోఘ్రిషణమున కపర్దరాలవై తివి భలజేత్మదోషము నశించె నింక భర్తృ సమీపమునకుం బొమ్మతండు నిన్నుం బరిగ్రహించునని వచించిన కద్రువు యాయశరీరవాణికి వంద నముగావించి యాతీర్థమునకు ప్రదక్షిణముజేసి పుత్రసహితయై భర్తృ సమీపమునకుంబోయె నంతనామునీంద్రుండు క్షీరసరోవరముల స్నాన ముగావించి ధూతిపాపయగు కద్రువంగాంచి ఆత్మశిరోఘ్రిణమున కంగీ కరించెను. ఓమునీంద్రులారా కద్రూశాపవిమోక్షణంబగు వృత్తంబెరుం గించితి యెన్నండయిన క్షీరసరోవరమున స్నానంబొనర్చిన ముక్తిం బొందు మరియును యేమనుజుండయిన యీయధ్యాయము భక్తి యుక్తుండై పఠించు వినునతండు క్షీరకుండ స్నానఫలమును అశ్వ మేదాదియజ్ఞఫలమును గంగాది సర్వతీర్థఫలమునుంబొందు నిశ్చయం బని శౌనకాది మునీంద్రులకు సూతుండెరుగించెను.

కపితీర్థ మహాత్మ్యము.

(రంభా శాపవిమోచనము.)

మహనీయగుణగరిష్ఠులగు శౌనకాది మునీంద్రులకు సకలపురాణాభిజ్ఞుండగు సూతుండిట్లనియె. ఓమునీంద్రులారా పూర్వంబున రాక్షసులగు రాక్షసులు మరణంబునొందిన పిమ్మట వానరులందరు గంధమాదనంబున కరుదెంచి సర్వలోకోపకారార్థంబై యొకతీర్థంబు నిర్మించి యీతీర్థంబున స్నానంబుగావించిన మానవులు విభూతిపావులై నరక దారిద్ర్యంబునొందక ముక్తిబొందుదురు యీతీర్థంబున నెవ్వండైన నిరంతరంబు స్మరించుచుండు నతండీపైన పరంపరలనొంది పిమ్మటపరమపదంబునొందు నీతీర్థంబుసకు సదృశంబులేక యుండునని వరంబులొసంగి రామచంద్రుకడకుంజని సమస్కార పూర్వకంబుగా ఓరఘువీరాయకా యీతీర్థంబునకు వృత్తమంబగు వరంబొసంగవేయని వేడిన రామచంద్రుండు ప్రీతుండయి యీకపితీర్థంబున స్నానంబొనర్చినవారలు గంగాది సర్వతీర్థస్నానఫలంబును అగ్నిష్టోమాదియజ్ఞ ఫలంబునుగాయత్ర్యాది మహామంత్ర జప ఫలంబునుంబొందుదురని వరంబొసంగె. సంతశశరేఖుండును నలువయు సహసాక్షుండును యముండును సరుణుండును ఆదిత్యుండును మరియునుంగల నిలింపులును అత్రియు భృగువు కుత్సుండును గౌతముండును పరాశరుండును కణ్వుండును అగస్త్యుండును సుతీక్ష్ణుండును విశ్వామిత్రుండును నారదుండును మొదలగు మహర్షులందరు యీరామదత్తవరంబగు తీర్థంబనేక విధంబులంగొనియాడయందు స్నానమొనర్చి యీతీర్థంబు కపీంద్రులచే నిర్మితంబగుటంజేసి కపితీర్థంబను ఖ్యాతిం బొందునని వచించిరి గాన నది సకల తీర్థోత్తమంబయి వెలయుచుండు నాకపితీర్థంబున ముక్తింగోరువారందరు స్నానమొనర్పవలయు. పూర్వంబున రంభ కౌశిక శాపంబున శైలరూపమునొంది యీతీర్థమున స్నానమొనర్చి మరల నిజరూపంబునొంజె ననిన శౌనకాది ఋషులిట్లనిరి.

ఓ బ్రహ్మర్షిశ్రేష్ఠోత్తమా విశ్వామిత్రుండేల రంభను నై లయగునట్లు శాపమునంగె పిమ్మట శిలాభూతయగు యామురాంగన యట్లాతీర్థంబు నకుపోయి స్నానమొనర్చి నిదియంతయు సవిస్తరంబుగ నెరింగింపు మని వేడిన సూతుండిట్లులనియె. పూర్వంబునకు శికాన్వయంబున విశ్వామిత్రుండను భూపలూముండుదయించి యొకానొక సమయంబున సేనా పరివృతుండయి నకల దేశంబుల సంచరించుచు వశిష్టాశ్రమంబునకుపోవ నామహాత్ముండు కామధేనుప్రభావంబున నతనికాతిథ్యంబొనంగిన తృప్తుడయి కామధేను ప్రభావంబెరింగి దానిం తనకిమ్మని వేడిన వసిష్ఠుండంగీకింపకపోయె నంత కౌశికుండు బలాత్కారంబున కామధేనువు గ్రహింపంబోయి తద్విసృష్టలగు మేచ్ఛాదులచే పరాజయంబు నొంది మహాదేవునారాధించి తత్ప్రసాదంబున నకల దివ్యాస్త్రంబులంబడసి మరల వశిష్టాశ్రమ సమీపంబునకుపోయి బ్రహ్మాస్త్రాదివ్యస్త్రంబులనెల్ల బ్రయోగింప నామునీంద్రుండు బ్రహ్మదండంబుచేనని యల్లవారించిన విశ్వామిత్రుండు పరాజితుండగుచు బ్రాహ్మణ్యంబునకై తపమొనర్పగోరి పూర్వదక్షిణ పశ్చిమ దిక్కులయందు ఘోరంబగు తపమొనర్చి యచ్చట విఘ్నంబునొంది వుత్తరాశాంబునకుంజని హిమవతంబున పాప వినాశినియగు కౌశిక నదీతీరంబున జితేంద్రియుండును నిరాహారుండును జితశ్వాసుండును జితక్రోధుండును గ్రీష్మంబున పంచాగ్నిమధ్యస్థుండును వర్షాకాలంబుల ఆకాశగుండును శిశంబుల జలమధ్యస్థుండునునై యత్యుగ్రంబగు తపంబు దివ్యవర్ష సహస్రంబులు గావింపుచుండ యింద్రాదులగు నిర్జరులు భీతిగలిగి రంభంగాంచి యిట్టులనిరి. ఓకామిదీమణీ హిమవచ్ఛైలంబున కౌశికీ నదీతీరంబున దుగ్రతపమొనర్చు విశ్వామిత్రుకడకుంజని తత్తపంబునకు విఘ్నమొనర్చుమనిన నది సురలంగాంచి ఓ త్రిదశ పుంగవులారా విశ్వామిత్ర మహాముసీంద్రుం డతిక్రూరుండు సన్నుంగాంచి శాపమొసంగుగాన నేభయంబునొందెద మీరలు దయాపరులయి నన్నికార్యంబున నిమోగింపక రక్షింపుండనిన జంభారి యిట్లనియె. ఓవనితా భీతినొందకుము నీవతిసుందరరూపంబునొంది యా

ముసీంద్రు మోహింపంజేయుము నేనును నీవెంట నయందెంచెద ఈమన్మ
థుండును కోకిలాలాపమధురుండగు వసంతుండును నరుదెంతురనిన
రంభయు విశ్వామిత్రాశ్రమంబునకుపోయి మనోహర విచ్చేష్టితంబులు
గావింప మదనుంతును మనంబున నానందంబుగావించె నంత ముని
పుంగవుండా రంభగాంచి సంశయంబునొంది శతక్రతున్నృతంబు విఘ్నం
బుగా నెరింగి క్రోధ సంరక్తలోచనుండై యిట్లనియె.

ఓరంభా నీపతిదారుణంబగు శిలారూపంబునొంది వర్షశతాయుతం
బులుండుము పిమ్మట నొకబ్రాహ్మణునిచే రక్షింపంబడి స్వరూపంబు
నొందితివని శాపంబొసంగె నాక్షణంబ నదియు శిలారూపంబునొంది
బహుకాలంబు విశ్వామిత్రాశ్రమ సమీపంబుననుండె నంతనామునీం
ద్రుండును మహోత్తరంబగు తెపంబుగావించి వశిష్టవాక్యంబున రావి
న్యములభంబగు బ్రాహ్మణ్యంబుజెందె నాయాశ్రమంబున నగస్త్యశిష్యుం
డగు శ్వేతుండను ముసీంద్రుండు చిరకాలము మోక్షముగోరి తపంబు
గావింపుచుండ నంగారకయను వొక రక్కసి మేఘుస్వన మహాస్వన
యగుచు మూత్రరక్త పురీషాముల వర్షించుచు మరియు ననేకవిధంబుల
నాముసీంద్రుని బాధింప నతండు వృద్ధుడయి కౌశికసుత కోపమొందిన
శిలంగొని నాయస్త్రసంయోగ్యంబు గావించి యారక్కసిపైవై వ
నదియు నానిశాచరిననుగమించె. నానక్కచరియు భీతింబొంది దక్షిణ
సముద్రతీరంబుననుండు కపితీర్థంబున మునింగిన నాశిలయు అనుగ్రహయై
యచటికింబోయి యా రాక్షసశరీరంబునంబడియె. నంత రంభయు కపి
తీర్థమజ్జన ప్రభావంబున శిలారూపంబువిడిచి నిజరూపంబునొంది కుసుమ
ధారావర్షితయు దివ్యవిమానారూఢయు దివ్యాంబర విరాజితయు హార
కేయూరకటకవరాభరణ భూషితయు ఊర్వశ్యాది సఖీపరివృతయునగుచు
యూకపితీర్థ మహాత్మ్యం బనేకవిధంబులంబొగడి శశిభూషణుండగు రామ
నాదు సేవించి యమరావతికింపోయె నారాక్షసియు పూర్వంబున
ఘృతాచి యనుపేశ్యారత్నం బదియును కుంభజన్మశాపంబున రాక్షసీ

రూపంబునొందియుండి యిప్పుడాతీర్థంబున స్నానంబొనర్చి మరల్వింబున నిజరూపంబునొందె. ఓమునీంద్రులారా యిట్లీతీర్థంబున ఘృతాచీ రంభ లిరువురు అగస్త్యశినవుండగు శ్వేతమునీంద్రు ప్రసాదంబున రాక్షసి శిలా రూపంబులవిడిచి కపితీర్థప్రభావంబున నిజరూపంబులంబొందిరి గాన జనుండు సకలప్రయత్నంబులనందు స్నానంబుగావింపవలయునని శౌన కాది మునీంద్రులకు సూతుండెరుంగించెను.

మరియు గాయత్రీ సావిత్రీ తీర్థంబులు మహోత్తమంబులు వాటిలో నవగాహనం బనశ్యంగరణీయంబు.

మరియు ఋణవిమోచనతీర్థంబుగలదు. దానిలో స్నానంబుజేసి దేవర్షి పితృతర్పణంబులు జేసినవారికి ఋణగతయు విమోచనంబగును.

తదుపరి దేవతీర్థంబున స్నానంబు జేయవలెను. తదుపరి నల తీర్థంబున నవగాహనంబు మహాపుణ్యంబు.

" తదుపరి సుగ్రీవ, తీర్థంబును, నీల, తీర్థంబును, గవాక్ష, తీర్థం బును, గజ, తీర్థంబును, గవయ, తీర్థంబును, శరభ, తీర్థంబును, కుముద, తీర్థంబును, సార, తీర్థంబును. "

పవసాది వానర కల్పితంబులగు తీర్థంబు లనేకంబులు గలవు.

విభీషణతీర్థంబు మహాపాతక నాశనకరంబు మహోన్నతంబు మునీంద్రులారా సకలతీర్థంబుల ప్రభావంబును వినుపించితిని.

వింటిరా మునీంద్రులారా రామేశ్వర మహాత్మ్యంబు.

శ్రీరామలింగస్వామి సేవాకైంకర్యాదులవలన నచ్చే ఫలముల వివరణ.

మరియు రామలింగప్రభావంబు మాహాత్మ్యంబుజెప్పెద సావధానచిత్తులై వినుండు శ్రవణమాత్రంబున సకలపాపంబులు నశించును శ్రీరామచంద్రులచే ప్రతిష్ఠింపబడిన రామలింగంబును నేమనుజుండైన దర్శించెనేని వానికి పునర్జన్మంబులేదు ముక్తుండగును. మునీంద్రులారా రామలింగ మహాత్మ్యంబు నెవ్వరు వర్ణించగలరు నాకు తోచినంత వివరించెద.

తదుక్తంస్కాందే॥ శ్లోకాః॥ రామప్రతిష్ఠితంలింగం యఃపశ్యతి పరస్యకృతం । సరవరోముక్తిమాప్నోతి శివసాయుజ్యరూపిణీం॥

సచ్చిదానందమద్వైతం సాంబంరుద్రంప్రయాతివై । రామేశ్వరాఖ్యంయల్లింగం రామచంద్రేణపూజితం॥

తస్యస్మరణమాత్రేణ యమపీడాదినోభవేత్ । రామలింగేశ్వరం లింగంయేచ్ఛయతి సకృన్నరాః॥

కిందానైకింప్రతైస్తేషాం కింతస్యాభిః కింమధ్వరైః । రామేశ్వర మహాలింగం మానవాన్నార్హతేనరం।శ్రోతవ్యంకీర్తితవ్యంచస్మర్తవ్యం ముముక్షుభిఃఇతి॥ వింటిరా మునీంద్రులారా.

ఏమనుజునకైన ధనుష్కోటితీర్థస్నానంబును రామనాథసందర్శనంబునుగల్గు నతనికి గంగాస్నానంబువలన కార్యంబులేదు యేమానవుండైన గటికావ్యయకాలంబు రామనాథునిం జింతించు నతండిరువదియొకకులంబు నుద్ధరించి శివలోకమునకునుండు నెవ్వండైన యొకదినంబున రామనాథుని దర్శించిన నతండిహంబున ధనవంతుండైయుండి యంతమున రుద్రత్వంబునొంది రామనాథమహాలింగ సేవవలన గలుగనిఫలంబితర ధర్మంబుల నెన్నడైనను గలుగదు. ఎవ్వడైన జీవితకాలమధ్యంబున నొకానొకప్పుడైన రామనాథ దర్శనముసేయని నతండు పితృబీజ

సంభవుండుగాడు శంకరుండని చెప్పంబడు నే మనుజుండైన రామనాథా
లయంబు దారవులచే నొనర్చు నతండు త్రికోటి కులవంసయుతుండై
స్వర్గ సుఖంబులబొందు, యెవ్వండైన యష్టకంబులచే గావించునతండు
నై కుంతంబునొందు, శిలాసమూహములనొనర్చు నతండు బ్రహ్మ
పదంబునొందు, యెవ్వండైన స్ఫటికాదిశిలాభేదంబులం గావించునతండు
విమానవరంబునొంది శివలోక సుఖంబులంబొందు. యేమనుజుండైన
తామ్రంబుల నొనర్చు నాతండు శివధ్యానస్థితుండై శివసామీప్యంబు
నొందు, యేమనుజుండు రజితంబులనొనర్చు నతండు శివసామీప్యంబు
నొంది మహాదేవుచందఁబున నిరంతరంబుమోదించుచుండు, యెవ్వం
డైన భక్తియుతుండై స్వర్ణంబుచే నొనర్చు నతండు శివసాయుజ్య
రూపిణియగు ముక్తిబొందు, లోకంబున హేమంబున నాశివాలయంబు
నొనర్చిన ధనాఢ్యుండును మృత్సమూహంబుల నాయాలయబుంగావిం
చిన దరిద్రుండును వీరిరువురును సమానఫలంబు నొందుదురు.

యెవ్వండయిన రామనాథాభిషేక సమయంబున రుద్రాధ్యాయం
బును చమకంబును పురుషసూక్తంబును త్రిసువర్ణంబును పంచశాంతియు
పావమానాదికంబును జపించునతండు నరకంబునొందడు. యేనరుండైన
పంచకవ్యంబుల నామనాథమహాలింగ స్నానంబుగావించు నతండా
ఋణంబున కల్పజన్మార్జితపాపంబులం దొలఁగు. మధుస్నానంబుజేయిం
చిన మనుజుండు పాపరాశింబాసి బ్రహ్మలోకంబునొందు. ఘృత
స్నానంబుగావించిన మనుజుం డఖిల జన్మకృతపాప సమూహంబులం
బాయు. క్షీరస్నానంబుగావించిన మర్త్యుండేకవింశతికులోద్ధారణం
బొనర్చి శివలోకంబునొందు దధిస్నానంబుజేయించిన నరుండఖిలపాప
వినిర్ముక్తుండయి విష్ణులోకంబునందు తిలతైలాభ్యంగనంబొనర్చి మాన
వుండు కుబేరగృహంబునవసించు. ఇక్షు రసంబుల స్నానంబుచేయించిన
మనుజుండు చంద్రలోకంబునందు లికుచామ్ర రసాసారంబున మజ్జనంబు
జేయించిన నరుండు పితృలోకంబునందు నారికేళంబుల స్నానంబు

గావించిన మానవుండు బ్రాహ్మహత్యాది మహాపాతకంబుల నాశనంబు జేయు. మరియు రామనాథాభిషేకార్థంబై మృష్టమంబే నరుండొసంగు నతండింబున చిరాయువై సకలసమృద్ధులంబొందుఁ తామ్రకుంభంబొసంగిన మనుజుండు దేవేంద్రత్వంబు నొందును. రౌప్యకుంభ ప్రధానంబు గావించిన జనుండు పరమేష్ఠిలోకంబునందు హేమకుంభదానంబుచేసిన నసుండీశ్వర లోకమునందు రత్నకుంభదానంబుగావించిన మానవుండు శివసారూప్యంబునందు యేమనుజుండైన గోదానంబుగావించు నతండశ్వమేధఫలంబునొంది దేహాంతంబున ఈశ్వరలోకంబున కరిగి శివ రూపధారియై వెలయు మహాక్షేత్రంబగు రామేశ్వరంబున రామనాథ సన్నిధియందు వసించునతండు ముక్తింబొందు జనంబుల కాయువృత్వరి తంబుగ నరుగు. లోకంబున రామనాథమహాలింగంబు పూజించి వీక్షించి వినిన స్మరించిన వారలకు దుర్లభంబెద్దియులేదు. రామనాథ సేవింపంబోవుచుండు మనుజుంగాంచిన సకలపాపములు భీతింనొందు. రామనాథు వీక్షించువారికి వేదములు శాస్త్రములు తీర్థయాత్రలేల యేనరుండయిన చందన కుంకుమ, కోష్ట, కస్తూరి, గుగ్గుల సరళాదుల నొసంగు నతండు ధనాఢ్యుండగు ముక్తాభరణ వస్త్రాదుల నొసంగువా డెన్నండును దారిద్ర్యంబు నొందడు యెవ్వడైన సమాహృతంబులగు గంగాతోయంబున రామనాథ మహాలింగాభిషేకంబు జేయు నితం డీశ్వరునకుం బూజ్యుండు నిందుకసందియంబులేదు. ఏపర్యంతంబుమను జులకు జరామరణంబుగల్గు సంరాక సకలలోకనంద్యుం డుతిపూజ్యుం డును స్తుత్యుండునునగు రామనాథుని భజింపవలయు, సకలపురాణంబుల శాస్త్రాదుల మనాథపూజాకాత్మశంబ ధర్మంలేదుగాన భక్తియుక్తులై మహాకారునిండగు రామనాథేశ్వరు భజించి వారలు భూలోకంబున పుత్రదారయుతులై బహుభోగంబులంబొంది దేహాంతంబున శాశ్వదం బగు ముక్తింబొందుమరు. ఓమునీంద్రులారా రామనాథప్రభావ మంబెరుం గించితిరి. ఇంక నేవున్యాకథ వినగోరెనరో వచింపుడన శౌనకాదులు ఓసూ శా

శ్రీరామలింగస్వామి ప్రతిష్ఠాకథను మునులడుగుట.

శ్రీరామలింగప్రతిష్ఠా శ్రీరామచంద్రుం డెవ్విధంబునజేసె దానికథ సవిస్తారంబుగా వినువింపుమని యడిగిన సూతుండు ప్రీతుండయి మునివాతంబుతో నిట్లనియె.

ఓమునీంద్రులారా శ్రీరామచంద్రుండు సుగ్రీవాది వానరసైన్యంబుతో సమగ్రంబుదాటి సువేలాద్రిపై విడిదిజేసియున్నయడ రావణాసురుండు సౌధంబుపై కెక్కి సైన్యంబుల జూచుచుండ సుగ్రీవుండు సహింపజాలక వాయువేగంబుతోపోయి రావణాసురుని కిరీటంబులు దన్నిన నవి నధఃపాతంబులయ్యె నతండు గృహాంబులోనికిపోయి రాక్షస సైన్యంబులంబంపిన పోరు ఘోరంబయ్యె నతికాయ మహాకాయ ధూమ్రాక్ష తామ్రాక్ష నరాంతక దేవాంతక ప్రభృతిమూలబలంబులు మడసినపిమ్మట శ్రీరామభద్రుండు రావణ కుంభకర్ణుల వధించిన బ్రహ్మాస్త్రపాతితుండగు దశగ్రీవునిగాంచి విద్యాధరాది సకలదేవసంఘంబులు మునీంద్రులు బహుసంతోషించి రాఘవేంద్రుని స్తుతియించి నింద్రాదులు పుష్పవర్షంబు గురిపించిరి.

అంత శ్రీరామచంద్రుండు విభీషణునకు పట్టాభిషేకంబుజేసి సీతా సౌమిత్రిసమేతుండయి కపిసైన్యంబులతోడ రాగ గంధమాదన పర్వతంబునకు వచ్చిన నగస్త్యాది మునీంద్రులు సంతోషించి వినుతించిరి.

ఓరఘునాయకా నీవులోకానుగ్రహకారివి రావణవధంబుగావింప భూతలంబున జనించినవాడవు తాటకదేహసంహారివి అహల్యా ముక్త సంధాయివి పాదపంకజ రేణుండవు హరకోదండ భంజనుండవు మైథిలీ పాణిగ్రహణోత్సవశాలివి రేణుకాపుత్ర బరాజయకారివి పితృవచనంబు సత్యంబుగావింప సైదేహీ లక్ష్మణసహితుండవై యరణ్యంబున కరు

దెంచితివి భక్తునకు పాదుకాయుగళంబొసంగి శరభంగ మహాముసీంద్రు నకు కైవల్యంబొసంగితివి విరాధ ప్రాణనాశనంబు గావించితివి గృధ్ర రాజ సఖుండవైతివి మాయామృగ మారీచగర్వంబు వారించితివి కబంధుంబరిమార్చితివి శబరీపూజనంబంగీకరించితివి నుగ్రీవసఖ్యంబు గావించి వాలింబశేత తిలయంబకనిచితివి మహాగంభీరంబగు సముద్రం బున సేతుబంధనంబుగావించి రావణాది సకలరాక్షస పుంజంబులవధించి లోకత్రయంబునుం గాంచితివి. మతియును సంసారాంధీని సంతార పోతః పాదాంబుజ ద్వయుండవు భక్తార్తిసంహారివి సచ్చిదానందరూపుం డవు సర్వలోక సృష్టిస్థిత్యంత హేతుభూతుండవు కరుణామూర్తివి సభక్త రక్షణ దీక్షితుండవు మమ్ములగావుమని పలువిధంబుల ప్రార్థించి యగ స్త్యాదు లూరకయుండిరి.

ఓతపోధనులారా నేసర్వమానవులచే విశుద్ధికొరకు సేవనీయుం డును దృష్టిగోచరంబగు జంతువు మోక్షభాజనంబగు అట్లయినను శాంతులు నిరహంకారులు యథాలాభసంతుష్టులును సర్వభూత దయా భులును ఉత్తమతేతులగు ముసీంద్రులకు నిరంతరంబు నమస్కరింపుచుండు గాన బ్రాహ్మణ్యదేవుండనై మీయొక్కకార్యంబువేడెద రావణపథంబునం గలిగిన పాతకంబునకుం బ్రాయశ్చిత్తం బెరుంగింపుడినిన ముసీంద్రులిట్ల నిరి. ఓ జగన్నాథా యోసత్క్రతూ మహాపుణ్యంబును విముక్తిదంబగు సీగంధమాదనపర్వతంబుర లోకోపకారార్థంబయి శివలింగప్రతిష్ఠగావిం పుము దానవీనశాననవధ దోషంబునశించు లింగస్థాపన పుణ్యంబు వచింప చతుర్ముఖుండయిన సమర్థుండుగాడు యీగంధమాదనంబున నీచేస్థాపితంబగు శివలింగదర్శనంబున జనంబులకు కాశిలింగావలోకన ఫలంబుకన్న కోటిగుణిత ఫలంబుగల్గు నిందుకు సందియంబులేదు మరియు నాలింగంబు భగవన్నామంబుచే రామలింగంబని ఖ్యాతింబొంది కాష్ఠపుంజంబుల దహనుండుంబోలె సకలపాపంబుల నాశనంబు చేయు చుండుగాన ఓకరుణాకరా విగ్రహలింగస్థాపనంబున కాలస్యంబు సేయకు

మని మునీంద్రులుపలికిన రామచంద్రుండు ద్విముహూర్తంబగు పుణ్యకాలంబు నిశ్చయించి మహాబలుండగు హనుమంతుంగాంచి యిట్లనియె.

ఓహనుమంతా నీవతిత్వరితగమనంబున కైలాసంబునకేగి యొక దివ్యలింగంబునుదెమ్మని శ్రీరాముండానతిచ్చిన తక్షణంబున మహావాయువేగంబున కెగసి కైలాసంబునకరిగి తపోనిష్ఠంజేయ పార్వతీసహితుండై శివుండు ప్రత్యక్షుంబై లింగంబొసంగిన మారుతి యేతెంచుచుండె.

అగస్త్యాది మునీంద్రులు పూజీకంబు జేయించుటకొక్కతంబైన లింగంబును, శ్రీరామచంద్రుండు జానకీసహితుండయి సంకల్పంబుచేసి జ్యేష్ఠశుద్ధ దశమీ బుధవారంబున హస్తానక్షత్ర సంయుక్త గరజీకరణ వ్యతీపాత యోగపంచాంగ శుద్ధిబూచి కన్యారాశియందు చంద్రుండును వృషభరాశియందు సూర్యుండును విలసిల్ల మహాపుణ్యస్థలంబగు గంధమాదనపర్వతంబుమీద వైదేహీకృతసిగతానుయ లింగంబును బ్రహ్మహత్యాది నివారణార్థంబు ప్రతిష్టించె.

తదుక్తంస్కాందపురాణే॥శ్లో॥ రామరామమహాబాహోకాలోవ్యత్యేతినాంప్రతం । జానక్యాయుతకృతంలింగంసైకతంలీలయావిభో ॥

తల్లింగంస్థాప యస్యాద్యమహాలింగా మనుత్తమం । శుభైవ తగ్వచనంరామో జానక్యా సహితస్వరం॥

మునిభిస్సహితఃప్రీత్యాశతక్రాతుకమంగళం । జ్యేష్ఠమాసేసితేపక్షే దశమ్యాంబుధవాస్తయోగే॥

గరజీచవ్యతీపాతేవ్యాచంద్రేవృషేరవౌ దశమ్యాంయోగేమహాపుణ్యే గంధమాదనపర్వతే॥

సేతునాదమహాదేవంలింగమూపధరంహరం । ఈశానంకృత్తివసనం గంగాచంద్రకళాధరం॥

రామోపిస్థాపయామాస శివలింగమనుత్తమం।లింగస్థంపూజయామానరాఘవస్సాంబమీశ్వరం॥

లింగస్థస్సమహాదేవః పార్వత్యామహేశంకరః । ప్రత్యక్షమేవభగవాన్దత్తవాన్సర్వముత్తమమితి॥

వింటిరా ముసీంద్రులారా యీవిధంబున రామచంద్రుండు ప్రతిష్టించిన సైకతలింగంబును నేమానవుండు దర్శించినను కథవినిన రామనాధసేవాఫలంబును కైవల్యంబును లభించును.

ఓముసీంద్రులారా యివ్విధంబున శ్రీరాఘవుండు సైకతలింగంబును స్థాపించి పూజించుచుండగా హనుమంతుండు లింగద్వయంబును దెచ్చి శ్రీరామునకు సమర్పించి వందనంబొనరించి సీతాదేవిచే నిర్మింపబడిన సైకతలింగమును శ్రీరాములు పూజించుటజూచి రోషావేషంబుతో కత్యంత క్రోధోద్రేకుడై దుఃఖలోచనుండై దీనరహకుండగు శ్రీరామచంద్రులతో నిట్లనియె.

ఓదేవా నేదురాసుండ లోకంబున క్లేశంబునకై జనించితి నేక్రూరకర్ములగు నక్తంచరానీకంబులచే ననేకవిధంబుల ఖిన్నుండనైతి నావంటిపుత్రునే వనితయుంగాంచకయుండిన మేలు నేభవసాగర నిమగ్నుండ వైభవదీయ సేవచేతను యుద్ధంబుచేతను బహుప్రకారంబుల ఖిన్నుండనై యనంత దుఃఖంబు నొందితి సుగ్రీవుండుకార్యార్థంబై విభీషనుండు రాజ్యార్థంబై నిన్ను సేవించిరి నేనిశ్వేతుకంబుగ నిన్ను సేవించుచున్నవాడ యనేక వానరానీకంబులో నన్ను కైలానంబునకుంబోయి లింగంబుదెమ్మని యాజ్ఞాపించితిని నేను త్వరితంబుగ కైలాసంబుజేరి పినాకింబొగడి తత్ప్రసాదప్రాప్తంబగు లింగంబుగొని యరుదెంచితి

నీవిప్పుడు సైకతలింగస్థాపనంబుజేసి దేవమునిప్రభృతులంగూడి పూజించెదవు నేకైలాసంబున నుండిదెచ్చిసలింగంబు వ్యర్థంబయ్యె నేమండ భాగ్యుండ భూభారంబునకై జన్మించితి యీయుపాఖ్యానంబు సహింపజాల నేనేమి నేయుదు నీచేనవమానితుడనైతి శరీరంబు విసర్జించెదనని యనేక విధంబుల వచించి క్రోధశోకాకులుండై నమస్కరించిన రఘునాథుండు నవ్వుచు సర్వదేవ మునీంద్రులు చూచుచుండ నీతనినాశ్వాసింపుచు నిట్లనియె.

ఓయంజనేయా నీయొక్క శక్తినాకుదెలుసును జాతుండు సుజాయ మానుండును మృత్యునాతకంబడకపోరు సమస్తజీవములు తాను జేసిన కర్మములచే నిరయంబై నరకంబు నొందుదురు. నిరంజనుండును నిరామయుండునై న పరమాత్మ నెరుంగుము.

ఓయంజనేయా నేను సర్వంబు నెరుంగుదు జాతుండును జాయ మానుండు మృతింబొందుదురు. సర్వజంతువులు స్వకర్మంబుల మృతిం బొంది నరకంబు నొందుదురు. పరమాత్ముండు నిర్గుణుండై ప్రకాశించు గాన నీతత్వంబెరెంగి శోకింపకుము లింగత్రయ నిర్ముద్రంబును నిరంజనం బును నిరాశ్రయంబును నిర్వికారంబగు పరమాత్మనెరుంగుము తత్వ జ్ఞానబోధకంబగు శోకంబు నొందకుము యెల్లప్పుడు జ్ఞానంబునొంది యుండుము సంతతంబును స్వయంప్రకాశంబగు పరమాత్మం భజింపుము తత్వజ్ఞానవిరోధకంబగు దేహాదులయందు మమతయుంచకుము నిరంత రంబు ధర్మంబుభజింపుము. ప్రాణిహింస గావింపకుము సజ్జనుల సేవిం పుము యింద్రియంబుల నిగ్రహింపుము యితరదోషంబు లెంచకుము. వశిష్ఠాదులం బూజింపుము అశుభంబుమాని సత్యంబ నిరంతరంబు పలు కుము ప్రత్యగ్బ్రహ్మైక్యతాజ్ఞానంబు లేకపోవుటవలన వస్తుజాలంబుల యందు మోహంబుగల్గెడు శోభనాశోభనంబులభ్రాంతి యదార్థంబుగ గల్పింపంబడు పదార్థంబులంజెల్ల మోహాతిశయనంబున శోభనంబు

లభ్యాస్తంబులగు భ్రాంతచిత్తులగువారలకు రాగంబుజనించు దేవ తిర్య
జ్మనుష్యాదులలో రాగద్వేషాదులంగూడు మానవులు ధర్మాధర్మనశం
తులై నిర్ణయంబు నొందుచుండు అతిశోభనంబులగు చందనాగరు
కర్పూరాదులే శరీర స్పర్శమున మలినంబునొందు నాశరీరంబెట్లు సుఖ
కరంబగు మరియు భక్ష్యభోజ్యాదిపదార్థములే శరీరసంగమువలన శిష్టం
బగు నాశరీరంబెట్లు సుఖకరంబగు మరియు సుగంధియు శీతలంబగు
తోయంబే యంగ స్పర్శంబున మాత్రంబగు నాగాత్రంబెట్లుసుఖకరంబగు.

ఓహనూమంతుడా నేబంపాసరోవరంబున జానకీనద్వేషార్థంబు సంచ
రించుచుండ నీవరుదెంచి సుగ్రీవసఖ్యంబొసరించి బహుయోజన విస్తా
రంబుగల నుదధియు నాయాసంబున తరించి సీతంజూచి నాయానవాలం
దిచ్చి లంకగాల్చి మరియు ననేక యద్భుత కార్యంబులంగావించి జానకి
యంగుళ్యంబుదెచ్చి నాకిచ్చి నాదుఃఖంబుదీర్చిన ఆపద్బాంధవుండవు.

ఓవాయునందనా పరమార్థం బెరుంగించెద వినుము. సంసార
గర్తంబున కించిత్తైన్యం బయిననులేదు. మానవుం డజ్ఞానంబుజేసి
జన్మంబునొంది పిమ్మట వార్ధిక్యంబును మరణంబునుంబొంది మరలం
బుట్టుచుండు అజ్ఞాన నివృత్తిగల్గినేని సుఖంబుగల్గు నది జ్ఞానంబువలనం
గలుగుగాని కర్మాదులవలనం గలుగనేరదు. వేదవాక్యంబగు జ్ఞానంబె
పరబ్రహ్మంబని యెరుంగుము అజ్ఞానంబు విరక్తునకుంగలుగుగాని యిత
రులమంగలుగదు. ఆచార్యప్రసాదంబున యజ్ఞానంబుగలుగు యేమను
జునకయినను మనంబున కామాదులు వర్తించుచుండు నతండు మృతుం
డగు యెవ్వడయిన జ్ఞాననిష్ఠుండయియుండు నతండు పరబ్రహ్మంబు
నొందు లోకంబున మెలుకొన్నవానిని నిద్రించువానిని భుజించువానిని
చరించువానిని కృతాంతుండు క్రూరుడై సంహరింపుచుండు సర్వంబును
తుచ్ఛంబులగు వుచ్ఛిత్తంబులగు నవియెల్లను భ్రమసంబునొందు నంయో
గంబులు విప్రయోగంబునొందు జీవితంబు నిధనంబునొందు లోకంబున

పక్వఫలంబునకు పతనంబుకంటె భయంబెట్లు లేకయుండు నట్ల నకల జనంబులకు మరణంబుకంటె మరియొక భయంబుగలుగదు మరియును దృఢస్తంభంబగు గృహంబెట్లు కొంతకాలంబునకు జీర్ణంబయి నశించు నట్ల మానవులు జరామృత్యు వశంగతులయి నాశనంబునొందుదురు లోకంబున మానవుల కహోరాత్రగమనంబున నాయుర్వ్రియంబగు చుండు ఆత్మంగూర్చి శోకింపు మితరులపై శోకించనేల లోకంబున మనుజుం డెచటనున్నను యెక్కడికి బోయినను మృత్యు ననుసరించి వధించు శరీరంబు వయఃప్రాప్తంబగుచుండ శిరోరుహంబులు శ్వేతంబు లగు జరయ శ్వాసకాదులు నాక్రమించు అర్ణవంబున కాష్ఠద్వయంబు సంయోగంబునొంది కొంతకాలంబునకు పిమ్మట వియోగంబునొందు కరణి నీమార్గంబునసుండు మనజుండును సంచరించుటనుం గలసి కొంత దవ్వరిగి పిమ్మట యధేచ్ఛజనువిధంబునను భార్యాపుత్రక్షేత్ర ధనాది కంబులు సంయోగ వియోగంబుల నొందుచుండు నదిస్థిరంబుగా దందుకు చింతింపందగదు మనుజుండు జన్మించిన మృత్యువుంజనించి కాలంబెరింగి వధించు నందుకేమియుం బ్రతికారంబులేదు.

గావున నాంజనేయా నీవు బుద్ధిమంతుడవు నీకు తెలియనియర్థం బులు లేవుగాని వత్సామత్సమంబున నీవుత్సహించి కుత్సితంబులగు భీభత్సకార్యంబులు నేయకు మతీమ ర్త్యంబులగు కృత్యంబులు మృత్యుం జయునిపై జెల్లునా నివ ర్తించునుగాని ప్రవ ర్తించవుగావున దురత్యంబులు మాను మంచకున శంకలేక లోకశంకరు శంకరుద్భుంకించిన కింకరులకే నంక దగులుననిగాని శంకాక శేఖరుండు దలంకడని శ్రీరామచంద్రుం డుపదేశించిన నేదదీరిలేచి నమస్కారంబులు నేయుచు స్తుతించెను.

ఓశ్రీరామచంద్రా, అశ్రితపారిజాతుడవు, సీతామనోహరుడవు, దీవజనావనుండవు, వైకుంఠనాథుండవు అఘవినాశుండవు మూరివినుతుం డవు, సర్వగీర్వాణ వరేణ్యుండవుగాన నీకు మ్రొక్కెదననుచు ననేకవిధం



బుల సీ శా రాములస్తుతించిన ప్రసన్నులై సకలమునీంద్రులు వినుచుండ శ్రీరామభద్రుండు వానర శ్రేష్ఠాద్యేవాది దేవుడును దివ్యప్రభావుండును, సదాశివుండగు సాంబమూర్తికి యపరాధంబు జేసుటచే నింతహానికరం బయ్యెనింతటినుంచి వీవెవ్వాడు శివద్రోహంబు సేయుగా శివద్రోహి కనేక భవంబులు దురితంబులు భరితంబులయి నిరతంబు బాధించు వేధించు ఛిదించు క్రోదించు సాధించు విరోధించు నిరోధించుననుచు బోధించిన నాంజనేయుం డంజలి బద్ధుండయి యుండిన వత్సా నీవుదొరలి పొరలిన

హనుమత్కుండ ప్రభావము.

హనుమల్లింగ ప్రతిష్ఠాది మహాత్మ్యము.

గుంట హనుమత్కుండంబని త్రిలోకవిశ్రుతంబౌ నిందులో స్నానంబులు జేసినవారికి పంచమహాపాతకంబులయిన భగ్నంబులౌను, నీవుకదలించుటచే గంగాధరుని జటాజూట విశ్రుత గంగాజలంబులచే నీకుండంబు నిండె నావున గంగా యమునా కావేరీ గోదావరీ గోమతి మొదలగు నదులకంటె పవిత్రాతితరంబై పుణ్యలోకంబు లొసంగు నీహనుమత్కుండ సన్నిధిని సవిధానంబుగా శ్రాద్ధంబొనరించి తిలతర్పణంబు జేసినవారి పితరలు తృప్తులయి పుణ్యలోకంబులు జేరగలరు దురాచారుం డెవ్వడేని జేయడేని వాని జన్మంబు వృధాజన్మంబగును జీవన్మృతినిభంగి నిహ లోక పరలోకంబుల వికలుండగును ప్రకటంబిదియని నమ్మవలయునని చెప్పి నీవు దెచ్చిన లింగంబు ప్రతిష్ఠించుమని జెప్పిన రామలింగేశ్వర స్వామి కుత్తరప్రదేశంబున హనుమల్లింగంబు ప్రతిష్ఠితంబయ్యె. నిప్పటికి రామలింగస్వామికి మారుతివాల వెష్టంటుననవళిత్రయంబు నిదర్శనం బిచ్చుచున్నదని జెప్పిన శౌనకాది మహర్షులు మహాశ్చర్యంబునొంది సంతోషించి సూతా యీకధ బహువిచిత్రంబు బహుపవిత్రంబు పాప లతాల విత్రంబీకధ యేపురాణంబులో వివరింపబడియె ననియడిగిన సూతుండు మునీంద్రులారా వ్యాసప్రోక్తంబున స్కందపురాణంబులో కధ యిదయనిన సంతసించి లోకద్రోహియగు రావణాసురుని జంపుటచే

బ్రహ్మహత్యసంభవించినదని చెప్పితి విది యాశ్చర్యంబు బ్రాహ్మణుని వధించిన బ్రహ్మహత్య సంభవించుగాని రాక్షసునిజంపిన బ్రాహ్మణ

రావణాసురుని జన్మప్రశంసా బ్రాహ్మణ్యశిద్ధి హేతువ.

హత్యకేమి కారణంబని యడిగిన మునులారా రావణుండు బ్రాహ్మణుండు చతుర్ముఖ బ్రహ్మకు అగస్త్యుండు కుమారుం డతనికి విశ్రవసుండు తన యుండయి మహాతపోనిష్టాగరిష్టుండై తపంబుసేయుచు నిల బిలా సంయోజనంబున కుబేరుండను మహాధనాధ్యుండగు పుత్రునింబడిసిన నది జూచి సుమాలి యను రాక్షసుండు తత్సమీపంబున తపంబు సేయుచు కుబేరశదృశుండగు దౌహిత్రునిం బడయగోరి విచారించి తన పుత్రియగు కైకేసిని బిలిచి యిట్లనియె.

ఓతనయా నీవు విశ్రవసుం బ్రేమించి పుత్రుం బడయుము. వాడు మహాబలాధ్యుడవునన నామె నట్లు విశ్రవసుంజేరి నమస్కరింప నాతపస్వి యాయమవృత్తాంతమెల్ల దెలుసుకొని వోసాధ్వి నీకోరిక సిద్ధించునుగా నిసాయాహ్నంబున సమాగమం బగుటవలన నీకుద్భవించు పుత్రులు క్రూరులు కుచ్చితులుగానుందురన, నావనిత భయాక్రాంతు రాలయి గడగడవడకంచుండ నాతపోధన్యుడు దయాళుండయి నీకు మూడవకుమారుండు యాగ్యుడు విష్ణుభక్తుండుగా జననంబయి నీభంశ మును పావనముజేయు. మరియు జననకాలంబున నారావంబొనర్చుట వలన రావణాసురుండని యతనికిపేరు లోకవిశ్రుతంబయ్యె తదనంతరం బున మహాదంష్ట్రుండును మహాకాయుండును లోకభయంకరుండును దురాచారుండును దుశ్శీలుండునగు కుంభకర్ణుండు సంభవించె తదుపరి శూర్పణఖ ముద్భవించెను. నాపై వేదశాస్త్రమార్గ ప్రవర్తకుండును ధర్మశీలుండును బుద్ధిమంతుండగు విభీషణుండు బుట్టె గావున రావణా సురుండు బ్రహ్మ బీజోత్పన్నుండగుటచే బ్రహ్మహత్యసిద్ధించె. మునీంద్రు లారా శ్రీరామభద్రుండు శివలింగప్రతిష్టావనంబు జేసుటచే బ్రహ్మహత్యా

విమోచ నియమ తీర్థంబును కల్పితంబయ్యె. ఆతీర్థంబులో నవగాహనంబు జేసినవారికి మహాపాపంబులు భస్మంబగునని చెప్పిన శౌనకాది మహాముని లశ్చర్యాశ్చర్యానందభరితులయి సూతు ననేక విధంబుల గొనియాడిరి.

శ్రీరామచంద్రులు బ్రహ్మహత్యా విమోచనతీర్థకుండ భైరవ ప్రతిష్టాదులు జరిగించిన మహాత్మ్యము.

ఆవలికథ యానతీయవెయని మునులడుగ పౌరాణిక శ్రేష్ఠుండిట్లనియె. ఓమునులారా మీరడిగిన స్థలంబున నొక బిలముండంగని దానిపై శ్రీరామచంద్రుండు మంటపంబుగట్టించి క్షేత్రసంరక్షణార్థంబై భైరవ ప్రతిష్ఠగావించె నాబిలమందే బ్రహ్మహత్య మగ్నంబై యున్నది మరియు రామనాథ మహాలింగంబునకు దక్షిణంబుగా శివార్ధ శరీరిణి యగు పార్వతియు పాశ్వంబుల సూర్యచంద్రులును పురోభాగంబున నందికేశ్వరుండను యున్నవారు రామేశ్వరలింగంబునకు పూర్వభాగంబు మొదలుకొని యష్టదిగ్భాగంబుల నింద్రాది దిక్పాలకు లెనమండ్రుగురును కాపున్నవారు మరియు విఘ్నేశ్వర షడానన వీరభద్రాదు లచ్చటచ్చట నివశించి రామనాథక్షేత్ర రక్షణజేయుచున్నవారు మునీంద్రులారా శ్రీరామచంద్రుండు రామలింగప్రతిష్టజేసి పూజార్థంబై బ్రాహ్మణులనిలిపి వారికి యనేక భూషణాంపరాదు లొసంగి యనేకంబులగు నగ్రహారంబు లిచ్చినిలిపె మరియు శ్రీరామలింగమహావిభవం బొక్కటి విన్నవించెద సావధాన చిత్తులై వినుండు పూర్వకాలంబున శంకర నామధేయుండగు పాండ్య దేశాధిపుండు వేటమార్గంబున నసేక సైన్యంబుతో వేటకాండ్ర వెంబడించుకొని మహాఘోరంబగు విపినంబులో నసేక క్రూరమృగంబుల సంహరింపుచు భక్ష్యార్హంబులగు వరహ శరభ సారంగాది మృగంబుల హింసింపుచు చలరేగి వేటలాడుచు నతని సమానంబగు నొక శరంబు వ్యాఘ్రంబుపై వైచిన నది దప్పించుకొనిపోయె నాబాణంబు నొక్క-

మునిదంపతులకుబగిలి యావృద్ధులిద్దరు మృతిజెంది రంతట నాదివుత్రుండు మహాక్రోశంబున దుఃఖంపుచుండ నచ్చటి ఋషిగణంబులు నోదార్చి నొక్క మహాకలకలంబగు ధ్వనివెడలిన రాజువిని విషన్నుండై నచ్చట కేగిజూచిన వృద్ధ బ్రాహ్మణ మిథునంబు మరణంబు నొంది పడియున్న చింతాక్రాంతుండై నేనింత పాపాత్ముండ జీవించిన ఫలంబేమి యీ శరీరంబేల నగ్నిహోత్రంబులోబడనై చి భస్మంబుగావింతుననియు యుద్యుక్తుండై లేచి మోహావ్యవాహ బ్రాహ్మహత్యానిస్పృత్తిక్రోరకీ దేహంబు నీలోవై చి భస్మంబుగావింతు బ్రాహ్మణదంపతులమరణంబువలన బ్రహ్మ హత్యయు స్త్రీహత్యయు రెండుసంఘటించె. నోమునీంద్రులారావినుండు నవద్వారంబులుగలిగి చర్మమాంసాస్థి మేదోమాజ్జాది దుర్మలినసిక్తంబై బుద్బుదాకారంబై కామక్రోధ లోభ మదమాత్సర్య మోహాదియుక్తం బయి పరద్రవ్యపరదారానక్తంబయిన యీదేహంబు కాల్చుటే మేలని నిశ్చయించితినని వినిపించి విలపించి మంత్రులపుత్రుల బిలిపించి రప్పించి రాజ్యభారం బప్పగించి కాష్ఠంబులు దెప్పించి యగ్నిజ్వాలగావింపుడని యారాజు యాజ్ఞాపించిన మంత్రులు రోదనంబుజేయుచు నగ్నిప్రజ్వల నంబుగావించిన రాజు స్నానాదిక్రియలు నిర్వర్తించి పరిశుద్ధుండై మునీం ద్రులకు నమస్కారంబులు గావించి మహాదేవుని మనస్సులో ధారణా వశంబున నిల్పి యగ్నిహోత్రంబులో జొర నిశ్చయించు సమయంబున నాకాశంబున లోక విదితంబుగా నొక ధ్వని వినపించెను.

ఓరాజా అసలంబున దేహంబు నృద్ధినొందుచునే యుండునుగాన నిన్నిమిత్తనుగగ్గంబు నీకేల ప్రత్యహంబును సేతుస్నానంబు సేయుచు శ్రీకామలింగస్వామిని పదితీర్థ పుణ్యామృతంబుల నభిషేకంబుల సేయుచు గంధపుష్పాక్షతంబుల భక్తిపూర్వకంబుగా నర్చించుచును సంపన్నంబగు నన్నంబులు భక్ష్యభోజ్యాది పదార్థంబులు నివేదించుచునుండిన పాపంబు భస్మంబగు నిన్నిమిత్తంబుగా నగ్నిలోబడిన దేహంబే భస్మం

బొనుగాని పాపంబులు సంచితంబులయి వదలకనే యుండునని యశరీర వాణి వినబడిన మునీంద్రు లాశ్చర్యంబునొంది.

శ్లో॥ గచ్ఛశీఘ్రంమహారాజరామనేతుంవిముక్తిదం । రామనాథ స్య మాహాత్మ్య మజ్ఞాత్వాస్మాభీరీరితమితి॥

ఇవ్విధంబున బ్రాహ్మణోత్తము లుపదేశించిన రాజేంద్రు డనుజ్ఞ గొని గంధమాదనంబునకుబోయి యాకాశవాణి వినిపించిన ప్రకారంబు నేతుస్నానంబున రామలింగార్చనంబును యథాశాస్త్రంబుగా జరిగించిన సంవత్సరాంతంబున రామనాథస్వామి కటాక్షించి ప్రత్యక్షంబయిన నారాజు బహునిధంబుల స్తోత్రంబులుజేయ నారంభించె.

ఓరామనాథా, ఓఉమానాయకా, నన్నుంగావుము కృపాళుం డవై బ్రహ్మహత్యనివారింపుము, స్త్రీహత్యావిమోచనము జేయుము ఓత్రిపురనాశకా నీవు మహాదేవుడవు, కాలకూటవిషాదివి దయాసింధుం డవీస్త్రీహత్యం బాపుము ఎోవిరూపాక్షా నన్నుం గృహదృష్టిం ననలో కించి మదియ్యంబులగు పాపంబులనాశనంబుజేయుము. ఓకామాంతకా ఓరాఘవేశ్వరా త్వత్కటాక్ష వీక్షణంబున నన్నుం బరిశుద్ధునిగా జేయుము. ఓమార్కండేయభయత్రాణా, ఓమృత్యుంజయా, ఓయన్య యా, నన్నుం నిష్పాపుంజేయుము. ఓశంకరా నన్ను వేదోక్తాచార యోగ్యుంగాజేయుము. ఓదేవా నీవుసూర్యుదయంబుల హరించితివి రామదేవుండవు, దేవదేవుండవు అనంత సచ్చిదానంద స్వరూపుండవు, వృషభ ధ్వజుండవు, రామనాథుండవు నీకనేకవందనంబులు గావించెద మదియ్య పాతకంబులహరించి నన్నుం గావవేయని స్తుతించు నాభూపా లకు ముఖంబుననుండి యతిభయంకర రూపంబును, రక్తశిరోరుహయు, నిలవ్యస్తధరయు క్రూరయబ్రహ్మహత్య వెడలినంగాంచి.

పరమశివుండు పార్వతీ నీబ్రహ్మహత్యలు రెండును విడివడెను గదా జడవకు నుడివడినినీశిరంబుబడలిక దీరును నీనేనంబుజేరి నీరాజ్యంబు పాలించుమని యనుగ్రహించిన భక్తనత్సలా నీపాదంబులపై భక్తివదల కుండ నీస్తోత్రంబు విన్న జడివినవారి కిహపర సౌఖ్యంబులు గృపనేయు మని గోరిన ననుగ్రహించి యంతర్ధానంబునొందె మునీంద్రులారా యివ్విధంబున స్కాందపురాణంబులో జరిగిన వృత్తాంతంబు మీకు ప్రత్య యార్థంబు స్వల్పాస్వల్ప తరంబుగా సూచించితి యీవిధంబున పాండ్యే షుండు పవిత్రుండయి రామనాధస్వామిచే నాజ్ఞ గైకొని స్వస్థైర్యం బుతో పట్టణంబు ప్రవేశించి యథాసుఖంబుగా రాజ్యపరిపాలనంబు గావించెనని జెప్పినవిని మునీంద్రులు మహానందభరితులై మహాశ్చర్యంబు నొంది సూతా రాజుచే మృతినొందిన బ్రాహ్మణమిథంబునం కేమిగతి యయ్యెనని యడిగిన మునులారా మృతిబొందిన తల్లిదండ్రుల జూచి వారికుమారుండు మహారోదనంబుసేయ నచ్చటి మునులేతెంచి రాజ హాకృత ద్రోహంబునకు చింతించు నతనిని నోదార్చి యీకుమారా వీరికి దుర్మరణంబు సిద్ధించిన దిందుకు నీవు దుఃఖించిన వినియోగంబు లేదు దైవకృత్యంబులకు మనుష్యులేమిచెయ్యగలరు జెజాతస్యమరణం ధ్రువంబని శాస్త్రంబెరుంగవాయని బహుప్రకారంబుల నోదార్చిన తన తలిదండ్రుల కగ్నిసంస్కారంబు నిర్వర్తించి యస్థి సంచయనంబుచేసి మునుల యాజ్ఞాక్రమంబున హాలాస్య నగరంబు బయలుదేరి రామేశ్వరం జేరి సేతువులో నస్థినిక్షేపనంబు గావించి సపిండీకరణాది పరలోకక్రియలు గావించిన నారాత్రి స్వప్నంబున నతని తల్లిదండ్రులు విమానారూఢులై శంఖచక్ర గదాదిధారులయి వైకుంఠనగరంబునకు బోయినట్లుకన్నులకు ప్రత్యక్షంబైన సంతోషించి హాలాస్యనగరంబుకుజేరి వృత్తాంతంబంతయు బ్రాహ్మణునకు వినిపించిన సంతోషించి మునీంద్రులారా రామనాధ మహాత్మ్యంబు నవిస్తారంబుజెప్ప నెవ్వరికి శక్యంబుగాదని సూతుండువిని పించిన సంతోషించి సూయరామలింగప్రతిష్టచేసిన తదనంతరంబున జరిగిన వృత్తాంతంబు వినిపింపుమని యడిగిన మునీంద్రులారా స్వామిని

ప్రతిష్టించి శ్రీరామచంద్రుండు సౌమిత్రియు జానకియు సుగ్రీవుండు మొదలగు నమస్తసైన్యంబులు స్తోత్రంబులు జేసిరి సక్రమంబుగా వినవలయును.

శ్రీరామలింగస్వామిని,

శ్రీరామచంద్రుడు, దేవఋషి, మునులు, వానరులు, మొదలగు

సమస్తమైనవారలు స్తోత్రంబులు జేసిన

శ్లోకంబులు.

శ్రీరామచంద్రః ॥ శ్లో॥ నమోమహాత్మసేతుభ్యం మహిమాయాయశూలినే । స్వపదాంబుజభక్తార్తిహారిణేసర్వహారిణే ॥ నమోదేవాదిదేవాయ రామనాథాయసాక్షిణే । నమోవేదాంతవేద్యాయయోగినాంతత్వదాయినే॥సర్వదానందపూర్ణాయవిస్వనాథాయసంభవే । నమోభక్తభయచ్ఛేద హేతుపాతాబ్జరేణవే ॥ నమస్తేకిలనాథాయ నమస్సాక్షాత్పరాత్మనే । నమస్తేద్భుతసౌర్యాయ మహాపాతకనాశినే ॥ కాలకాలాయకాలాయ కాలతీనాయతేనమః । నమోవిద్యానిహంత్రేతే నమఃపాపహరాయచ ॥ నమస్సంసారతప్తానాంతాపన్నాశనహేతవు । నమోమద్బ్రహ్మహత్యాయానాశినేగరళాశినే ॥ నమస్తేపార్వతీనాథక్లాసనిలయాప్యయ। గంగాధరవిరూపాక్ష రక్షమాంసకలాపదః ॥ తుభ్యంపినాక హస్తాయనమోమదనహారినే । భూయోభూయోనమస్తుభ్యంసర్వవస్తానుసర్వదేతీ॥

ఇవ్విధంబున శ్రీరామచంద్రుండు స్తుతించినవెనుక లక్ష్మణుండు.

నమస్తేరామనాథాయ త్రిపురఘ్నాయ శంభవే । నమఉగ్రాయ భీమాయమహాదేవాయసాక్షిణె ॥ సర్వజ్ఞాయవరేణ్యాయ వరదాయహరాయతే । శ్రీకంఠాయనమస్తుభ్యం పంచపాతకభేదినే ॥ నమస్తేస్తుపరానంతసత్యవిజ్ఞానరూపిణె । నమస్తేభవరోగఘ్నస్థాయినాంపతయేనమః॥ పతయేతస్కరాణాంతే వహనాంపతయేనమః । గణానాంపతయే తుభ్యం విశ్వరూపాయసాక్షిణే ॥ తత్రతత్రపదద్వంద్వే భవతోభక్తిరస్తుమే । అస

న్మార్గైగతిర్మాభూద్భవతఃశృపయావిభో ॥ పార్వతీజీవితేశాయగణేశస్యాం దనేవినే । నమస్తేసూర్యచంద్రాగ్ని లోచనాయకవర్ధినే ॥ నమశ్శివాయ సోమాయ మార్కండేయభవచ్ఛిదే । నమస్సర్వప్రపంచస్య సృష్టిస్థిత్యం తహేతవే ॥ ఇతి ॥

ఇవ్విధంబున లక్ష్మణుండు స్తోత్రంబు జేసిన తదనంతరంబు సీతాదేవియు॥

శ్లో॥ పరమకారణశంకరధూర్జటే గిరిసుతా స్తనకుంకుమ శోభితః మమపతౌపరిదేహిమతింసదానవిమమాంతరపూరుషగోచరాం ॥ గంగాధ రవిరూపాక్ష నీలలోహితశంకర । రామనాథనమస్తుభ్యం రక్షమాంకరు ణానిధే ॥ నమస్తేదేవదేవేశనమస్తేకరుణాకర । నమస్తేభవ భీతానాంభవ భీతీవిమర్దన ॥ నాదత్వదీయచరణాంబుజచింతనేన నిర్ధూమభాస్కర సుతా ద్భయమాశుశంభో । నిత్యత్వమానుగతవాగనమృకండుపుత్రఃకింవానవ ధ్యతితవాశ్రియిణాంపరేశ ॥ పరేశపరమానంద శరణాగతపాలక । పాతిపి త్యం మమసతా దేహితుభ్యంనమోనమః ॥ దేవదేవజగన్నాథం రామ నాథకృపానిధే । తత్పదాంబోరుహగతానిశ్చలాభ క్తిరస్తుమే । నమస్సదా యరూపాయ రామనాథాయ శంభవే॥

ఇవ్విధంబున సీతాదేవి స్తుతించిన వెనుక నంగదుండు.

శ్లో॥ యస్యభాసాజగత్సాభాతియత్సత్కాశం వినాజగత్ । నభాన తేనమస్తస్మై శ్రీరామనాథాయసంభవే॥

జాంబవాగ్ఃసర్వానందోయదానందోనచతేపరమార్థతః । రామ నాథనమస్తుభ్యంపరమానందరూపినే॥

నీలః॥ యద్దేశకాలదిగ్భేదైర్నభిన్నంసర్వచాద్వయం తస్మై శ్రీరామే శ్వరాయాస్మై నమోభిన్నస్వరూపిణే॥

నలుఁ॥ బ్రహ్మవిష్ణు మహేశావ నాదవిద్యావిజృంబిత । నమోవి
ద్యావిహీనాయ తస్మై శ్రీరామేశ్వరాయతే॥

కుముదుఁ॥ యత్స్వరూపపరిజ్ఞానా త్కార్యాణాం పరమాణవఃl
కల్పితాఃకారణత్వేనతార్కికైఃపరమస్తికైఃll తదుహంపరమానందం
రామనాథంమహేశ్వరంlఆత్మరూపతయానిత్యముపాస్తేసర్వసాక్షినం॥

గవాక్షుఁ॥ అజ్ఞానపాశ బద్ధానాంపశూనాం పాపమోనం । రామే
శ్వరంశివం శాంతముపైమిశరణంనదా॥

గవయుఁ॥ నమామిజగదాధారం చంద్రచూడముమాపతింlరామ
నాథశివంనందే సంసారమయభేషజంl

శరభుఁ॥ అంతఃకరణమాత్మేతియదజ్ఞానాద్విమోహితైఃl భజ్యం
తేరామనాథంతమాత్మానం ప్రణమామ్యహం॥

గంధమాదనుఁ॥ రామనాథముమానాథం గణనాథంత్రియంబకంl
సర్వపాతక సుధ్వస్త ముపాస్తేజగధీశ్వరం॥

సుగ్రీవుఁ॥ సంసారాంబోధిమధ్యేమాం జన్మమృత్యుజరాగ్రహే ।
పుత్రదారధనక్షేత్రవీచిమాలాసమాకులే । మజ్జంతంహాంమండమండేచపతితం
సత్తసాగరే । క్రోశంతం రక్షమాంనాథరామనాథనమోస్తుతే॥

విభీషణుఁ॥ సంసారవనమధ్యేమాంవినిక్షిప్తంనిజమార్గతఃl శోభనాం
పదవీశంభో దేహిరామేశ్వరాధునా॥

నశ్వేవానరుఁ॥ నిందావందేషుసర్వత్ర జనితాత్మోనిషుప్రభో
కుంభీపాకాదినరకేపతితాత్మచపునస్తథా ॥ జనితాత్మచపుర్యోసౌకర్మశేషే
ణకుత్సితి । సంసారేపతితాసస్మాత్ రామనాథదయానిధే । అనాదదానవ
శ్వానీనాత్ క్రోశంతఃపాహిశంకర । నమస్తేస్తుదయాసింధో రామనాథ
మహేశ్వరమ్॥

ఇవ్విధంబున నందరుస్తుతించిన తదనంతరంబున బ్రహ్మేంద్రాదిత్యాది దేవతాసమూహంబు॥

బ్రహ్మ॥ నమస్తేలోకనాదాయ రామనాథాయశంభవే । ప్రసీద మమనశ్వేశ మమావిద్యావినాశయ॥

ఇంద్రుడు॥ యస్యశక్తిరుమాదేవీ జగన్మాతాత్రయీమయి । తమహంశంకరంవందే రామనాథముమాపతిం॥

యముడు॥ పుత్రౌగణేశ్వర స్కందౌవృషోయస్యచవాహనం। తంవైరామేశ్వరంవందే సర్వజ్ఞాననివృత్తయే ॥ యస్యపూజాప్రభావేన జితమృత్యుర్మృకండుజా । మృత్యుంజయముపాస్యేహంరామనాథంసదాశివం॥

కుబేరుడు॥ అహీశవిలసత్కర్ణ కుండలాభరణాయచ । లక్ష్మీరుణశరీరాయనమో రామేశ్వరాయవై ॥

ఆదిత్యుడు॥ నమస్తేస్తుమహాదేవ రామనాథత్రియంబక । దక్షాధ్వర వినాశాయనమస్తే పాహిమాంశివ॥

చంద్రుడు॥ నమస్తోభస్మదిగ్ధాయశూలినే సర్వమాలినే । రామనాథ దయాంభోధే సర్వపాపహరాయతే॥

అగ్నిడు॥ ఇంద్రాద్యఖిలదిక్పాలనంసేవితపదాంబుజ।రామనాథాయ శుద్ధాయ నమోదిగ్వాసనేనవా॥

వాయుడు॥ హరాయనిజరూపాయ వ్యాఘ్రచర్మధరాయచ।రామనాథ నమస్తుభ్యం మమాభీష్టప్రదోభవ॥

బృహస్పతి॥ అహంత్వాసాక్షినేనిత్యంప్రత్యగద్వయవస్తునే।రామనాథమమాజ్ఞాన మద్యనాశయతేనమః॥

శుక్రుడు॥ వంచకానా మలభ్యాయమహామంత్రార్థరూపినే । నమోస్తైవిశ్వవిహీనాయ రామనాథాయశంభవే॥

అశ్వినౌ॥ ఆత్మరూపతయానిత్యం యోనినాంభానతేహృది। అన
స్యభావవేద్యాయ నమస్తేరాఘువేశ్వర।

అగస్త్యః॥ ఆదిదేవమహాదేవీ విశ్వేశ్వరశివావ్యయ । రామనా
థాంబికానాథప్రసీదవృషభధ్వజ ॥ అపరాధసహస్రంమేక్షమస్వవిభుశేఖర।
మమాహమితిపుత్రాదాఅహంతాంమమనోచయ॥

సుతీక్ష్ణః॥ క్షేత్రాణిరత్నానిధనానిదారాఃమిత్రాణీవస్త్రీగృహాశ్చ
పుత్రాః।నైవోపకారాయహిరామనాథమహ్యంప్రయచ్ఛతమతోవిరక్తిం

విశ్వామిత్రః॥ శ్రుతాని శాస్త్రాణ్యపనిష్కలానిత్రయ్యప్యధీతావిఫ
లానినూనం।త్వదీశ్వరేచేన్నభవేద్భక్తిశ్శ్రీరామనాథేశివదేవశివేహరే ॥

గాలవః॥ దానానియజ్ఞాని రామస్తపాంసిగంగాది తీర్థేసునిమజ్జ
నాని।రామేశ్వరత్వాంననమంతియేతువ్యర్థానితేషామితవిచ్చయోత్ర॥

వశిష్టః॥ కృతానిపాపాదకిలానిలోకాస్త్వమేవరామేశ్వర భక్తి
యుక్తఃరమేతచేత్తానిలయంవ్రజేయుర్యదాంధకారోరవితేజసైన॥

అత్రి॥ దృష్ట్వాపిరామేశ్వరమేకదాసిస్పృష్ట్వా నమస్కృత్యభవంత
మీశ।పునర్నగర్భంసనరఃపమాయాత్కింత్వద్వయంతేలభతేస్వరూపం॥

అంగీరసః॥ యోరామనాథం మనుశోభవంతం పేత్యబంధూన్వణ
మస్మరేత।సంతారయేత్తానపిసర్వపాపాత్కమప్యతంత్యకృతార్థయాం॥

గౌతమః॥ శ్రీరాను నాథేశ్వరగూఢ మేతదవ్యక్తభూతం పరమేశ
తతం । త్యక్త్వాపద మూలంభజతాంనృణాంయేసేవాన్వీకుర్వంతిహితేపి
ధనాఢ్యాః॥

శతానందనః॥ వేదాంతవిజ్ఞానరహస్యవిద్ధిర్విశేయమేతత్థీముముక్షు
భిస్తూ।శాస్త్రీనినర్వానివిహాయదేవత్వత్సేవలంయద్రఘువీరనాథ॥

భృగుః॥ రామనాథతనపాదపంకజద్వంద్వవందనవిధూతకల్మషః
నిర్భయంవ్రజతీసత్ సుఖాద్వయంత్వంస్వయంప్రభుమతీవచిష్టనం ॥

కుత్సః॥ రామనాథతవపాదసేవ నంభోగమోక్ష వరదంసృణాం ! కారవాదినరతప్రణానంసకఃభూన్న భజతేరసన్రవాః॥

కాశ్యవః॥ రామనాథతవపాదసేవి నాంగ్రకింప్రతై రుతతపో భీరథ్వ రైః । వేదశాస్త్రజపచింతాయాచకింస్వర్గసింధువయపాచకింఫలం॥

ఆంగిరాః ॥ రామనాథత్వమాగత్వ శిఖ్రింమమో తాక్రిం తికాలేభవాన్యాచనాకంమాం ప్రాపయస్వాత్మపదారవిందం శోకంవిమో హంసుఖంచిత్న వికూపం॥

గంధర్వాః॥ రామనాథత్వమసాకంమజ్జతాంభవసాగరే । అపారే దుఃఖక్లోబేనిత్యతోన్యాగతిర్హానః॥

కిన్న రాః॥ రామనాథభవారన్యే వ్యాధిన్యాఘ్రిభమానకే । త్వా మంతరేణనాస్మాకం పదవీదర్శకోభవేత్ ॥

యక్షాః॥ రామనాథేంద్రియారాతిర్బ్భచకోదుస్సహస్సదా । తంవి జేతుంసహాయస్త్వమస్మాకంభవధూర్జటే॥

నాగాః॥ అచింత్యమహిమానంత్వాం రామానాథనయంకథం । స్తోతుమల్పధియశ్శక్తా భవిష్యాణాంమంబికాపతే॥

కింపురుషాః॥ నావాయోనొచజననంమరణంచాప్యనేకశః । వినా శాయతత్జ్ఞానం రామనాథనమోస్తుతే॥

విద్యాధరా॥ అంబికావ తయేతుభ్య మనంగాయ మహాత్మనే । నమోస్తోరామనాథాయ ప్రసీదంవృషభధ్వజ॥

వసనః॥ రామనాథగనేశాయ గణబృందార్చితాంఘ్రియే। గంగా ధరాయసర్వాయ నమస్తేపాహిసన్సదా॥

విశ్వదేవాః॥ జ్ఞప్తిమాత్రై కసిద్ధానా ముక్తిదాయనయోగినాం రామనాథాయశాంభాయ నమోస్మాన్రక్షశంకరః॥

మరుతఃll పరతత్వాయతత్వానాంతత్వభూతాయవస్తుతఃl నమ
వైరామనాథాయ స్వస్వభావాయశంభవేll

సాధ్యాఃll స్వాతిరిక్తవిహీనాయజగత్సృష్టిప్రదాయినేl రామేశ్వ
రాయదేవాయ నమోవిద్యావిభేదినేll

వానరాఃll సచ్చిదానందసంపూర్ణం వైవేతవల్తువినర్జితం బ్రహ్మ
తాత్మానంస్వయం బాసమాదిమధ్యాంతవర్జితఃll అవి క్రియమనంగంచపరి
శుద్ధంసనాతనంl ఆకాశాదిప్రపంచానాంసాక్షీభూతంతిరాత్పరంll ప్రనూ
తీతంప్రణానామపి బోధప్రదాయినంl ఆవిర్భావతిరోధానసంకోచరహితం
సదాll నిర్లేపంపరమానందంనిరస్తనకలప్రియంl భూమానందమహాత్మానం
చిద్రూపంభోగవర్జితంll రామనాథవయంసర్వేసర్వపాతకశుద్ధయేl చింత
యామస్సదాచిత్తే స్మాత్మానంద బుభుత్సనఃll రక్షాస్మాన్కరుణాసింధో
రామనాథనమోస్తుతేl రామనాదాయరుద్రాయా నమస్సంసారహారిణేl
బ్రహ్మవిష్ణ్వాదిరూపేణ విభిన్నాయ స్వమాయయాll

విభీషణఃll వరదాయవరేణ్యాయత్రినేత్రాయత్రిశూలినేl యోక
ధ్యేయాయనిత్యాయా రామనాథాయ తేనమఃll

వ. అనుచు నివ్విధంబున సీతా లక్ష్మణ సహితుండగు శ్రీరామ
చంద్రుండును నంగదాది కపులును బ్రహ్మాది దేవతలును బృహస్పతి
శుక్రాది మహామునులును స్తుతించిన రామలింగేశ్వరస్వామి సంతో
షించి శ్రీరామచంద్రులు మొదలగు నందరి నుద్దేశించి రామనాథేశ్వ
రుండో శ్రీరామచంద్ర మహాబాహూ యోజానకీరమణప్రియ యో
హోలక్ష్మణ యోజానకీ యోసుగ్రీవ యోయంగద యోఆంజనేయా
యోవానరులారా యోచతుర్ముఖ యోయింద్ర యోబృహస్పతీ యో
శుక్ర యోఅగస్త్య యోవిశ్వామిత్ర యోదేవతలారా మునీంద్రులారా
ఓహోప్రజలందరు వినండి.

ఈ యధ్యాయంబు వ్రాసిన జదివిన వినిన వినిపించిన వారంద
రికి మోక్షకర్మనంబుజేసి నూసేవలు జేసిన ఫలంబులభించు నీక వక్కనంబు

సేతుధనుష్కోటి స్నానంబుజేసిన పుణ్యంబు లభించగలదని రామనాథ స్వామి గంభీరంబుగా శ్రీరామబద్రాదుల కందరికి వినిపించిన నందరు కృతాంజలులయి సంతోషంబున గ్రహించి ముసీంద్రులారా సేతు మహాత్మ్యంబును రామలింగస్తోత్రంబును చదివిన విన్నవారలు పునరా వృత్తిశాశ్వతబ్రహ్మలోకంబు నొందగలరు సందేహంబులేదు సత్యంబు సత్యంబని వినిపించిన సూతా మమ్ములను పునీతులంజేసితివి నీరుణంబు దీర్చజాలము మాసంతోషంబే నీకు పరమాశీర్వాదంబని పలికి ముండు వృత్తాంతంబు వినుపించుమని కోరిన సూతుండిట్లనియె.

సేతుమాధవస్వామి మహాప్రభావ వృత్తాంతము.

ముసీంద్రులారా బహువినోదంబగు చిత్రకథగలదు వినిపించెద సావధానచిత్తులయి వినుండండువలన సంసారతారకంబును మనోహ్లా దంబు గలుగునని జెప్పిన మహాసంతోషంబుతో ముసీంద్రులడిగిన సూతుండిట్లనియె.

పూర్వంబున పుణ్యనిధీయను నరేంద్రుండు సోమకులంబున జన్మించి హేలాస్తేశ్వర భూషితంబగు మధురంబాలింపుచు యొకానొక సమయంబున చతురంగబలంబు లతఃపురజనంబులు తోడరాగ నిజ పుత్రు రాజధురంధరుంగావించి రామసేతువునకుంబోయి యచట గంధ మాదనంబున నివసించి ధనుష్కోటియందును మరియుంగల తీర్థంబు లందును నిత్యంబును స్నానము గావింపుచు బహుకాలంబుండి పిమ్మట విష్ణుప్రీతికరంబగు యజ్ఞంబుచేసి తదనంతరంబు బృధస్నానంబొనర్చి సపరివారుండును భార్యాసమేతుండయి రామనాథుం బూజింపుచుండె నాకాలంబున నందిరాదేవి విష్ణుదేవునితో వినోదకలహంబు గావించి యొకసమయముజేసి యాపుణ్యనిధీ నరేంద్రుభక్తి బరీక్షింపంగోరి విష్ణు ప్రేరితయై వైకుంఠంబునుండి గంధమాదనంబున కేతెంచి యష్టవర్షకన్యా రూపంబునొంది ధనుష్కోటితీర్థంబున సంచరించుచుండె నాసమయంబున నరేంద్రుండు ధనుష్కోటిస్నానంబు జేయంగోరి సఫలుండయి యరుదెంచి

స్నానంబుజేసి తులాపురుషాది దానంబులుగావించి మంచి స్వకీయ గృహంబునకు బోవుచుండి అష్టసర్వయు శుచిస్మితయు చారునిలోచనయు బింబోష్టియు తనుమధ్యనుయెయినను నొకకన్యకంగాంచి, ఓబాలకామణి నీవెవరికూతురవే యిచ్చటనున్నదాన వెరుగింపుమని యడిగిన నాకన్య యిట్లనియె. ఓనరేంద్రా నాకుం దల్లిదండ్రులు బాంధవులులేరు. నేను భర్తృరహితనైయున్నదాన యెవండైన ననున్నుం బలాత్కారంబునం గ్రహించు నాతని శపించెదనేని నాగృహంబున నిన్ను జనకుంగా ధలంచుచు బుత్రికనైయుండెద ననిన నృపుండట్లొనర్చెదనని సంగీకరించి నాకొకబుత్రుండు గలడుగాని పుత్రికలులేరు ఓకన్యామణీ మద్గృహంబున కరుదెంచి యంతఃపురంబున నాభార్యకుంబుత్రికవైయుండు నేపురుషుని యందు నీకిష్టంబుగల్లు నాతనికొనంగెసనని యూకమలలోచన నొడంబరచి స్వగృహంబునకుం గొనిపోయి వింధ్యావతియును స్వభార్యహస్తంబుననిడి యోపత్నీ నీకన్యకను నిరంతరంబును మనకుం బుత్రికయని భావించి రక్షింపుమనిన నదియు నంగీకరించె. ఇట్లాకన్య పుణ్యనిధీ నరేంద్రునిచే రక్షింపంబడుచు సుఖంబుండె. నంత గొంతకాలమునకు జగన్నాథుండగు విష్ణుదేవుండు గరుడారూఢుండై వైకుంఠంబువెడలి రమాదేవిని వెదకుచు సకలదేశంబుల సంచరించి యెందుంగానక గంధమాదనంబుజేరి నేతుసమీపంబున సంచరింపుచుండె నపుడా కన్యా రత్నంబు సఖీసమేతయగుచు యాభవనోద్యానంబున పుష్పంబులం గోయుచుండంగాంచి విష్ణుదేవుండు ప్రరూపమునుండి గంగాజలము స్కంధంబునందును దక్షిణకరంబున కుశాగ్రంధి పవిత్రంబును ఛత్రంబును వహింపుచు భస్మోద్ధూళిత సర్వాంగుండును త్రిపుండ్రావళి శోభితుండును ధృతరుద్రాక్షమాలికుండును, శివనామపారాయణుండును స్రోత్రనీయుండును, నగుచు గంగాస్నానంబుగావించు విప్రవేషంబుధరించి యచట నుండ నాకన్య యావిపుంగాంచి భీతినొందె అంత వాసుదేవుండు పుష్పంబులుగోయుచున్న నిజవల్లభంగాంచి సత్వరుండయి కరంబుల గ్రహింప నాకన్యయు సఖీపరివృతయై యాకోరింప నారవంబొలించితల్లి

యగు వింధ్యావళియను తండ్రియగు పుణ్యనిధియును మరియు పరిజనం బులును హృదయంబులు కరతలంబులనోదుగొనుచు గోపోద్ధీపిత మాన సులై ధర్మాధర్మ విలక్షణంబునేయక నాబ్రాహ్మణుని బలాత్కారంబున బట్టి నిగళనిర్బంధిత పాదద్వయునిజేయుచు రామనాథాలయ మంటపంబు లోని కీడ్చుకొనివచ్చి బద్ధునిజేసి కన్యనోదార్చి గృహంబులోనికనిచి తాను నంతఃపురంబు ప్రవేశించి శయనించియుండ స్వప్నంబున నా విపుత్రినిశంఖచక్రగదాపద్మ వనమాలావిరాజితుండును కౌస్తుభాలంకృతో రస్కుండును పీతాంబరధారియు కాలమేఘవిభయు గరుడోపరిసంస్థితుం డును చారుమందస్మితుండును మకరకుండల విరాజితుండును విష్వక్సేన ప్రభృతి పరివారసేవితుండును శేషశాయియు నారదాది స్తుతుండును నయిన విష్ణుంగాంచి నిజపుత్రికను ధృతవంకజహస్తయు నీలకుంచిత మూర్ధయు విష్ణువక్షస్థలయు మున్నతపయోధరయు దిగ్గజాబిరక్తాం గియు శ్యామయు పీతాంబరవృతయు స్వర్ణపంకజమాలాలంకృత మూర్ధ యు అనర్ఘ్యరత్నఖచిత దివ్యాభరణ విరాజితయు హారతారభూషిత యునై వెలయు రమాదేవింగాంచి కల్పంబుననుండిలేచి కన్యాగృహంబు జేరి తాను స్వప్నంబు గనినవిధంబుననుండు పుత్రింగాంచి సూర్యో దయంబున మంటపంబుచేరి యచట వారిరావుండగు విపుత్రింగాంచి యాదేవదేవు మహాభయభక్తివినయ గౌరవంబు లుప్పొంగ నాభూసు రోత్తముని ముందుగలనిలిచి మంగళతరంబగు స్తోత్రంబునేయందొడంగె.

ద్విపద – శ్రీమించురామేశ్వరమాధవేశా – స్వామిదయానిధే సగుణసంకాశా – సోమార్కకోటిభాసుర-చిద్విలాసా – శ్రీమానినీమాన చిత్తాబ్ధివాసా – నారదాదిమునీంద్రునయగానవిదుత – నారాయణానంత నాగేంద్రశయనా – పదివేములస్వామిప్రహ్లాదవరదా – పంజ్రేమఆళ్వార్ల పఠనప్రతాపా– రూపసుందర రూపదేదీప్యా – ఆపదోద్ధారకా అఖిలాంత రాత్మా–కంబుకంఠీర సుభాకారదతాచోరా – డాంబీకశ్రీరామేశ్వరసేతు మాధవేశా॥

శ్రీరస్తు.

మహా సంకల్పదీపిక.

పుణ్యకాల వివరము.

చైత్ర ఆశ్వీజమాసములలో విషువత్పుణ్యకాలము పుట్టుటకు ముందు యెనిమిదిగడియలున్ను తరువాత యెనిమిదిగడియలవరకున్ను పుణ్యకాలము గనుక ఆసమయముననే స్నానయోగ్యము.

ఆషాఢమాసములో దక్షిణాయన పుణ్యకాలము పుట్టులకు మునుపు 16 గడియలున్ను పుష్యమాసములో నుత్తరాయణ పుణ్యకాలము పుట్టిన వెనుక 16 గడియలకున్ను పుణ్యకాలము.

కార్తీక వైశాఖ శ్రావణమాసములో విష్ణు పద పుణ్యకాలము పుట్టుటకుమునుపు 16 గడియలు.

జ్యేష్ఠ భాద్రపద మార్గశిర ఫాల్గుణ మాసములయందు షడశీతి ముఖ పుణ్యకాలం పుట్టినవెనుక 16 గడియలు.

సూర్య గ్రహణంబున స్పర్శకాలమప్పుడున్ను చంద్రగ్రహణంబున విమోచన కాలంబునను అర్ధోదయ మహోదయ విశేష కాలంబుల యందును పుణ్యకాలవిశేషములని యెరుంగునది.

సేతురామేశ్వర యాత్రాక్రమంబు.

రామనాథ యాత్రా ప్రకారంబును స్నానదానాది క్రియావిశేషం బులు మంత్రతంత్రంబులు వినిపించెద. యాత్రికుండు స్నానసంధ్యాది

నిత్యకృత్యంబులు దీర్చుకొని భస్మత్రిపుండ్రధారియైనను లేక గోపీచందన ధారణంబయినజేసికొని సేతు యాత్రాస్థంబు శ్రీరామలింగేశ్వర రామ చంద్రుల నుద్దేశించి సంకల్పంబుజేసి యథాశక్తిదానంబులిచ్చి బ్రాహ్మణ భోజనం బొనరింపుచు బయలుదేరి దీనాంధకృపణుల కన్నంబుబెట్టుచు వస్త్రంబులిచ్చి మరియు శివవిష్ణు నామంబు లుచ్చరింపుచుం వాహనంబు లెక్కక పాదుకలు తొడగక యష్టాక్షర పంచాక్షరమంత్రంబులను రామమంత్రంబును జపించుచు నియతాహారుండయి కామక్రోధాదులు విడచి పురాణశ్రవణంబుసేయుచు సేతుమూలంబు ప్రవేశించి.

దీనాంధ కృపణుల కన్నంబు బెట్టుచు యోగ్యులకు దశదానము చేసి సేతుయాత్రకు బయలుదేరవలయును.

యోగ్య దానంబులనగా సన్యాసులకు సువర్ణాది ధనంబివ్వకూడదు. వానప్రస్థులకు వస్త్రంబులివ్వగూడదు గృహస్థులకు భిక్షవేయగూడదు. బ్రహ్మచారులకు తాంబూలంబులివ్వగూడదు మరచివ్వైన నిచ్చెనేని దాతకు నరకంబు నంప్రాప్తించును.

తదుక్తంస్కాందే॥ శ్లో॥ యతయేకాంచనంచైవవానప్రస్థాయవాససి । గృహస్థాయచభిక్షాంచతాంబూలంబ్రహ్మచారిణే । అవిచార్యైవయోదద్యాద్దాతాచనరకంవ్రజేత్॥

ఈప్రకారంబుగా జెప్పివున్నది గనుక విచారించి యివ్వవలెను.

దశదానవివరణ.

గోభూతిలహిరణ్యాజ్య వాసోధాన్యగుడాన్యచ । లవణమితిహ్యహు దశదానా ప్రకీర్తితాః॥

గోదానమంత్రః.

గవామంగేషుతిష్ఠంతి భువనానిచతుర్దశ । తస్మాదస్య ప్రదానేన అతశ్శాంతింప్రియచ్ఛమే॥

భూదానమంత్రః.

సర్వసస్యాశయాభూమివరాహేణసముద్ధృతా। అనంతసస్యఫలదం అతశ్శాంతిప్రియచ్ఛమే॥

తిలదానమంత్రః.

తిలాఃపాపహరాన్నిత్యం విష్ణోర్దేహసముద్భవః । తిలదానాదస హ్యంమే పాపంనాశయకేశవ॥

హిరణ్యదానం,

హిరణ్యగర్భగర్భస్థంహేమబీజంవిభావసోఃఅనంతపుణ్య ఫలదం అతశ్శాంతింప్రియచ్ఛమే॥

ఆద్యదానం.

కామధేనోస్సమందూతంసర్వక్రతుషుసంస్థితం। దేవానామాద్య మాహారం అతశ్శాంతింప్రియచ్ఛమే॥

వస్త్రదానం.

శీతవాతోష్ణనంత్రాణాంలజ్జాయాఃలక్షణంపరం । దేహాలంకరణం వస్త్రంఅతశ్శాంతింప్రియచ్ఛమేః

ధాన్యదానం.

ధాన్యంకరోతిధాత్రారం యిహలోకేపరత్రచ । ప్రాణినాంజీవనం ధాన్యం అతశ్శాంతింప్రియచ్ఛమే॥

గుడదానం.

ఇక్షుఖండసముద్భూతంసర్వప్రాణిమనోహరం । సర్వపాపక్షయం తస్మాన్ అతశ్శాంతింప్రియచ్ఛమే॥

కౌప్యదానం.

రుద్రనేత్రసముద్భూతం రజితంపితృవల్లభం తస్మాత్‌దస్య ప్రదానేన అతశ్శాంతింప్రియచ్ఛమే॥

లవణదానం.

రసానామగ్రజంశ్రేష్ఠంలవణంఫలవర్ధనం । తస్మాదన్యప్రధానేన అతశ్శాంతింప్రియచ్ఛమే॥

(మహాసంకల్పము).

పాదౌప్రక్షాళ్యాచమ్యదర్భేప్వాసినఃదర్భాధారయమాణ । యత్రపాణిన్యంక్ప్రాణాయామం కృత్వా॥

ఓం భూతిభూర్భువస్సరోమితిమమోత్తనమస్త దురక్షయద్వారాశ్రీసరమేశ్వరప్రీత్యర్థం తదేవలగ్నం నుదినం తదేవతారాబలం చంద్రబలం తైవబలం తదేవ లక్ష్మీకాంపతేంఘ్రియుగళం స్మరామి.

ఓం అపవిత్రఃపవిత్రోవా సర్వావస్థాం గతోపినాయస్మరేత్పుండరీకాక్షుంచ భాహా భ్యంతర శ్శుచిఃమానసం వాచకం పాపం కర్మణా సపుసాజ్ఞతం శ్రీరామస్మరణే నైవ సర్వపాప వ్యపోహితీతి ననంశయఃశ్రీరామ రామరామేతి తద్విష్ణు స్తధావార నక్షత్రం విష్ణురేవచయోగం చకరణంనైవ సర్వంవిష్ణుమయం జగత్ శ్రీగోవింద, శ్రీగోవింద గోవింద అద్య శ్రీభగవతఃఆదివిష్ణో రాది నారాయణస్య అచింత్యా వరిమిత యాశక్తా ।పియమాణన్య మహాజలౌ ఘన్య మధ్యే పరి ప్రమాణానాం

అనేకకోటి బ్రహ్మాండానాం యేకతమే అవ్యక్తమహదహంకారపృథివ్యప్
తేజోవాయురాకాశాద్యైరావరణైరావృతెఅస్మిన్ మహతీ బ్రహ్మాండకరం
డ మండలే ఆధారణశక్త్యా ఆదికూర్మస్య సంతాద్యష్టదిగ్గజోపరి స్రతిష్టిత
స్యోపరితలేసత్యాదిలోకస్వర్గస్యఅధోభాగే మహానాళాయమాన పణిరాజ
శేషస్య సహస్ర ఫణామండల మండితేలోకాలోకాచలేనపరివృతె దిగ్గంత
శుండాదండో స్తంభితే లవణ ఇక్షు సురాసర్పి దధిదుగ్ధజలార్ణవైఃపరివృతె,
జంబూప్లక్షశాల్మలీకుశ క్రౌంచకాం పుష్కరాఖ్య సప్తద్వీపాత్మికె, ఇంద్ర
కశేరు, తామ్రగభస్తినాగ,సామ్యగంధర్వ,చారణ, భారతాదిననఖండా
త్మికె, మహామేరుగిరి కర్ణికోపేత మహాసరోరుహాయమాణ పంచా
శత్కోటియోజనవిస్తీర్ణ జంబూద్వీపే నుమేరునిషధ హేమకూట హి
మాచల మాల్యవంత పారియాత్రకె గంధమాదన కైలాస వింధ్యాచ
లాదిమహాశైలాధిష్టితే లవణసముద్ర ముద్రితెభారతకింపురుష హరిళా
వృత రమ్యకె, హిరణ్మయోదగ కురు భద్రాశ్వకేతు మాలాఖ్య నవ
వరషోపరి శోభితజంబూద్వీపే భారతవర్షే భరతఖండె మేరోర్దక్షిణ
దిగ్భాగె కర్మభూమా సౌమ్యవంతి కురుక్షేత్ర సమభూమార్తరేఖాయాః
పూర్వదిగ్భాగే వింధ్యాచలస్య దక్షిణదిగ్భాగె దండకారణ్యె గోదా
వర్యాః దక్షిణతీరె సకలజగద్ధృష్ణ పరార్ధద్వయ జీవనబ్రహ్మణః ప్రథమ
పరార్ధె పంచాశత్తాత్మికె ఆదిత్యె ద్వితీయ పరార్ధె ప్రథమమాసె
ప్రథమపక్షె ప్రథమదివసె ద్వితీయయామె ద్వితీయముహూర్తెఃస్వా
యంభువ స్వారోచిమ వుత్తమ తామసరైవత చాక్షుషాఖ్యేషు మన్మన
వోదితేషుసప్తమేవైవస్వత మన్వంతరె అష్టావింశతితమె మహాయుగే
కృతత్రేతద్వాపరేషు గతేషు వర్తమానేన కలియుగె ప్రథమపాదె శాలి
వాహన శకాబ్దె చాంద్రశ్రావణ సోరాదిమాన ప్రమాణప్రభవాదీనాం
షష్టిసంవత్సరాణాం మధ్యె వర్షె అయినె రుతౌ మాసె పక్షేతిథౌ,

వాసరే, నక్షత్రే, యోగే, కరణే, యేవంగుణ విశేషణ విశిష్టాయాం పుణ్యతిథౌ మమోపాత్త సమస్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం అనాద్య విద్యావాసనయా ప్రవర్తమాన అస్మిన్ మహతిసంసార చక్రవిచిత్రాదిః కర్మగతిభిః విచిత్రేషు యోనిషు పునఃపునః అనేకధా జవిత్వకేనాపి పుణ్యకర్మ విశేషణ ఇదానీం, తనమానుష్యే ద్విజజన్మ విశేషప్రాప్తవతః మమజన్మాభ్యవశాత్ జన్మప్రభృతియే తత్ఖణ పరియంతం బాల్యేవయసి కౌమారి యవ్వనె వార్ధికేషు జాగ్రత్ స్వప్న సుషుప్త్యవస్థా సుమనోవాక్కాయకర్మభిః చక్షుశ్చోత్రాది దిక్వాగ్రాణైః వాక్పాణి పాదపాయూపస్థె చకృతానాం జన్మాంతరేప్రకాశకృత్ మహాపాతక చతుష్టయ వ్యతిరిక్తానాం రహస్యకృత బ్రహ్మహత్యాది సమూహితకానాం సంకరీ కరణానాం జాతిభ్రింశ కరణానాం ప్రకీర్ణికానాం నవానాం నవ విధానాం బహూనాం బహువిధానాం సర్వేషాం పాపానాం సదోయనా మర్ధం రామ ధనుష్కోట్యాం భాస్కర క్షేత్రె పర్వత వర్థనీ సమేత శ్రీరామలింగేశ్వరస్వామి సన్నిధౌ సీతాలక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్ సమేత శ్రీరామచంద్రస్వామి సన్నిధౌ శేతు మాధవ కాలభైరవస్వామి సన్నిదౌ ఛాయాసొజ్ఞనమేత శ్రీసూర్యనారాయణస్వామి సన్నిధౌ సమస్త హరిహర దేవతా సన్నిధౌ దేవబ్రాహ్మణ సన్నిధౌ మమ సమస్తపాపక్షయార్థం శ్రీరామ ధనుష్కోట్యాం మహోదధి రత్నాకరస్నాన మహంకరిష్యె అతికూరమహాకాయ కల్పాంత దహనోపమాభైరవాయ నమస్తుభ్య అనుజ్ఞాంధాతు మర్హసి దురాలాపదుస్థితిగ్రహసుభవం పాపంహరమమ క్షిప్రం సహ్యకన్యేనమోస్తుతె త్రిరాత్రం జాహ్నవీతరే పంచరాత్రంతుయామినె నిత్యం పునాతు కావేరి పాపమామరణాంతికం । గంగాగంగేతియోబ్రూయిమద్యోజనానాం శతైరపిముచ్యతె సర్వపాపేభ్యో విష్ణులోకంనగచ్ఛతి॥ ఇతి స్నాత్వా ।

ప్రథమమందు పాషాణదానంబుజేసి సముద్రావాహనంబుజేసి సముద్రునికి నమస్కారంబుగావించి సముద్రునియాజ్ఞగైకొని స్నాన మంత్రంబు పఠించవలెను.

పాషాణదానమంత్రము.

పిప్పలాదాత్సముత్పన్నే కృతైలోకభయంకరి। పాషాణంతేమయాదత్తమాహారార్థంప్రకల్పయ॥ఇట్లని పాషాణమునుసముద్రములోవైచేది.

అఘదర్శనం.

వేదాగయో నేదవశిష్టయోనిః సరిత్పతిసాగర రత్నయోనిః అగ్నిశ్చతె తేజ్యాముచ్యతేజః। శేతోవావిశ్వఅమృతస్యనాభిః జితంతెఅన్యాభిరసమానమద్భిఃయధాతవప్రవింశత్యాపహా । సర్వాజీర్వాఖి వత్వంచమహామి పాపంశరీరాత్ శరీరస్థోపి భేత్యదర్పణసంకల్పశ్లోకాః॥

పిప్పలాదిందర్పయామి॥అవిస్తతర్పయామి॥ కణ్వంతర్పయామి॥ కృతాంతంతర్పయామి॥ జీవితేశ్వరంతర్పయామి॥ మన్యుంతర్పయామి॥ కాళరాత్రింతర్పయామి॥ విద్యాం తర్పయామి॥ అగస్త్యంతర్పయామి॥ గణేశ్వరంతర్పయామి॥ వశిష్టతర్పయామి॥ వాసుదేవం తర్పయామి॥ జాబాలిం తర్పయామి॥ కాశ్యపం తర్పయామి॥ వాల్మీకిం తర్పయామి॥ నారదంతర్పయామి॥ పరాశరం తర్పయామి॥ ఉమాపతిం తర్పయామి॥

అథప్రార్థనమంత్రః.

రాజాధిరాజాయప్రసహ్యంసాహినే నమోవయం వయశ్రవణాయ కుర్మహే । సమికామాకామకామాయమహ్యంకామేశ్వరోవైశ్రవణాదధాతుబేరాయనై శ్రవణాయమహారాజాయనమః॥

ప్రార్థనామంత్రః.

ప్రాచ్యాదిశివసుగ్రీవం దక్షిణస్యానలంస్మరేత్। ప్రతీచ్యాంమైంద నామానముదీచ్యాందివిధంతథా ॥ రామంచలక్ష్మణంచైవసీతాయమపియశస్వినీం।అంగదంవాయుతనయంస్మరేన్మధ్యేవిభీషణం॥ పృథివ్యాంయానితీర్థానిప్రావిశన్తువమహాహ్రదే। స్నానతస్యమేవఫలందేహినర్వస్నాత్రాహిమాంశరణం హిరణ్యశృంగమిత్యాభ్యాందావ్యాభ్యాం నారాయణం స్మరేత్।ధ్యాయేన్నారాయణందేవంస్నానాదిషుచకర్మసు॥

బ్రహ్మలోకమవాప్నోతిజాయతేనేహభూయసః। సర్వేషామపిపాపానాం ప్రాయశ్చిత్తంభవేత్తతః॥

ప్రహ్లాదం నారదం వ్యాసం మంబరీషం శుకంతథా। అన్యాంశ్చభగవద్భక్తాన్ చింతయే దేశమానసః॥ ఈమంత్రంబు జదివి ధ్యానంబు జేయవలెను.

అర్ఘ్యమంత్రః.

సర్వరత్నమయశ్రీమన్ సర్వరత్నాకరాయచ। సర్వరత్నప్రదానస్త్వం గృహాణార్ఘ్యం మహాహ్రదే॥ఇతి॥అర్ఘ్యంబు లివ్వవలెను.

అనుజ్ఞాపనమంత్రః.

అశేషజగదాధార శంఖచక్రగదాధర। దేహిదేవ మమానుజ్ఞాం యుష్మత్తీర్థనిషేవణే॥ ఇత్యనుజ్ఞాపనం॥

అథ సాన్నిధ్య మంత్రము.

విశ్వాచీత్వంభృతాచీత్వం విశ్వయోనేవిశాంపతే। సాన్నిధ్యంకురుమదేవ సాగరేలవణాంభసి॥ అని సమీపమునకు పోవలయును.

అథ నమస్కార మంత్రాః.

నమస్తేవిశ్వరూపాయ నమోవిష్ణోఅపాంపతే। నమోహిరణ్యశృంగాయ నదీనాం పతయేనమః॥తదుపరి॥ సముద్రాయ వయూనాయ అని గొప్పగా నుచ్చారణచేసి నమస్కారంబు చేయవలయును.

సముద్రస్నానవిధిః.

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే ॥ ఓంభూర్భువస్వరోం మమోపాత్త ప్రీత్యర్థం అపవిత్రః పవిత్రోవా పుణ్యకాలే మహోదధి రత్నాకర స్నాన మహంకరిష్యే॥

ప్రథమ స్నాన మంత్రః.

సముద్రాయ వయూనాయేతినమస్కార్యాత్పునర్విజాః। సర్వతీర్థ మయంశుద్ధంనదీనాంపతిమంబుధిం॥ ఇదిజదువుచు ప్రథమస్నానముచేసేది.

ద్వితీయస్నాన మంత్రేః.

ద్వాసముద్రావితిపునఃప్రోచ్చార్యస్నానమాచరేత్ । బ్రహ్మాండో దరసంస్థానికరస్పృష్టానితేరవే॥ ధేవీపట్టణమాగ్నేణతత్రజేద్యదిమానవః। అధాతునవపాపాణమధ్యే సేతౌవిముక్తిదే॥

స్నానమంబు నిధాకుర్యాత్సర్వపాపోపశాంతయే । దర్భశయ్యా పరవ్యాచేద్దచ్ఛేత్సేతు విముక్తిదం॥ఇతి॥

నమస్తేవిశ్వగుప్తాయనమోవిష్ణురూపాంపతే॥నమోజలధిరూపాయ నదీనాంపతయేనమః॥

సముద్రాయనయూనాయసింధూనాంపతయేనమః । నదీనాంసర్వ సాంప్రతే బహుశాఖావిశ్వకర్మణే । విశ్వాహమగ్న్యభవ । ఇతిస్తేకలంత్యా

పాత్రాయాః॥ సర్వరత్నమయశ్రేష్ఠ సర్వరత్నకథాకరా । సర్వరత్నప్రధానత్వం గ్రహాణార్ఘ్యం మమోదధే॥ మమోదధేనమః॥

ఇతి మధ్యాహ్నం త్రితయంస్నాత్వా॥ఇతిసముద్రస్నానవిధిః॥

అథ క్షేత్రపిండ విధిః.

అర్ఘ్యమావాహనంచైవ ద్విజాంగుష్టనివేదనం । వికిరంపంచదానంచతీర్థేనంచవివర్జయేత్ ॥ తీర్థశ్రాద్ధం అన్యేనకృతంయదిపిండప్రధానేన యథాప్రకారేణ క్షేత్రపిండ మతఃపరం మహాలయవతు॥

తిలతర్పణంచకుర్యాత్.

హిరణ్యేనకృతంయదిఅనంతరంశిలాకు లెనక్షేత్రకించి దర్పణంచకుర్యాత్ ॥

తీర్థశ్రాద్ధాంగక్షేత్ర పిండంకరిష్యేతి సంకల్పః.

అస్మత్కులేమృతాయేచగతిర్యేషాం నవిద్యతే । అజసాయిత్యే వానర్వాఇదమస్తిలోదకం ॥ ఏవందక్షిణా భిముఖస్సర్వపాత్రీనావీతి భూత్వాసవ్యజ్ఞాచ్చిల్లోదకం గృహీత్వా చతురుషు స్థనేషు నిచయేతు అబ్రహ్మణోయపితృవంశజాతామాతుస్తదా ॥ వంశభవంమదీయః వంశ ద్వయేస్మిన్ మమ వాసభూతాభృతా స్తథైవశ్రితశేవకాచ్చ మిత్రాణి సఖ్యవశవశ్చవృత్తాస్సంపర్కాచ్య దృష్టాశ్చ కృతోపకారః జన్మాంతరేయ మమ సంగతాచ్య లెభ్యః ప్రథాపిండ మహందదామి॥ ఇతి తిలసంయుక్త తండులం గృహీత్వాపిండప్రధానరీత్యా ప్రథమస్తువేదత్వాతు॥

పితృవంశేమృతాయేచ మాతృవంశేతథైవచ । గురుశ్వశురబంధూనాంయేదాన్యేబాంధవామృతా॥యేమేకులేలుబ్ధపిండాః ॥ పుత్రదారా వివర్జితే క్రియాలోపా హతాశైవజాత్యంతా పంగవస్తదానిరూపా అను

గర్భచ్ఛిన్నాశ్చ యేమమ తేషాంపిండంమయాదత్తంఅక్షయ్యముపతిష్టతు॥అసిపత్రవనేఘోరేకుంభీపాకేచదారుణే తేషాముద్ధరణార్థాయ ఇమం పిండంతదామ్యహం।అతీతగుణకోటీనాంచ పాంచదాతాకులేసహి॥ధర్మపిండో మయాదత్తం అక్షయ్యముపదిష్టితు । ఉత్పన్నకులకోటీనాంసప్తద్వీపనివాసినం । ఆబ్రహ్మభువనాల్లోకాత్ ఇదమస్తుతిలోదకం । అపిచతుర్థిషు తండులపిండేషు తిలోదకం॥ నినరూపం॥

ఆబ్రహ్మస్తంభపర్యంతంయత్కించత్సచరాచరం ॥ మయాదత్తేన తోయేన తృప్తిసేవాభిగచ్ఛతు॥

ఆబ్రహ్మస్తంభపర్యంతం దేవర్షిపితృమాతవాది క్రుప్యంతుపితరస్సర్వే మాతృమాతా మహాదయః ఇతిపిండాత్ పార్థ్యతే । వికేచ ప్రేతమాపేణవర్తంతేపితరోమమ॥ కరణేసర్వేతృప్తిచాయాంకుశ పుష్పైస్తిలోదకైః ఇతి దర్భమూలేనచతురిషు పిండేషు రేఖాం తుయ్యతు పిండాత్ గృహీయజ్వలేనిష్క్రిష్యా ఆచమ్యా॥ అత తిలతర్పణం మహాలయంతు॥

ఇతి క్షేత్రపిండవిధి స్సమాప్తః.